www.ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

సోమవారం 1- 12 - 2025 సంపుటి : 22 సంచిక : 69

పేజీలు : 12 + 12వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

సాలూరు లైంగిక వేధింపుల కేసు..

## పోలీసులపై మహిళ సంచలన ఆరోపణలు



మంత్రి సంధ్యారాణి కుమారుడు, ఆమె పీఏ లైంగిక వేధింపులకు పాల్పడతున్నారంటూ ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ మహిళ సంచలన ఆరోపణలు చేసింది.

2

టూరిస్టులకు బిగ్ షాక్..

## 6 బీచ్‌లు మూసివేత



➢ 2లో..

పరిశోధన రంగంలో

# భారత్ దూసుకుపోతోంది

## ప్రధాని మోదీ

మన్ కీ బాత్ 128వ ఎపిసోడ్‌లో ప్రధాని

### వివిధ రంగాల్లో యువత అద్భుతమైన ప్రతిభ



**న్యూఢిల్లీ, (నినాదం):** పరిశోధన రంగంలో భారత్ దూసుకుపోతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచంలో ఏదైనా సాధించే సత్తా భారత్‌కు ఉందన్నారు. మన్ కీ బాత్ 128వ ఎపిసోడ్‌లో ప్రధాని ప్రసంగించారు. మన యువత అసమాన శక్తి, బలమైన సంకల్పంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని పేర్కొన్నారు. గత 11 ఏళ్లలో విజ్ఞానం, క్రీడలు, సామాజిక సేవ, సంస్కృతి వంటి వివిధ రంగాల్లో యువత అద్భుతమైన ప్రతిభ కనబరిచా రని ప్రశంసించారు. కష్టతరమైన వాటిని కూడా భారత్ సాధిస్తోందని.. మహిళల అంధుల క్రికెట్ జట్టు ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టించిందని అన్నారు.

చిన్నారి పుట్టిన రోజు

## వేడుకల్లో కాల్పులు..

### కాలిఫోర్నియాలో నలుగురి మృతి



➢ 2లో..

**వాషింగ్టన్, (నినాదం):** అమెరికాలోని మళ్లీ కాల్పులు కలకలం సృష్టించాయి. కాలిఫోర్నియా లోని స్టాక్‌టన్‌లో శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు కాల్పులకు పాల్పడినట్లు శాన్ జోక్విన్ కౌంటీ షెరీఫ్ కార్యాలయం వెల్లడించింది. ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రజలు గాయపడినట్లు పేర్కొంది.

## ఏపీలోనూ 'ఎస్ఐఆర్' చేపట్టాలి

### ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు



న్యూఢిల్లీ, (నినాదం): కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను స్వాగతిస్తున్నట్లు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. ఏపీలోనూ ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టాలన్నారు. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష భేటీ జరిగింది. సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని విపక్షపార్టీలకు కేంద్రం విజ్ఞప్తి చేసింది. అఖిలపక్ష భేటీ అనంతరం శ్రీకృష్ణదేవరాయలు మీడియాతో మాట్లాడారు. కృష్ణా జలాల పంపిణీలో గందరగోళం వల్ల ఏపీ నష్టపోతోందని, దీనిపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాలని కోరినట్లు చెప్పారు.

➢ 2లో..

ఎర్రకోట నిందితులకు

# 10 రోజుల కస్టడీ

### అల్ ఫలా వర్సిటీలో రూ. 18 లక్షలు స్వాధీనం

నిందితులను కోర్టుకు తీసుకొస్తున్న పోలీసులు



**న్యూఢిల్లీ, (నినాదం):** ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటనలో ముగ్గురు వైద్యులు, ఒక మత ప్రచారకుడిని ఢిల్లీ హైకోర్టు 10 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలించింది. వైద్యులు ముజమ్మిల్ గనయీ, ఆదిల్ రాథర్, షాహీనా సయీద్, మత ప్రచారకుడు మౌల్వీ ఇర్ఫాన్ అహ్మద్‌లను శనివారం జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) ఢిల్లీ హైకోర్టులో ప్రవేశపెట్టగా... ప్రిన్సిపల్, సెషన్స్ న్యాయమూర్తి జస్టిస్ అంజు బజాజ్ చందనా నిందితులకు జ్యుడీషియల్ కస్టడీ విధించారు. ఈ కేసులో ఎన్ఐఏ ఇప్పటివరకు ఏడుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తోంది. మరోవైపు పేలుడు కేసుకు కేంద్రంగా మారిన అల్ ఫలా యూనివర్సిటీలో తాజాగా అధికారులు సోదాలు చేశారు. కీలక నిందితురాలైన షాహీనా సయీద్ ఉన్న గదిలో దాదాపు రూ.18 లక్షల నగదు దొరికినట్లు పలు జాతీయ మీడియాలు కథనాలు ప్రచురించాయి. ఈ నగదు మొత్తాన్ని 'వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్' కార్యకలాపాల కోసం ఉపయోగించేందుకే దాచినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎన్ఐఏ అధికారులు ఈ నిధుల మూలాల కోసం అన్వేషణ మొదలుపెట్టారు. ఈ క్రమంలో షాహీనా ఎవరెవరిని సంప్రదించిందనే అంశంపైనా దృష్టిసారించారు. తద్వారా ఈ పూర్తి ఉగ్రవాద నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు యత్నిస్తున్నారు.

దిత్వా తుఫాను..

సాయం కోసం చేసే కాల్స్‌కు

## వెంటనే స్పందించాలి

### హోంమంత్రి అనిత



అమరావతి,(నినాదం): దిత్వా తుపానుపై సచివాలయంలో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. తుపాను నేపథ్యంలో ఇవాళ, రేపు అధికారులు మరింత అలర్ట్‌గా ఉండాలని హోం మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని, ప్రాణనష్టం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

➢ 2లో..

ఏ320 విమానాల్లో

సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసుకొన్న

## భారతీయ ఎయిర్‌లైన్స్



➢ 2లో..

న్యూఢిల్లీ, (నినాదం): భారత్ ఎయిర్‌లైన్స్ వాడే ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ సమస్యను పరిష్కరించినట్లు డీజీసీఏ ఆదివారం వెల్లడించింది. మొత్తం 323 విమానాల్లో సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసినట్లు పేర్కొంది. భారత్ ఎయిర్ బస్‌కు చెందిన ఏ320 రకం 338 విమానాలను వినియోగిస్తోంది.

తమ్ముళ్లకు సీఎం

# కీలక ఆదేశాలు

**అమరావతి,(నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం తెలుగుదేశం పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్లకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు.



పేదల సేవలో కార్యక్రమంలో నేతలు అందరూ పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు. ప్రజల్లో నిరంతరం ఉంటేనే మంచి రాజకీయ నేతలుగా రాణించగలరని సూచించారు. ప్రజల కష్ట, నష్టాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఫించన్ల పంపిణీలో అందరూ నేతలు తప్పనిసరిగా పాల్గొనాలని.. ఇది పేదల సేవగా భావించాలని సూచించారు. ఫింఛన్ల పంపిణీలో నేతలు భాగస్వామ్యంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

ఏలూరు జిల్లాలో

### సీఎం పర్యటన..

కాగా, ఏలూరు జిల్లాలో సీఎం చంద్రబాబు సోమవారం పర్యటించనున్నారు. ఉంగుటూరు మండలం గొల్లగూడెంలో పెన్షన్ల పంపిణీలో పాల్గొననున్నారు. అనంతరం గొల్లగూడెంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు. ముఖాముఖిలో కార్యకర్తలతో పలు అంశాలపై మాట్లాడను న్నారు. అలాగే, నల్లమాడులో జరిగే ప్రజావేదికలో పాల్గొననున్నారు సీఎం చంద్రబాబు.

నేషనల్ హెరాల్డ్ కేసు

రాహుల్, సోనియాపై

## కొత్త ఎఫ్ఐఆర్



➢ 2లో..

న్యూఢిల్లీ, (నినాదం): నేషనల్ హెరాల్డ్ కేసు లో ఢిల్లీ ఈవోడబ్ల్యూ కాంగ్రెస్ అగ్రనేతలపై సహా మరికొందరిపై కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన సమాచారంతో ఎఫ్ఐఆర్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు మరో ఆరుగురిపై నేరపూరిత కుట్ర అభియోగాలు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శ్యామ్ పిట్రోడాలతోపాటు యంగ్ ఇండియా సంస్థ కూడా కుట్ర, మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు ఈడీ ఆరోపిస్తోంది.

పెంచలయ్య

## హత్య కేసు..

### అరవ కామాక్షి అరెస్ట్





**అమరావతి, (నినాదం):** సీపీఎం నేత పెంచలయ్య హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన వివరాలను నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు మీడియాకు వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలు అరవ కామాక్షిని అరెస్టు చేశామని.. గంజాయి కేసు కూడా ఆమెపై ఉందని తెలిపారు. హత్య జరిగిన తర్వాత కామాక్షి ఇంట్లో పోలీసులు సోదాలు నిర్వహించారు.

➢ 2లో..

## అక్క కళ్లల్లో ఆనందం కోసమే చంపేశా..

### పల్నాడు హత్య కేసులో వెలుగులోకి సంచలన వాస్తవాలు..



బావ కళ్లల్లో ఆనందం కోసమే హత్య చేశాననే మాట ఒకప్పుడు ఎంత సంచలనం సృష్టించిందో మనందరికీ తెలుసు. పరిటాల రవి హత్య కేసులో నిందితుడు మొద్దు శ్రీను.. మీడియా ముందు చెప్పిన మాట ఇది. ఇప్పుడీ ప్రస్తావన ఎందుకొచ్చిందంటే.. తాజాగా, పల్నాడు జిల్లా దూళిపాళ్లలో దారుణ హత్య జరిగింది. ఈ హత్య కేసు విచారణలో.. తన అక్క కళ్లల్లో ఆనందం కోసమే బావను హత్య చేశానంటూ నిందితుడు చెప్పడం పోలీసులను ఖంగుతినేలా చేసింది. వివరాల్లోకి వెళితే..

➢ 2లో..

ఏపీ లిక్కర్ స్కామ్ కేసు..

## మరో కీలక వ్యక్తి అరెస్ట్



**విజయవాడ, (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్ని నెలలుగా సంచలనం సృష్టిస్తున్న నకిలీ మద్యం కేసులో మరో కీలక అరెస్టు జరిగింది. నకిలీ బ్రాండెడ్ మద్యం బాటిళ్లకు ఒరిజినల్ లాగా లేబుల్స్ సరఫరా చేసిన ఎ14 నిందితుడు తలారి రంగయ్యను ఎక్సైజ్ శాఖ సీఐడీ అధికారులు ఇవాళ అరెస్టు చేశారు. కాగా, అరెస్ట్‌కు ముందు ముందస్తు బెయిల్ కోసం

➢ 2లో..

యూకేలో భారత యువకుడి

## దారుణ హత్య



➢ 2లో..

**వాషింగ్టన్, (నినాదం):** యూకేలో భారత విద్యార్థి దారుణ హత్యకు గురయ్యాడు. యూకేలోని వోర్‌స్టర్‌లో నవంబర్ 25న హరియాణాకు చెందిన విజయ్ కుమార్ షియోరాన్ (30) అనే యువకుడిపై గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేసినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించగా..చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఈ కేసులో ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామన్నారు. హరియాణాకు చెందిన విజయ్ కుమార్ షియోరాన్ ఈ ఏడాది ప్రారంభంలో ఉన్నత చదువుల కోసం యూకేకు వెళ్లినట్లు కుటుంబసభ్యులు పేర్కొన్నారు. అంతకు ముందు అతడు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్‌లో ఉద్యోగం చేసేవాడని.. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి జనవరిలో బ్రిటన్‌కు వెళ్లినట్లు పేర్కొన్నారు. విజయ్ కుమార్ మృతదేహాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకురావడానికి సహాయం చేయాలని కోరుతూ మృతుడి కుటుంబసభ్యులు విదేశాంగ మంత్రిత్వ శాఖ హరియాణా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీలను సంప్రదించారు.

పంటకు గిట్టుబాటు

## ధర లేదు



**విశాఖ(నినాదం):** రాష్ట్రంలో రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేదని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారాయన. పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి విపత్తుల వలన రైతులు నష్టపోయారని, రైతుల్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఆదుకోలేదన్నారు బొత్స.

➢ 2లో..

## రాహుల్‌గాంధీకి కేటీఆర్ సంచలన లేఖ



హైదరాబాద్, (నినాదం)

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదివారం బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ ను స్వతంత్ర భారతదేశంలో అతిపెద్ద భూ కుంభకోణాల్లో ఒకటని ఆరోపణలు చేశారు. అత్యంత అవినీతితో కూడుకున్న ఈ విధానం తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర ఆందోళన, అనుమానాలు కలిగిస్తోందని విమర్శించారు.

02



అమరావతిలో ప్రపంచస్థాయి

## అండర్‌గ్రౌండ్ పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్..

### నారా లోకేష్

**విశాఖ(నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అత్యాధునిక అండర్‌గ్రౌండ్ పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణం వేగంగా కొనసాగుతోందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అమరావతిని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం దశలవారీగా కీలక వసతుల నిర్మాణాన్ని చేపట్టిందని ఆయన పేర్కొన్నారు. అండర్‌గ్రౌండ్ పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుతో నగర భద్రతా ప్రమాణాలు మరింత మెరుగవుతాయని లోకేష్ వివరించారు. హైటెన్షన్ విద్యుత్ లైన్లను భూగర్భంలోకి మార్చడం వలన అవాంతరాలు తగ్గి, వ్యవస్థపై నమ్మకంతో పాటు నగర సౌందర్యం కూడా పెరుగుతుందని తెలిపారు.



'ప్రపంచ స్థాయి అండర్‌గ్రౌండ్ పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణం శరవేగంగా సాగుతోంది. ఇది అమరావతికి మరింత విశ్వసనీయత, భద్రత, అందాన్ని అందిస్తుంది. భవిష్యత్ తరాలకు నిలబడేలా రాజధానిని రూపుదిద్దుతున్నాం' అని లోకేష్ ఎక్స్‌లో పేర్కొన్నారు

జగన్ హయాంలో

## ఇరిగేషన్ వ్యవస్థ విధ్వంసం

### మంత్రి నిమ్మల

➢ 2లో..



**పశ్చిమగోదావరి,(నినాదం):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను విధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. నర్సాపురం మండలం పీఎం లంక గ్రామంలో రూ. 12.50 కోట్లతో చేపట్టే నల్లిక్రీక్ పనులకు మంత్రి నిమ్మల ఆదివారం శంకుస్థాపన చేశారు.

### పరిశోధన రంగంలో భారత్ దూసుకుపోతోంది



. స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, వంటి సంస్కరణలతో భారత యువత వికసిత్ భారత్ కలను సాకారం చేస్తారని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు ప్రధాని వ్యాఖ్యానించారు. కొద్ది రోజుల క్రితం సోషల్ మీడియాలోని ఓ వీడియో తన దృష్టిని ఆకర్షించిందన్నారు. అందులో అంగారక గ్రహంపై ఉన్న వాతావరణ పరిస్థితులను కృత్రిమంగా రూపొందించిన చోట డ్రోన్లను ఎగరవేయడానికి మన యువత ప్రయత్నించారన్నారు. వాటికి జీపీఎస్ మద్దతు లేకపోవడం వల్ల డ్రోన్లు నేలకూలు తున్నప్పటికీ.. పుణెకు చెందిన విద్యార్థుల బృందం పట్టుదలతో పలుమార్లు యత్నించి డ్రోన్లు కొంత సమయం ఎగిరేలా చేసినట్లు వెల్లడించారు. యువతలో ఉన్న ఇటువంటి గొప్ప సంకల్ప బలమే దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చేందుకు తోడ్పడుతుందన్నారు.

### ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసుకొన్న భారతీయ ఎయిర్‌లైన్స్

న్యూఢిల్లీ, (నినాదం): భారత్ ఎయిర్‌లైన్స్ వాడే ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ సమస్యను పరిష్కరించినట్లు డీజీసీఏ ఆదివారం వెల్లడించింది. మొత్తం 323 విమానాల్లో సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసినట్లు పేర్కొంది. భారత్ ఎయిర్ బస్‌కు చెందిన ఏ320 రకం 338 విమానాలను వినియోగిస్తోంది. ఇవి ప్రధానంగా ఇండిగో, ఎయిర్ ఇండియా, ఇండియా ఎక్స్‌ప్రెస్ వద్ద ఉన్నాయి. వీటిల్లో 323 మాత్రమే ప్రస్తుతం విధుల్లో ఉండగా.. ఆరు మెయింటెనెన్స్‌లో ఉన్నాయి. మరో తొమ్మిది విమానాలకు ఎటువంటి అప్‌గ్రేడ్ అవసరంలేదని డీజీసీఏ అధికారులు తెలిపారు. సూర్యుడి వేడి కారణంగా ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ వ్యవస్థను దెబ్బతింటున్నాయి. తత్ఫలితంగా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఇటీవల ఎయిర్‌బస్‌కు చెందిన జెట్ బ్లూ ఏ320 అనే విమానానికి ఇలాంటి పరిస్థితే ఎదురైంది. దీంతో ఈ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసుకోవాలని ఎయిర్‌బస్ కీలక హెచ్చరికలు జారీ చేసింది. సాఫ్ట్‌వేర్ దెబ్బతినడానికి తీవ్రమైన సోలార్ రేడియేషన్ కారణమని అధికారులు తాజాగా తేల్చారు. ఏ320 మోడల్ విమానాల్లో నియంత్రణకు సంబంధించిన కీలక డేటా దెబ్బతిందని, అందువల్ల సాఫ్ట్‌వేర్‌లో మార్పులు సూచిస్తున్నామని ఎయిర్‌బస్ పేర్కొంది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 6 వేల ఎయిర్‌బస్ విమానాలకు సాఫ్ట్‌వర్ అప్‌గ్రెడేషన్ అవసరమని పేర్కొంది.

ఈ పరిణామాల నేపథ్యంలో ఏ320 విమానాల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఈ క్రమంలో భారత్‌లోని అన్ని విమాన సంస్థలు ఆ మేరకు చర్యలు చేపట్టాలని పౌర విమానాల నియంత్రణ సంస్థ(డీజీసీఏ) ఆదేశాలు జారీచేసింది. ఎయిర్‌బస్ ప్రకటన నేపథ్యంలో తమ విమాన సర్వీసులకు సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఎయిర్‌ఇండియా, ఇండిగో, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ తెలిపాయి.

### నేషనల్ హెరాల్డ్ కేసు

వీరందరూ కుట్రపూరితంగా కేవలం రూ.50 లక్షలు మాత్రమే చెల్లించి.. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.2వేల కోట్ల విలువైన ఆసులపై అధికారాన్ని పొందారని ఆరోపించింది. కాగా మోతీలాల్ వోరా 2020లో మృతిచెందగా.. ఆస్కార్ ఫెర్నాండెజ్ 2021లో మృతిచెందారు.

నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రచురిస్తున్న అసోసియేటెడ్ జర్నలిస్ట్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు కాంగ్రెస్ పార్టీ రూ.90 కోట్ల రుణం అందించి దాని ఆస్తుల్ని ఆధీనంలోకి తీసుకోగా.. రాహుల్, సోనియాకు మెజార్టీ వాటా ఉన్న యంగ్ ఇండియా రూ.50 లక్షలు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి చెల్లించి ఏజేఎల్‌ను సొంతం చేసుకొన్నట్లు అభియోగపత్రంలో ఈడీ పేర్కొంది. ఎన్నికల్లో పార్టీ టికెట్లు కేటాయిస్తామని, పదవులకు ఎంపికచేస్తామని, వ్యాపారాలకు రక్షణ కల్పిస్తామంటూ వివిధ వ్యక్తుల నుంచి పార్టీ సీనియర్ నేతల ద్వారా అక్రమార్జనకు పాల్పడ్డారని తెలిపింది.

### దిత్వా తుపాను..

సహాయం కోసం కంట్రోల్ రూమ్‌కు వచ్చే కాల్స్‌కు వెంటనే స్పందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రమాదాలు జరిగే అవకాశాలున్న ప్రాంతాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులను నియమించాలని దిశానిర్దేశం చేశారు. ఈదురుగాలుల ధాటికి విరిగిన కొమ్మలు, హోర్డింగ్స్ వంటివి వెంటనే తొలగించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే వెంటనే పునరుద్ధరణ చేయాలని తెలిపారు. అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని కలెక్టర్లు మంత్రికి వివరించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించడానికి కూడా ఏర్పాట్లు చేశామన్నారు.

### ఏపీ లిక్కర్ స్కామ్ కేసు..

రంగయ్య ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ వ్యవహారాన్ని కింది కోర్టులోనే తేల్చుకోవాలంటూ హైకోర్టు ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. తర్వాత విజయవాడలోని 6వ అదనపు మేజిస్ట్రేట్ కోర్టులో కూడా ఆయన బెయిల్ పిటిషన్ రిజెక్ట్ అయింది. దాంతో ఎట్టకేలకునేడు ఎక్సైజ్ అధికారులు రంగయ్యను అదుపులోకి తీసుకున్నారు. నకిలీ మద్యం తయారీ చైన్‌లో రంగయ్యదే కీలక పాత్ర అని పోలీ సులు ఆరోపిస్తున్నారు. పెద్ద ఎత్తున ఒరిజినల్ బ్రాండ్ల లేబుల్స్‌ను అతనే ముద్రించి, నకిలీ మద్యం నింపిన బాటిళ్లకు అతికించేందుకు సరఫరా చేశాడని ఆధారాలు లభించాయి. ఈ కేసులో ఇప్పటివరకు 50కి పైగా అరెస్టులు జరగగా, తలారి రంగయ్య అరెస్టుతో దర్యాప్తు మరింత లోతుగా సాగే అవకాశం ఉంది.

### టూరిస్టులకు బిగ్ షాక్.. 6 బీచ్‌లు మూసివేత

**అమరావతి,(నినాదం):** దిత్వా తుపాను ఏపీపై ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో పలు ప్రాంతాలకు అధికారులు బిగ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు కోస్తా తీరం వెంబడి సముద్రం అల్లకల్లోలంగా మారింది. అలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి. దీంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. కొద్ది రోజులు పలు బీచ్‌లు మూసి వేయాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు.

డిసెంబర్ 2 వరకు సముద్ర స్నానాలు తాత్కాలికంగా నిషేధిస్తున్నట్లు అధికారులు తెలిపారు. బాపట్ల జిల్లాకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. వాడరేవు, రామాపురం, కటారిపాలెం, పొట్టిసుబ్బయ్యపాలెం బీచ్‌ల వద్ద ఆంక్షలు విధించారు. చీరాల బీచ్‌లకు పర్యాటకులు రావొద్దని అధికారులు ప్రకటించారు. అటు మత్స్యకారులు సైతం వేటకు వెళ్లొద్దని సూచించారు. బీచ్‌ల వద్ద బందోబస్తును పెంచారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. దీంతో టూరిస్టులకు బిగ్ షాక్ తగిలింది. బీచ్‌లో సరదాగా గడుపుదామనుకున్న వారికి అధికారుల హెచ్చరికలు నిరాశను మిగిల్చాయి. చేసేదేమీ లేక వచ్చిన దారినే వెళ్లిపోతున్నారు.

## పెంచలయ్య హత్య కేసు.. అరవ కామాక్షి అరెస్ట్

**అమరావతి, (నినాదం):** సీపీఎం నేత పెంచలయ్య హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన వివరాలను నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు మీడియాకు వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలు అరవ కామాక్షిని అరెస్టు చేశామని.. గంజాయి కేసు కూడా ఆమెపై ఉందని తెలిపారు. హత్య జరిగిన తర్వాత కామాక్షిఇంట్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. కామాక్షి ఇంట్లో 25 కేజీల గంజాయితో పాటు కొన్ని కీలక డాక్యుమెంట్స్ స్వాధీనం చేసుకున్నారు. కామాక్షికి నేరచరిత్ర ఉందని తమ దర్యాప్తులో తేలిందని చెప్పుకొచ్చారు డీఎస్పీ శ్రీనివాసరావు. కల్లూరుపల్లిలో ఈ నెల 28న పెంచలయ్యని హత్య చేశారని తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని విచారిస్తున్నా మని చెప్పుకొచ్చారు. పెంచలయ్య కేసులో ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. పెంచలయ్య ఆర్డీటీ కాలనీ నివాసి అని వివరించారు. క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న వ్యక్తులు ఆర్డీటీ కాలనీలో ఉండకూడదనే నిబంధన ఉందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పెంచలయ్య పోరాడేవారని గుర్తుచేశారు. ఆర్డీటీ కాలనీలో అరవ కామాక్షమ్మ, ఆమె అనుచరులు నేర కార్యకలాపాలు కొనసాగిస్తుండేవారని చెప్పుకొచ్చారు.

ఈ క్రమంలోనే పెంచలయ్య వీరి అరాచకాలను ఎదిరించారు. దీంతో పెంచలయ్యపై అరవ కామాక్షమ్మ, ఆమె అనుచరులు కక్ష పెంచుకున్నారని తెలిపారు. ఈ కేసులో పోలీసు బృందాలు ఎంతో కష్టపడి ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారని అన్నారు. నిందితుల దగ్గరి నుంచి ఏడు కత్తులు, మూడు బైకులు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. పెంచలయ్య కేసులో మొత్తం 14 మంది నిందితులు ఉన్నారని తెలిపారు.కామాక్షమ్మను గంజాయి కేసులో అరెస్ట్ చేశామని, మరో నిందితుడు జేమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని.. మరో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేయాల్సి ఉందని వెల్లడించారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి నేరస్థుల వివరాలు అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చే వారికి రివార్డులూ అందిస్తామని నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## చిన్నారి పుట్టిన రోజు వేడుకల్లో కాల్పులు..

**వాషింగ్టన్, (నినాదం):** అమెరికాలోని మళ్లీ కాల్పులు కలకలం సృష్టించాయి. కాలిఫోర్నియా లోని స్టాక్‌టన్‌లో శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు కాల్పులకు పాల్పడినట్లు శాన్ జోక్విన్ కౌంటీ షెరిఫ్ కార్యాలయం వెల్లడించింది. ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రజలు గాయపడినట్లు పేర్కొంది. క్షతగాత్రుల్లో చిన్నారులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలిం చారు. స్టాక్‌టన్‌లోని హోటల్లో ఓ చిన్నారి పుట్టినరోజు వేడుకలు జరుగుతుం డగా.. పార్టీ హాల్‌లోకి చొరబడిన దుండగులు అక్కడి వారిపై విచక్షణా రహి తంగా కాల్పులు జరిపినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఉద్దేశపూర్వకంగానే దుండగులు కాల్పులకు పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు. మృతుల వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

## అక్క కళ్లల్లో ఆనందం కోసమే చంపేశా..

పల్నాడు జిల్లా: సత్తెనపల్లి మండలం దూళిపాళ్ల హత్య కేసులో షాకింగ్ వాస్తవం వెలుగులోకి వచ్చింది. దూళిపాళ్ల గ్రామంలో ముగ్గురు యువకులు.. శనివారం పట్టపగలు ఇంట్లోకి చొరబడి సాంబశివరావు (36) అనే వ్యక్తిని కత్తులతో దారుణంగా నరికి చంపేశారు. ఆ సమయంలో అక్కడే ఉన్న అతడి తల్లి కృష్ణకుమారి (55) అడ్డుకోబోయింది. దీంతో వాళ్లు ఆమెపై కూడా దాడి చేశారు. ఈ ఘటనలో సాంబశివరావు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్రంగా గాయపడ్డ కృష్ణకుమారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆమె చికిత్స పొందుతూ మృతి చెందింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యేం దుకు ప్రయత్నించగా.. చాగల్లు గ్రామస్తులు గమనించి వారిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

**అక్క కళ్లల్లో ఆనందం కోసమే..**

సాంబశివరావు హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తన అక్క కళ్లల్లో ఆనందం కోసమే.. తన బావను హత్య చేయాల్సి వచ్చిందని ప్రధాన నిందితుడు రోహిత్ చౌదరి అంగీకరించాడు. పోలీసుల కథనం మేరకు.. ధూళిపాళ్లకు చెందిన సాంబశివరావుకు.. చిలకలూరిపేట నియోజకవర్గం నాదెండ్ల మండలం గణపవరం గ్రామానికి చెందిన ఓ యువతికి మూడేళ్ల క్రితం వివాహమైంది. అయితే వివాహం జరిగిన కొద్దిరోజుల తర్వాత దంపతుల మధ్య మనస్పర్థలు తలెత్తాయి. ఈ క్రమంలో సాంబశివరావు తన భార్యను అనేక రకాలుగా వేధించేవాడు. ఈ వేధింపులు భరించలేక అతడి భార్య ఇటీవలే విడాకులు కూడా తీసుకుంది. అయితే తన అక్కని వేధించిన బావపై.. అతడి బావమరిది రోహిత చౌదరి అప్పటి నుంచే కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో ఆదివారం రోహిత్ చౌదరి తన స్నేహితులైన రవి కుమార్, షేక్ జావీద్ అస్లాంలతో కలిసి ధూళిపాళ్ల గ్రామానికి చేరుకున్నాడు. ముగ్గురూ కలిసి ఇట్లో బెడ్‌రూంలో మంచంపై పడుకుని ఉన్న సాంబశివరావుపై కత్తులతో విచక్షణారహితంగా దాడి చేశారు. నిందితులు చెరుకూరి రోహిత్ చౌదరి (పాలిటెక్నిక్ ఫస్ట్ ఇయర్), సాతులూరి రవి కుమార్ (ఇంటర్ ఫస్ట్ ఇయర్), షేక్ జావీద్ అస్లాంలను (ఇంటర్ ఫస్ట్ ఇయర్) పోలీసులు మరింత లోతుగా విచారిస్తున్నారు.

## జగన్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థ విధ్వంసం: మంత్రి నిమ్మల



**పశ్చిమగోదావరి :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను విధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. నర్సాపురం మండలం పీఎం లంక గ్రామంలో రూ. 12.50 కోట్లతో చేపట్టే నల్లిక్రీక్ పనులకు మంత్రి నిమ్మల ఆదివారం శంకుస్థాపన చేశారు.

తమ ప్రభుత్వంలో శ్రీశైలం ప్లంజ్ పూల్, సైడ్ వాల్ నిర్మాణాలకు రూ.200 కోట్లు, తుంగభద్ర గేట్లకు రూ. 54 కోట్లు, ధవళేశ్వరం బ్యారేజ్‌కు రూ. 150 కోట్లు కేటాయించామని గుర్తుచేశారు. మత్స్యకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. మత్స్యకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నామని తెలిపారు. చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందిస్తున్న భృతిని రూ. 20 వేలకు పెంచామని వివరించారు. ఎన్నికల్లో మత్స్యకారులకు ఇచ్చిన హామీకి అనుగుణంగా రూ 12.50 కోట్లు కేటాయించామని గుర్తుచేశారు. నర్సాపురం తీరంలో నల్లి క్రీక్ తవ్వక పనులు చేపడతామని పేర్కొన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు.

**పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటన..**

ఈరోజు పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి నిమ్మల పర్యటించారు. నరసాపురం మండలం వేములదీవిలో రూ 12.50 కోట్లతో చేపట్టిన నల్లి క్రీక్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఉప్పుటేరు వీళ్లేందుకు పెద్ద బోటు ఎక్కారు మంత్రి నిమ్మల. పరిమితికి మించి ఎక్కువమందిని బోటుపై ఎక్కించడంపై మంత్రి ఫైర్ అయ్యారు. బోటులో సామర్థ్యానికి మించి జనం ఎక్కితే మునిగి పోదా అంటూ అధికారులను ప్రశ్నించారు మంత్రి నిమ్మల రామానాయుడు.

## రాహుల్ గాంధీకి కేటీఆర్ సంచలన లేఖ

**హైదరాబాద్:** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఇవాళ(ఆదివారం) బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ (%ు×ూ%)ను స్వతంత్ర భారతదేశంలో అతిపెద్ద భూ కుంభకోణాల్లో ఒకటని ఆరోపణలు చేశారు. అత్యంత అవినీతితో కూడుకున్న ఈ విధానం తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర ఆందోళన, అనుమానాలు కలిగిస్తోందని విమర్శించారు.

రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌కి తెలుసా.. లేకపోతే కావాలని మౌనంగా ఉన్నారా అని ప్రశ్నించారు. ఈ అవినీతి విధానం కారణంగా అత్యంత విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలు వాటి అసలు మార్కెట్ విలువలో నామమాత్రపు ధరకే పూర్తిగా సొంతం చేసుకోవడానికి వీలు కల్పిస్తోందని అన్నారు. దీనివల్ల తెలంగాణ ప్రజలకు రూ.5 లక్షల కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని కేటీఆర్ హెచ్చరించారు.

హైదరాబాద్ నగరంలోని బాలానగర్, జీడిమెట్ల, సనత్‌నగర్, ఉప్పల్, మల్లాపూర్, రామచంద్రాపురం, హయత్‌నగర్ వంటి కీలక క్లస్టర్‌లలో గత ప్రభుత్వాలు సుమారు 9,300 ఎకరాల పారిశ్రామిక భూమిని కేటాయించాయని గుర్తుచేశారు. ఈ భూములను మొదట పారిశ్రామిక వృద్ధి, ఉపాధి కల్పన, దీర్ఘకాలిక ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి రాయితీ ధరలకు ఇచ్చారని పేర్కొన్నారు కేటీఆర్.

అయితే, కొత్త HILTP కింద, పారిశ్రామిక భూములను కలిగి ఉన్నవారు ఇప్పుడు ఆ భూములను వాణిజ్య లేదా నివాస జోన్‌లుగా మార్చుకోవడానికి %ూ=ూ% (సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం) విలువలో కేవలం 30శాతం మాత్రమే చెల్లిస్తే చాలని చెప్పుకొచ్చారు. ప్రస్తుత మార్కెట్ ధరలు చాలా రెట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ, ఈ విధానం ప్రజలకు దక్కాల్సిన ఆస్తులను తక్కువ ఖర్చుతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి, లక్షల కోట్ల విలువైన భూమిని నామమాత్రపు ధరకు క్రమబద్ధీకరిస్తోందని తెలిపారు.

వేల కోట్ల విలువైన ఆస్తుల మార్పిడికి 45 రోజుల్లో ఫాస్ట్-ట్రాక్ ఆమోదాలు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయంపై కూడా సందేహాలు వ్యక్తం చేశారు. ఇంత తొందరపాటుతో కూడిన ప్రక్రియలో పారదర్శకతలేదని, కేవలం డబ్బులు దండుకోవాలనే సరైన విచారణ లేకుండానే ఈ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొందరపాటుతనం, ఈ మొత్తం పాలసీలో దాగున్న రాజకీయ అవినీతి అనేక ప్రశ్నలను లేవనెత్తుతుందని ధ్వజమెత్తారు.

తరలించాలనుకునే పరిశ్రమలకు ప్రత్యామ్నాయ స్థలాలను ఈ విధానం గుర్తించలేదని, ఈ భూముల ట్రాన్స్ఫర్ వలన కలిగే ఆవరణ ప్రభావాన్ని పరిగణలోకి తీసుకోకపోవడం వంటి లోపాలు పాలసీలో ఉన్నాయని కేటీఆర్ లేఖలో ప్రస్తావించారు. దీనివల్ల నగరంలో కొత్త పారిశ్రామికాభివృద్ధికి బదులుగా, పాత పారిశ్రామిక యూనిట్ల స్థానంలో ఆకాశహర్మ్యాలు మరియు వాణిజ్య సముదాయాలు పెరిగే అవకాశం ఉందని కేటీఆర్ హెచ్చరించారు.

అలాగే, రాహుల్ గాంధీకి రెండు కీలక ప్రశ్నలు సంధించారు కేటీఆర్. తెలంగాణలో పెద్దఎత్తున జరుగుతున్న అక్రమాల గురించి వెంటనే స్పందించాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న రూ.5 లక్షల కోట్ల అవినీతి స్కాంని అడ్డుకోవాలని సూచించారు. లేకపోతే దేశ చరిత్రలోనే అతిపెద్ద భారీ భూ కుంభకోణంలో రాహుల్ గాంధీ మౌనంగా ఉండటం సరికాదని అన్నారు. రాహుల్ గాంధీ స్పదించకపోతే ఈ స్కాంలో భాగస్వామ్యం ఉందని, కాంగ్రెస్ హైకమాండ్ అనుమతితోనే రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణం తెలంగాణలో జరుగుతోందని భావించాల్సి ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ ఈ అంశంలో ఇప్పటికైనా మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ భారీ అవినీతికి అడ్డుకట్ట వేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ తన అవినీతి కోసం తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెడతామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తాము ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని చెప్పుకొచ్చారు. తాను రాస్తున్న ఈ బహిరంగ లేఖకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ హై కమాండ్ ఇచ్చే సమాధానం తెలంగాణ ప్రయోజనాలను కాపాడే విధంగా ఉండాలని తన లేఖలో ప్రస్తావించారు కేటీఆర్.

## సాలూరు లైంగిక వేధింపుల కేసు.. పోలీసులపై మహిళ సంచలన ఆరోపణలు

**అమరావతి, (నినాదం):** మంత్రి సంధ్యారాణి కుమారుడు, ఆమె పీఏ లైంగిక వేధింపులకు పాల్పడతున్నారంటూ ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ మహిళ సంచలన ఆరోపణలు చేసింది. విజయనగరంలో మెడికల్ టెస్టుల కోసం బాధితురాలు వెళ్లగా అనంతరం మీడియాతో మాట్లాడింది. మంత్రికి అనుకూలంగా పోలీసులు విచారణ చేస్తున్నారనే అనుమానం కలుగుతోందని వ్యాఖ్యానించింది. శుక్రవారం మధ్యాహ్నం మెడికల్ టెస్టులకు పిలిచి శనివారం సాయంత్రం వరకు పోలీసుల అధీనంలోనే ఉంచారని చెప్పింది. తన పిల్లలతో కూడా మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేసింది. తన ఫోన్ తో సహా ఇంట్లో 3 ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని చెప్పింది. తనను వేధించిన మంత్రి పీఏ సతీష్‌ని విచారణకే పిలవలేదని ఆరోపించింది. మంత్రి పీఏ హ్యాపీగా తిరుగుతున్నాడని, ఈ కేసుతో సంబంధం లేని పిల్లలను కూడా ఇబ్బందిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేసి తనకు న్యాయం చేయాలని కోరింది. ఇదిలా ఉంటే ఈ కేసులో పీఏ సతీష్ పై బీఎన్ఎస్ 64(1), 74, 79, 318(4), 329(3), 115(2), 324(4) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద సతీష్ పై కేసులు నమోదు చేశారు.

## జగన్‌కు వరుస షాకులు.. సొంత నియోజకవర్గంలో ఎదురుదెబ్బ



పులివెందుల (కడప జిల్లా) నవంబర్ 30: వైసీపీ అధ్యక్షుడు, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌కు సొంత ఇలాకాలో మరో షాక్ తగిలింది. ఇప్పటికే పలుమార్లు పులివెందుల నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్న సంగతి తెలిసిందే. తాజాగా వేంపల్లి మండల కేంద్రానికి చెందిన 200 మైనారిటీ కుటుంబాలు ఇవాళ (ఆదివారం) టీడీపీలో చేరాయి.పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి సమక్షంలో ఈ చేరికల కార్యక్రమం ఘనంగా జరిగింది. కొత్తగా చేరిన వారికి బీటెక్ రవి స్వయంగా టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ.. 'వేంపల్లి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. గతంలో రిగ్గింగ్‌కు పాల్పడిన సతీష్ రెడ్డి కుటుంబాన్ని ధైర్యంగా అడ్డుకున్న చరిత్ర టీడీపీ కార్యకర్తలదే. ప్రజాస్వామ్యం గురించి సతీష్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదం' అని విమర్శించారు.అలాగే 'మా కార్యకర్తలను సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జడ్పీటీసీలు చేసే వరకు విశ్రమించబోను. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే మా ఏకైక లక్ష్యం' అని బీటెక్ రవి స్పష్టం చేశారు. ఈ చేరికలతో పులివెందులలో టీడీపీ బలం మరింత పెరిగింది.




## మాకు ఏపీతో పోటీ లేదు.: సీఎం రేవంత్



**హైదరాబాద్,(నినాదం):** సచివాలయంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. విజన్ డాక్యుమెంట్ 2047లో విజన్, స్ట్రాటజీ.. రెండు ప్రధాన అంశాలు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి పారదర్శక పాలసీలు ఉండాలి. పాలసీలకు పెరాలసిస్ వస్తే పెట్టుబడులకు రక్షణ లేకుండా పోతుంది. ఐఎస్‌బీ, నీతి ఆయోగ్ సంస్థల సహకారంతోపాటు విజన్ డాక్యుమెంట్ తయారీలో లక్షలాది మందిని భాగస్వాములను చేస్తున్నాం. ఔటర్‌రింగ్ రోడ్డు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టాం.నెట్‌జీరో సిటీ, కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను మార్చాలి. కోర్ అర్బన్ రీజియన్‌ను సర్వీస్ సెక్టార్‌గా మారుస్తున్నాం. తెలంగాణ అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తాం. మాపోటీ ఏపీ, కర్ణాటక లాంటి పక్క రాష్ట్రాలతో కాదు.. చైనా, జపాన్, జర్మనీ, సింగపూర్, సౌత్ కొరియా లాంటి అభివృద్ధి చెందిన దేశాలతో అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణకు మరో 4 విమానాశ్రయాలు తీసుకొస్తున్నాం. వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, రామగుండంలో ఎయిర్‌పోర్టులుఏర్పాటు కానున్నాయి. హైదరాబాద్-మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం కేంద్రంతో అంగీకారం కుదిరింది. హైవేలు, పోర్టులు, ఎయిర్‌పోర్టు కనెక్టివిటీ ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తామని సీఎం రేవంత్ తెలిపారు.

## మాజీ ఎంపీ బుట్టా రేణుక బ్యానర్ చించివేత.. పోలీసులకు ఫిర్యాదు



**ఎమ్మిగనూరు,(నినాదం):** : ఎమ్మిగనూరులో శిల్ప ఎస్టేట్ వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక బ్యానర్‌ను గుర్తు తెలియని దుండగులు చించివేశారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా జరిగిన ఈ అసభ్య చర్యను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివనీలకంఠ ఖండించారు. ఎమ్మిగనూరు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుత రాజకీయ వాతావరణాన్ని భంగం చేసేందుకు కొంతమంది అసమాజిక శక్తులు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని చెడుగా చూపించాలనే దురుద్దేశంతోనే బ్యానర్‌ను చించివేయడం జరిగిందన్నారు. ఇది రాజకీయ ఎదురు దాడి మాత్రమే కాదని, ప్రజాస్వామ్యాన్ని అవమానపరచే చర్య అని వ్యాఖ్యానించారు. పార్టీ కార్యకర్తల మనో భావాలను దెబ్బతీసే ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితిలోనూ సహించబోమన్నారు. నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "రాజకీయ లాభాల కోసం అశాంతి సృష్టించాలనుకునే వారి పన్నాగాలను ప్రజలు అస్సలు సమర్థించరు. ఇటువంటి దాడులు ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీయడమే తప్ప నాయకత్వాన్ని దెబ్బతీయలేవు. భవిష్యత్తులో ఇటువంటి అవాంఛనీయ ఘటనలు తిరగరాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. గౌరవ పోలీసు శాఖ వెంటనే స్పందించాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలి" అని శివనీలకంఠ డిమాండ్ చేశారు.

## హైదరాబాద్‌లో దారుణం..

### నర్సరీ విద్యార్థిని కాళ్ల కిందేసి తొక్కిన స్కూల్ ఆయా

**హైదరాబాద్,(నినాదం):** హైదరాబాద్‌లో దారుణ ఘటన చోటు చేసు కుంది. నగరంలోని జీడిమెట్ల ప్రాంతంలో ఓ స్కూల్ నర్సరీ చదువుతున్న చిన్నారి పట్ల ఆ స్కూల్ ఆయా కర్కశంగా ప్రవర్తించిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. షాపూర్ నగర్‌లోని ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న ఆ బాలికను శనివారం స్కూల్ ముగిసిన తర్వాత ఆయా ఇష్టానుసారం కొట్టింది. అంతేకాదు చిన్నారిపై కాలు వేసి తొక్కుతూ దారుణంగా హింసించింది. ఇంటికి వచ్చిన బాలికకు తీవ్ర జ్వరం రావడంతో తల్లిదండ్రులకు అసలు విషయం చెప్పడంతో వారు పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నించారు. అయితే ఆయా కొడుతున్న సమయంలో పక్క భవనంలో ఉఉంటున్న ఓ యువకుడు సంఘటనను వీడియో తీశాడు. ఆ వీడియో కాస్త ఆదివారం వాట్సాప్ గ్రూప్‌ల్లో వైరల్ అవడంతో తల్లిదండ్రులు జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం బాలికకు స్థానిక ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తున్నట్టు సమాచారం. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పాఠశాల ప్రిన్సిపల్ తోపాటు, యాజమాన్యానికి నోటీసులు పంపించారు. విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయితే స్కూల్ గుర్తింపు రద్దు చేసి, సీజ్ చేయాలని తల్లిదండ్రుల నుంచి డిమాండ్స్ వస్తున్నాయి.

## ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదం..

### ఒకరు మృతి, 15మందికి గాయాలు



**అల్లూరి జిల్లా,(నినాదం)::** ఏపీలో ఘోర రోడు ప్రమాదం చోటు చేసుకుంది. అల్లూరి జిల్లా దేవీపట్నం మండలం అంగులూరు వద్ద టాటా మ్యాజిక్ వాహనం ప్రమాదానికి గురైంది. గండి పోచమ్మ దర్శనానికి వెళ్లి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకోగా ఒకరు మరణించారు. మరో 15 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. బాధితులు పాలకొల్లు వాసులు గుర్తించారు. ప్రస్తుతం సహాయకచర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను స్థానికులు ఆస్పత్రికి తరలించారు. టాటా మ్యాజిక్ ట్రాలీ బోల్తా పడటంతోనే ఈ ప్రమాదం జరిగినట్టు చెబుతున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

## పరకామణి కేసును నిగ్గుతేల్చాల్సిందే

### సీపీఐ నారాయణ



తిరుపతి ప్రతినిధి: తిరుమల పరకామణి అవినీతి వ్యవహారంలో నేరం చేసిన వాళ్లు ఎవ్వరైనా కఠిన శిక్షలకు గురికావాలని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె.నారాయణ స్పష్టం చేశారు. ఆదివారం తిరుపతి బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్యభవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పవిత్ర తీర్థంలో అవినీతి ఆందోళనకరమన్నారు. కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి నిలయమైన శ్రీవారికి సమర్పించే పరకామణిలో ఇంత పెద్ద స్థాయిలో అవినీతి జరగడం తీవ్ర విచారకరమని విమర్శించారు. సుమారు 30 సంవత్సరాలు సేవలందించిన ఉద్యోగి రవికుమార్ 14 కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఆ మొత్తాన్ని తిరిగి ఇచ్చేస్తామంటే.. "అది స్వామివారికి లంచం ఇచ్చినట్టే కాదా?" అని ప్రశ్నించారు. కేసు నమోదు చేసిన ఇన్‌స్పెక్టర్ సతీష్ హత్య అనుమానాస్పదంగా ఉందన్నారు. ఈ కేసును నమోదు చేసిన ఇన్‌స్పెక్టర్ హత్యకు గురికావడం అనుమానాలు రేకెత్తిస్తోందని, వెనక ఉన్న సూత్రధారుల్ని బయటపెట్టి శిక్షించాలని డిమాండ్ చేశారు.

**అమెరికా బెదిరింపులకు భారత్ తలొగ్గద్దు**

ష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ పర్యటనపై స్పందించిన ఆయన అంతర్జాతీయంగా టెన్షన్ వాతావరణం నెలకొందని అభిప్రాయపడ్డారు. ట్రంప్ 'టారిఫ్ వార్' పేరుతో అమెరికా చేసిన ఒత్తిళ్లను ఖండించారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రష్యాతో బలమైన సహకార ఒప్పందాలు చేసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

**మోదీ ప్రభుత్వం కార్పొరేట్ చేతిలో బందీ**

దేశ ఆర్థిక వ్యవస్థ ధనిక వర్గాల ఆధీనంలోకి జారిపోతోందని, మోడీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆదాని, అంబానీని పావులుగా మార్చిందని విమర్శలు గుప్పించారు. ప్రధాన ప్రాజెక్టులన్నీ వారికే అప్పగించడం భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నదని చెప్పారు. "2047 నాటికి అభివృద్ధి చెందిన దేశమంటూ%%% మరోవైపు ప్రజా ఆస్తులను మూటగట్టడమేంటి?" అని ప్రశ్నించారు.

# అభ్యర్థుల ఎంపిక... నేతలకు కత్తి మీద సామే

**అలుగుతున్న నేతలు... బుజ్జగిస్తున్న సీనియర్ నాయకులు**



**కోదాడ/అనంతగిరి (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలు మండల నాయకులకు తలనొప్పిగా మారింది. మిగతా పార్టీలకు ఏమో కానీ అధికార పార్టీకి మాత్రం కత్తి మీద సాములాగే తయారయింది. అనంతగిరి మండలంలో 20 గ్రామాలలో అధికార పార్టీ అభ్యర్థుల ఎంపిక ఇంకా పూర్తి కాలేదు.. నేడు అభ్యర్థుల ఎంపిక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది... మా అభ్యర్థిత్వాన్ని బలపరచాలని పలువురు నాయకులు అధికార పార్టీ మండల నాయకుల వద్ద పావులు కదుపుతున్నారు. పార్టీ కోసం కష్టపడ్డామని జండా మోసిన వారికి గుర్తింపు ఇవ్వాలని ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి అవకాశం ఇవ్వద్దని మొరపెట్టుకుంటున్నారు. మండలంలో రెండు మూడు గ్రామాలు మాత్రమే ఎటువంటి వ్యతిరేకత లేకుండా ఉన్నాయి. మిగిలిన చోట 5 నుండి 6 పేర్లు ఒక్కొక్క గ్రామంలో వినిపిస్తున్నాయి... ఓ గ్రామంలో ఇద్దరు యువ నేతలు పోటీపడ్డ సీనియర్ కు అవకాశం ఇస్తున్నామని సంకేతాలు రావడంతో వారు అలిగి కూర్చోవడంతో నేతలు వారిని బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారు. ఇంకా భవిష్యత్తులో తప్పనిసరిగా అవకాశము ఉంటుందని ఈసారి సీనియర్లకు అవకాశం ఇవ్వాలని నేతలు సర్ది చెబుతున్నారు. ప్రతి గ్రామంలో అధికార పార్టీ మండల సమన్వయ కమిటీ పర్యటిస్తూ రెబల్స్ లేకుండా పూర్తిస్థాయిలో పట్టు సాధిస్తున్నారు. ఎట్టి పరిస్థితులలో మండలంలో మెజార్టీ సీట్లు సాధిస్తామని, మా నేతల మధ్యలో ఉన్న అలకలను టీ కప్పులో తుఫాన్ లాంటివని వాటిని పరిష్కరించుకుంటామని నేతలు అభిప్రాయపడుతున్నారు... అనంతగిరి మండలం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని గత ఎన్నికలు రుజువు చేశాయని మళ్లీ అదే సీన్ రిపీట్ అవుతుందంటూ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**ఏకగ్రీవం అయ్యేలా చక్రం తిప్పుతున్న అధికార పార్టీ నాయకులు!**

అనంతగిరి మండలంలో రెండు నుండి మూడు గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా అధికార పార్టీ చక్ర తిప్పుతుంది. మండలంలో ఓ తండా ఏకగ్రీవం అయినట్లుగా తెలుస్తుంది. గ్రామంలోని పెద్దలందరూ కూర్చొని గ్రామ అభివృద్ధికి సహకరించేలా ఓ వ్యక్తి పేరును పరిగణలోకి తీసుకున్నట్లుగా సమాచారం... మరో రెండు గ్రామాలు కూడా ఏకగ్రీవం చేసి అధికార పార్టీ తమ ఖాతాలో వేసుకోవాలని ప్రణాళికలు వేస్తున్నట్లు సమాచారం...

IKF Home Finance

**ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఈక్వినాక్స్ బై ఫినిక్స్ - టవర్ 3, 10 వ అంతస్తు, డైమండ్ హిల్స్, లుంబిని అవెన్యూ, రాయ్ దుర్గ్, గచ్చిబౌలి, హైదరాబాద్- 500 081, తెలంగాణ.

**స్వాధీనతా ప్రకటన** స్థిరాస్తి కోసం, (అనుబంధం-4) రూల్ 8(1)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి (ఇకమీదట ఐకెఎఫ్ గా రెఫర్‌చేయబడును)** అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు చట్టం లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన జారీ చేసిన **డిమాండ్ నోటీసు** ప్రకారం సంబంధిత రుణగ్రహీతలను (దిగువ తెలిపిన పేర్లు) నోటీసులో తెలిపిన రావలసిన బకాయి మొత్తం మరియు దానిపైన వడ్డీని సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడ మైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు ఒకవేళ జరిపినట్లైతే **ఐకెఎఫ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) / హామీదారులు రుణ ఖాతా నెం. పేరు | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | Lan :- LNDVR03723-240011221 1) విజయ్ మూర్తి భట్ట, 2) జ్యోతి విజయ్ ఎం. భట్ట 3) మూర్తి బి. అజయ్, 4) మెస్సర్స్ గాయత్రి ఎంటర్‌ప్రైజెస్, నివాసం : ఎస్‌బిహెచ్ కాలనీ, 1వ అంతస్తు, 16-2-751/93/సి/2, కమ్యూనిటీ హాల్, హైదరాబాద్, తెలంగాణ (ఇండియా)- 500058 మరియు ఇం.నెం.13-7-99/2 (పాత నెం.7-99/2), ప్లాట్ నెం.59/భాగము, సర్వే నెం.లు: 39, 40, 41 & 42, మధురాపురి కాలనీ, గడ్డిఅన్నారం గ్రామం, జిహెచ్ఎంసి, ఎల్.బి.నగర్ సర్కిల్ పరిధిలో సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా. | రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ మండలం, జిహెచ్ఎంసి ఎల్.బి.నగర్ సర్కిల్ పరిధిలో గడ్డిఅన్నారం గ్రామం, మధురాపురి కాలనీ వద్ద గల సర్వే నెం.39, 40, 41 & 42లో 102.5 చ.గ.ల విస్తీర్ణం, ప్లాట్ నెం.59 భాగములో ఇం.నెం.13-7-99/2 (పాత నెం.7-99/2) గల కూల్చి వేయబడిన నివాస ఆవరణ యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : పొరుగువారి ఇల్లు, దక్షిణం : 25'-0" వెడల్పు రోడ్, తూర్పు : ప్లాట్ నెం.60 పై పొరుగువారి ఇంటి నెం.7-99, పడమర : ప్లాట్ నెం.59& భాగముపై పొరుగురు వారి ఇం.నెం.7-99/1. | తేది: 24.09.2025 నాటికి రూ. 15,46,360.92 (రూపాయలు పదిహేను లక్షల నలభై ఆరు వేల మూడు వందల అరవై మరియు పైసలు తొంభై రెండు మాత్రమే). | 27.11.2025 |

సం/-
ప్రదేశం: రంగారెడ్డి, తెలంగాణ
తేది: 27.11.2025
అధీకృత అధికారి,
ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

## తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి
# మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టించాలి..**
**డోర్నకల్ మాజీ మంత్రి రెడ్యానాయక్**



**డోర్నకల్/మరిపెడ నవంబర్ 30(నినాదం) :** స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తల అందరూ సమిష్టి కృషితో సత్తా చాటేందుకు సంసిద్ధులు కావాలని మాజీ మంత్రి డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డిఎస్ రెడ్యా నాయక్ పిలుపునిచ్చారు.మరిపెడ మండలంలో గుడిపూడి నవీన్ రావు గెస్ట్ హౌస్ లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా రెడ్యా నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు 420 అనేక హామీలు రెండేట్లైనా ఆచరణకు నోచుకోలేదన్నారు. మహిళలకు రూ.2500, విద్యార్థులకు స్కూటీలు, కల్యాణలక్ష్మిలో తులం బంగారం, వృద్ధులకు, దివ్యాంగులకు పింఛన్ పెంచలేదన్నారు.అలాగే అరకొరగా అమలు చేసిన రుణమాఫీ,రైతు భరోసా వాటికి సంబంధించి సగం వరకు అసంతృప్తులున్నారని,ఇలా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం రేపటి ఎన్నికల్లో బ్రహ్మాస్త్రాలుగా ఉపయోగపడుతాయని,వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే మనం చేయాల్సిన పనిగా ఆయన వివరించారు. గ్రామాల్లో సమిష్టి నిర్ణయంతో ఎన్నికల్లో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్రెడ్డి,గాదె అశోక్ రెడ్డి, నాయకులు గుగులోత్ వెంకన్న,జరుపుల కాలు నాయక్, బాల్ని మాణిక్యం,గుగులోత్ రాంబాబు,తేజావత్ రవీందర్, తాళ్లపల్లి శ్రీనివాస్,తాళ్లపెల్లి రఘు, అయూబ్ ఫాషా,జాటోత్ బాలాజీ, శ్రీధరావు,లతీఫ్,మక్సూద్,పానుగోత్ వెంకన్న,చిర్ర బోయిన ప్రభాకర్, అజ్మీర రెడ్డి నాయక్,నలబోలు ప్రవీణ్ రెడ్డి,రాగం రమేష్,దిగజర్ల ముఖేష్, మంగపతిరావు, చెన్నారెడ్డి,గండి పుల్లయ్య, సాయిబాబు, వెంకటేశ్వర్లు, బుంటు ఉపేందర్,బయ్య భిక్షం, ఏడెల్లి పరుశురాములు,జాటోత్ గణేష్,బానోత్ శ్రీను,మాచర్ల భద్రయ్య, బానోత్ కిషన్, బాదావత్ హతిరాం, హుస్సేన్,కొమ్ము నరేష్,గుగులోత్ బాల కిషన్,పిట్లల ధనుంజయ్, బయ్య ఉపేందర్,బత్తెం లక్ష్మణ్, దిగజర్ల శ్రీను,వస్రం, బానోత్ బీకునాయక్,భూక్య వెంకన్న,కొమ్ము చంద్రశేఖర్,బంధు పరశు రాములు, భూక్య రెడ్డినాయక్,వెంకన్న, మామిడాల మునేష్,దుండి మురళి, చిదుముల సంతోష్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగ ఫలితమే
# తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

**మంగ్య నాయక్ మరణం వృధా కాదు**
**లైవ్ రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త భూక్యా రమేష్ నాయక్**



**డోర్నకల్/మరిపెడ నవంబర్ 30(నినాదం) :** లంబాడీల ఐక్య వేదిక ఆధ్వర్యం లో తెలంగాణ మలి దశ ఉద్యమ తొలి అమరుడు భూక్య ప్రవీణ్ నాయక్ అలియాస్ మంగ్యా నాయక్ 16 వ వర్ధంతి వేడుకలు డోర్నకల్ నియోజక లంబాడీల ఐక్య వేదిక ఇంచార్జ్ బానోతు ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యం లో మరిపెడ మండల కేంద్రంలో ఉన్న డోర్నకల్ నియోజక లంబాడీల ఐక్య వేదిక కార్యాలయం లో తెలంగాణ మలి దశ ఉద్యమ తొలి అమరుడు భూక్య ప్రవీణ్ నాయక్ అలియాస్ భూక్య మంగ్యా నాయక్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్య క్రమానికి లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేసీఆర్ దీక్ష తీసుకున్న తరువాతి రోజు ఆంధ్రా పాలకులు దీక్ష భగ్నం చేసి ఖమ్మం కు తరలించడం జరిగింది.ప్రగతి శీల భావాలు కలిగిన యువ నాయకుడు,తెలంగాణ ఉద్యమ కారుడు నిరుద్యోగం తెలంగాణ ను ఎంతగా పీడిస్తోంది అనే సమస్య ను గుర్తించి దాని కోసం తెలంగాణ రావాల్సిందే అని పట్టు పట్టిన నాయకుడు భూక్య ప్రవీణ్ నాయక్ అని కొనియాడడం జరిగింది. దీక్ష భగ్నం అయిన విషయాన్ని తెలుసుకున్న ప్రవీణ్ నాయక్ ఎక్కడో తెలంగాణ రాదో అని నా చావు తో అయిన డ్రామా మేల్కొవాలి.అని ఆత్మార్పణ చేసుకోవడము జరిగింది.అందులో భాగము గానే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 9 న తెలంగాణ ను ప్రకటించడం జరిగింది అని గుర్తు చేశారు.ఈ కార్య క్రమం లో బహుజన నాయకులు వెంకన్న జినక, లంబాడీల ఐక్య వేదిక మండల ఇన్చార్జి దేవేందర్ నాయక్, మండల కార్య దర్శి బోడ ప్రభాకర్ నాయక్,మండల జాయింట్ సెక్రటరీ ధరావత్ రాజేష్ నాయక్,లంబాడీల ఐక్య వేదిక ఆర్గనైజింగ్ సెక్రెటరీ బానోతు బాలాజీ నాయక్, యువ నాయకులు గూగులోత్ ప్రవీణ్ నాయక్,బానోతు లక్ష్మణ్ నాయాక్, భావ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, RANGAREDDY DIST AT: L.B NAGAR.
O.S. No 734 OF 2025

**BETWEEN:**
1.Smt. Nomula Jagadamda(2)Gajam Malleshwari
3.Smt. Dr. Vangari. Indira
4.Nomula Srinivas ...Plaintiffs
AND
All Concerned ....Defendant No.3

**NOTICE**

Please take notice that the above cited plaintiffs have filed a **SUIT FOR DECLARATION** to declare them as legal heirs of Nomula Ramalingam, was the owner and possessor of below mentioned two properties. Hence the above said Hon'ble court directed the plaintiffs to publish the summons in the news paper and as such for the objections from All concern who are having any objections, are hereby informed to the general public that if anybody is having any objections please attend before the above Honourable court on 12-12-2025 at 10.30 A.M. either in person or through an advocate, to file your objections in the matter if any failing which the matter will be decided as per the records available with the court in your absence.

**SCHEDULE OF A PROPERTY-A**

ALL THAT PIECE AND PARCEL OF THE land bearing plot No. 1020, admeasuring an area of 311 square Yards, equivalent to 260.02 square Meters, in the sub divisions comprising Sy. 530, 533, 524, 525, 531, 532, 540, 541, 542, 547, 537, 538, 529 and 539, situated at NADERGUL Revenue village, Under Badangpet Nagar Panchayat, Saroornagar Revenue Mandal, Ranga Reddy District, Registration District. Ranga Reddy East, at L.B. Nagar, and bounded by: NORTH:Plot No. 1019, SOUTH:Plot No. 1021, EAST:Plot No. 25' Wide Road, WEST:Plot No. 1011

**SUIT SCHEDULE PROPERTY-B**

All the piece and parcel of Open plot No. 1737, Member ship No. 1469, admeasuring 244.44 Sq. Yards or 204.35 Sq. Mtrs., in Survey Nos. 388, 407 & 408, (Vide General body Resolution No. 14, Dated 02/02/2003), situated at WEAVERS COLONY, BHAVANA NAGAR, Dammaiguda village & Grampanchayath, Hamlet of Nagaram village, Keesara Mandal, Medchal- Malkajgiri District, T.S. (Covered under Block No.3) and bounded by: NORTH:33"- 00 Wide Road, SOUTH:Plot No. 1724,EAST:Plot No. 1736, WEST:Plot No. 1738

[By Order of the Honourable Court]
**G .LAXMI PRASANNA**, *ADVOCATE*
Flat 101, Tirumala Residency, CTO Colony, Mohan Nagar, Kothapet , R.R Dist. 500035, Telangana
:Mobile:7680885566.

# అయ్యప్ప మాల ధరించడం పూర్వజన్మసుకృతం

**నారికేళ గురుస్వామి పెండెం శ్రీనివాసులు**
**స్వామి పూజలో పాల్గొన్న మాజీమంత్రి నిరంజన్ రెడ్డి**





**వనపర్తి ప్రతినిధి, నవంబర్30 (నినాదం) :** 18సార్లు అయ్యప్ప మాల ధరించడం పూర్వజన్మ సుకృతం అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. రాజానగరం గ్రామంలో పెండెం శ్రీను స్వామి పద్దెనిమిది పడిపూజ కార్యక్రమంలో ఆదివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో భక్తి, ఆధ్యాత్మికం పెరగడం వల్ల ప్రజలలో ఐక్యత, ఆత్మస్థైర్యం పెరిగి సన్మార్గాన్నికి దారితీస్తాయని అన్నారు. యువతలో భక్తి, ఆధ్యాత్మికం పెరగడం శుభపరిణామమని, పెండెం శ్రీనుస్వామి గురుస్వామిగా సమాజసేవతో పాటు ఆధ్యాత్మికతను పెంపొందించాలని ఆకాంక్షించారు. పెండెం కుటుంబసభ్యులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పెండెం కురుమూర్తి యాదవ్, నాగన్న యాదవ్, గురుస్వాములు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇన్‌స్పైర్ అవార్డులకు రాష్ట్రస్థాయికి ఎంపికైన మదర్స్ ల్యాప్ స్కూల్ విద్యార్థులు

**డీఈవో అబ్దుల్ ఘని చే బహుమతుల ప్రధానం**





**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 30 (నినాదం) :** వనపర్తి మండలం చిట్యాల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మూడు రోజుల పాటు జిల్లా స్థాయి జనరల్ సైన్స్ ఫెయిర్, ఇన్స్పైర్ అవార్డు ఫెయిర్ వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు పాల్గొన్నాయి. జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి జనరల్ సైన్స్ ఫెయిర్, ఇన్‌స్పైర్ అవార్డు ఫెయిర్‌లో పాల్గొన్నారు. మరోసారి మదర్స్ ల్యాప్ హైస్కూల్ విద్యార్థులు సైన్స్ స్ఫూర్తి, సృజనాత్మక ప్రతిభను రుజువు చేస్తూ సైన్స్ ఫెయిర్‌లో బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అబ్దుల్ ముబీన్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మదర్స్ ల్యాప్ విద్యార్థులు హ్యాట్రిక్ విజయాలు సాధించడం గర్వకారణం అన్నారు. 8వ తరగతి విద్యార్థులు రిషిత నూర్ గ్రీన్ ఎనర్జీ అంశంలో మొదటి బహుమతి సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని చెప్పారు. అదేవిధంగా 10వ తరగతి విద్యార్థి శ్రవణ్ ఇన్‌స్పైర్ విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడని తెలిపారు. ఇన్‌స్పైర్ ప్రాజెక్ట్‌లో ఏడవ తరగతి విద్యార్థి సోబియా గ్రూప్ మెంబర్‌గా పాల్గొన్నదని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వనపర్తి డీఈవో అబ్దుల్ ఘని బహుమతులు ప్రధానం చేశారు. గైడ్ టీచర్లు గా ఫిర్దౌస్, రతన్, విజయ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ అబ్దుల్ ముబీన్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

## ఎన్నికల విధులు సరే!
# డిగ్రీ పరీక్షల సంగతేమిటి?



**ధర్మపురి, ప్రతినిధి నవంబర్ 30, (నినాదం) :** రాష్ట్రం లో ఎన్నికల నాగార మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలు నిరహిస్తున్న సమయంలో జిల్లాలో ఎన్నికల అధికారులు ఎన్నికల విధులు నిర్వహిం చాలని ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగులకు విధులు అప్పగించారు. ఐతే ధర్మపురి మండలం లోని శ్రీలక్ష్మి నరసింహ సంస్కృ తాంధ్ర కళాశాల ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న డా.జి ప్రభాకర్ కు కూడా పెగడపెల్లి మండలం రిటర్నింగ్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో నవంబర్ 13 నుండి డిసెంబర్ 8 వరకు డిగ్రీ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు నడుస్తున్నాయి. కళాశాల లో ఉన్న ఏకైక ప్రభుత్వ ఉద్యోగి ఇంచార్జి ప్రిన్సిపల్ డా. జి. ప్రభాకరే పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ముందుగా యూనివర్సిటీ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా జిల్లా ఎన్నికల అధికారులు ఎన్నికల విధులు నిర్వహించాలని ఆదేశాలు జారీచేశారు. ఇట్టి విషయమై కళాశాల ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా ఎన్నికల విధులను నిర్వహించడం లో ఎలాంటి అభ్యంతరం లేదని, గతం లో ఎన్నికల అధికారులు అప్పగించిన అన్ని విధులను తూ చ తప్పకుండా పాటించి ప్రశాంతం గా ఎన్నికలు జరిగేలా విధులు నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం శాతవాహ యూనివర్సిటీ డిగ్రీ పరీక్షలు నడుస్తున్నాయని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహించాల్సి ఉన్నందున తనను ఎన్నికల విధులనుండి మినహాయింపు ఇమ్మని జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజాగౌడ్ ను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. తదుపరి ఎన్నికల అధికారి ఆదేశాల కోసం వేచి ఉన్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

# ప్రజాసేవలో మేటి జెట్టి

**డిసెంబర్ 1... జె.ఈశ్వరీబాయి జయంతి**



ఆమె బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడలలో నడిచిన ధీరవనిత. రాజకీయాలలో నైతిక విలువల కోసం ఉద్యమించిన నిజాయితీ పరురాలు. ఉత్తమ శాసన సభ్యురాలు, నిరాడంబ రతకు, నిస్వార్థ సేవకు ప్రతిరూపం. దేశభక్తి, ప్రజాసేవ, మహిళా భ్యుదయం ఆమె దృక్పథం. లంచగొండి అధికారులకు సింహస్వప్నం. భారతీయ రిపబ్లికన్ పార్టీ నాయకురాలిగా, అంబేద్కరు వాదిగా, దళిత సంక్షేమకర్తగా. సమాజ సేవకురాలిగా సుపరి చితులు. ఆమే జెట్టి ఈశ్వరీబాయి. ఆమె పోరాట పటిమ చరిత్రలో అద్వితీయం, అనితర సాధ్యం. పూర్వపు హైదరాబాద్ సంస్థానంలో సామాజిక సేవా రంగంలో గణనీయ మైన కృషి సలిపిన వారిలో ఒకరు జెట్టి ఈశ్వరీబాయి. తరతరాల నుంచి సమాజంలో పీడనకు గురి అవుతూ, బానిసత్వంలో మగ్గుతూ అణగారిన ప్రజలకు విముక్తి కలిగించడానికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయం. ఈశ్వరీబాయి తన బాల్యం నుంచి స్త్రీ, పురుషుల మధ్య కులాలు, మతాల మధ్య ఈ అంతరాల గురించి ఆలోచించేది, మదన పడేది. ఉద్యమించకుండా, పోరాడ కుండా, ఆత్మగౌరవంతో ప్రజలకు ఏదీ దక్కదని అర్థం చేసుకుని ప్రజలను అందుకు సన్నద్ధం చేసేది. చిన్న, సన్నకారు రైతుల సమస్యలు, రైతు కూలీల కనీస వేతనాలు, ఎస్సీ, ఎస్టీలకు బంజరు భూమితోపాటు ఇండ్ల స్థలాల కేటాయింపు, చేనేత, బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆర్‌పీఐ నాయకత్వంలో ఆమె అనేక ఉద్యమాలు నిర్వహించారు. ఈశ్వరీబాయి 1918, డిసెంబరు 1 వ తేదీన సికింద్రాబాదు లోని చిలకలగూడలో ఒక సామాన్య దళిత కుటుంబంలో జన్మించారు. తల్లి రాములమ్మ, తండ్రి బల్లెపు బలరామస్వామి. ప్రాథమిక విద్య ఎస్.పి.జి. మిషన్ పాఠశాలలో, అనంతరం కీస్ హైస్కూలులో ఉన్నతవిద్య చదువుకున్నారు. ఆమె వివాహం 13వ ఏటనే పూణేలోని ఒక సంపన్న కుటుం బానికి చెందిన దంత వైద్యుడు జెట్టి లక్ష్మీనారాయణతో జరిగింది. ఆమెకు ఒక కూతురు పుట్టిన అనంతరం భర్త చనిపోగా, ఈశ్వరీబాయి కూతుర్ని తీసుకొని హైదరాబాదులోని పుట్టింటికి తిరిగి వచ్చారు. తన కాళ్ళపై తాను నిలబడి, సాంఘిక అభ్యుదయానికి కృషి చేశారు. చిలకలగూడా లోని మురికివాడలకి వెళ్లి వయో జనులకు చదువు చెప్తానని ఈశ్వరీబాయి అక్కడ ఓ బోర్డు పెట్టి, ఓ వరండాలో అందరినీ జమచేసి చదువు చెప్పేవారు. భర్త చనిపోయి పుట్టింట్లో ఉన్నా ఈశ్వరీబాయి ఎవరిమీదా ఆధార పడకుండా స్వతంత్రంగా జీవించారు. మెట్రిక్ పాసై పరోప కారిణి అనే ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా వృత్తి జీవితం ప్రారంభించారు..హైదరాబాదు ప్రజలతో కలిసి పనిచేయడానికి బహుభాషా పరిజ్ఞానాన్ని ఆమె సద్వినియోగ పరుచుకున్నారు. ఎవరు ఏ భాషలో మాట్లాడితే ఆ భాషలోనే సమాధాన మిచ్చేవారు. అలా అందరికీ ఆత్మీయు లయ్యారు. ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం చేస్తూనే, సాంఘిక సేవలో పాల్గొన్నారు. ఈశ్వరీబాయి రెడ్‌క్రాస్ సొసైటీ జీవిత కాలపు సభ్యురాలుగా, చాలా కార్య క్రమాల్లో పని చేశారు. 1951లో హైదరాబాదు - సికింద్రా బాదు నగర పురపాలక సంఘానికి ప్రజాస్వామ్య రీతిలో తొలిసారిగా ఎన్నికలు జరగగా. ఆమె చిలకల గూడ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి, విజయం సాధించారు. కౌన్సిలరుగా మురికివాడల్లో మంచినీటి సౌకర్యం, వీధి దీపాల ఏర్పాట్లు, మరుగుదొడ్ల నిర్మాణం ఇతర ఎన్నో కార్యక్రమాలను చేపట్టారు. కార్మికులకు ఇళ్ల స్థలాలను ఇప్పించారు. మున్సిపల్ కౌన్సిలర్‌గా శక్తివంచన లేకుండా అహర్నిశలు శ్రమించారు. కౌన్సిల రుగా రెండు పర్యాయాలు పని చేశారు. వెనుకటి హైదరాబాద్ రాష్ట్రంలో షెడ్యూల్డు కులాల ప్రజల సంక్షేమానికి 1950లో షెడ్యూల్డు కులాల ఫెడరేషన్ అనే కొత్త కమిటీ ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఎ.పి. షెడ్యూల్డు కులాల ఫెడరేషన్ గా రూపొందింది. దీనికి ఈశ్వరీ బాయి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న నాగపూర్‌లో ఐదు లక్షల మంది అనునాయులతో బౌద్ధ దమ్మ దీక్ష స్వీకారం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె కీలక పాత్ర పోషించారు. తెలంగాణ ప్రజా సమితిలో ఆమె కీలక పాత్ర పోషించారు. దానికి ఉపాధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని గణాంకాలతో సహా వివరించి ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆమె ఉధృతం చేశారు. 1970లో తెలంగాణ ప్రజాసమితికి 10 లోక్‌సభ స్థానాలను కట్టబెట్టిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ప్రజాసమితి నాయకులు పదవులకు ఆశపడి తెలంగాణ ఉద్యమానికి ద్రోహం చేశారు. ఆ సందర్భంలో ఈశ్వరీబాయి 'సంపూర్ణ తెలంగాణ ప్రజా సమితి'ని స్థాపించి తెలంగాణ వాదాన్ని, ఉద్యమాన్ని నిలబెట్టిన నిఖార్సైన తెలంగాణ వాది ఈశ్వరీబాయి.సాంఘిక దురాచారాలైన జోగిని వ్యవస్థకు, రెండు గ్లాసుల పద్ధతికి వ్యతిరేకంగా బొజ్జా తారకం, సౌద కాంతయ్యలతో కలిసి ఆమె అలుపెరుగని పోరాటం చేశారు. ఈశ్వరీబాయి కొంతకాలం మహిళా, శిశు సంక్షేమ బోర్డుకు అధ్యక్షురాలిగా ఉన్నారు. 1952 నుండి 1990 వరకు నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజాసేవా రంగంలో పనిచేస్తూ దళిత ప్రజలు, వెనుకపడిన, బలహీన, బడుగువర్గాల, మహిళల అభ్యు దయానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి వాటిని అమలు జరిపారు. ఈశ్వరీబాయి జ్ఞాపకార్థం ట్రస్టు, నర్సింగ్ కాలేజి నిర్వహించబడుతున్నాయి. ఈశ్వరీబాయి ఏకైక పుత్రిక జె. గీతారెడ్డి. ఆమెను వైద్య విద్యలో పట్టభద్రురాలను చేసి, విదేశాలలో ఉన్నత చదువులు చదివించి డాక్టర్ని చేశారు. తన వలెనే తన కూతురు కూడా సమాజసేవలో పాల్గొనాలని ఆమె అభిలషించారు. గీతారెడ్డి రాష్ట్ర మంత్రిణిగా పనిచేశారు. ఈశ్వరీబాయి క్యాన్సర్ వ్యాధికి గురై 1991, ఫిబ్రవరి 24 వ తేదీన హైదరాబాదులో మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

## కృషి, అంకితభావం
# విజయానికి కీలకం : రఘునాథ్ రెడ్డి



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** కృషి, అంకితభావం విజయానికి కీలకమని, కానీ ఆ కలను వాస్తవంగా మార్చడానికి నిరంతరం కృషి చేయడం అవసరమని సెయింట్ ఆన్స్ వార్షికోత్సవంలో మంజుల రఘునాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం మదీనగూడలోని సెయింట్ ఆన్స్ స్కూల్ లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మంజుల రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఏకాగ్రత, కృషి ఉన్న పిల్లలు ఖచ్చితంగా విజయాన్ని చూస్తారని అన్నారు. కేవలం ప్రతిభ సరిపోదని, దానికి నిలకడైన దృష్టి, నిరంతర ప్రయత్నం జత చేయాలని నొక్కి చెప్పారు. నిరంతర కృషి తమ కలలను సాధించడానికి, సవాళ్లను అధిగమించడానికి అత్యంత నమ్మకమైన మార్గమని అన్నారు. ఈ వేడుకల్లో విద్యార్థులు నృత్యాలు, నాటకాలు, సంగీత ప్రదర్శనలతో సహా అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. అనంతరం ప్రిన్సిపాల్ గత విద్యా సంవత్సరంలో పాఠశాల సాధించిన విజయాలను హైలైట్ చేస్తూ వార్షిక నివేదికను సమర్పించారు. తదనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

నినాదం
సోమవారం, తెలంగాణ
01 డిసెంబర్ 2025
ninadam.in

# పచ్చని కాపురంలో పార్టీల చిచ్చు..

**పోటీ అభ్యర్థులపై అధికార, విపక్ష పార్టీల ఒత్తిళ్లు**

**గెలుపొందే అభ్యర్థుల అదృశ్యాలపై అనుమానాలు**

**మంగమ్మది అదృశ్యమా..!? అజ్ఞాతమా...!?**

**పోలీస్ గాలింపులు ఎంతవరకు ఫలించేను..!?**




**ఇల్లందు, నవంబర్ 30 (నినాదం):** పంచాయతీ ఎన్నికలు ఏమోగానీ పచ్చని కాపురంలో చిచ్చులు మొదలయ్యేలా ఉన్నాయి. ఆయా పంచాయతీల్లో పోటీ చేసే అభ్యర్థుల గెలుపోటములను అంచనాలు వేసుకుంటున్న అధికార, విపక్ష పార్టీలు సదరు పోటీదారులకు ఆర్థిక పరమైన ఆశలు, అధికారిక ఆడంబరాలు, ప్రాంతీయ సెంటిమెంట్లతో తీవ్ర ఒత్తిళ్లకు గురి చేస్తున్నట్లు తెలుస్తుంది. ఎలాగైనా గెలుపే లక్ష్యంగా పెట్టుకున్న అధికార విపక్ష పార్టీలు అవసరమైతే గెలుపొందే అభ్యర్థులను అజ్ఞాతంలోకి వెళ్లే విధంగా సన్నిహితులతో ఒత్తిళ్లు తీసుకొస్తున్నట్లు తెలుస్తుంది. ఇందుకు ఉదాహరణ సుభాష్ నగర్ పంచాయతీ మాజీ సర్పంచ్ వల్లాల మంగమ్మ అదృశ్యం వెనక అనేక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నట్లు తెలుస్తోంది.

**అజ్ఞాతమా..!? అదృశ్యమా..!?**

సుభాష్ నగర్ మాజీ సర్పంచ్ అజ్ఞాతంలోకి వెళ్ళినట్టు ఉందనీ అదృశ్యం కాలేదని విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. కొందరు మాజీ సర్పంచులు నాయకులు ఆమెపై తీవ్ర ఒత్తిళ్లకు గురిచేసి గెలుపొందే పార్టీ సహకారంతో పోటీ చేయాలనే ఒత్తిడి చేస్తున్నట్లు, ఈ క్రమంలోనే ఎటు తేల్చుకోలేక అజ్ఞాతంలోకి వెళ్ళినట్లు తెలుస్తుంది. మరోవైపు వారి కుటుంబం గతంలో ఏ పార్టీలో అయితే ఉన్నామో ఆ పార్టీ నుండి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎవరు అధికారిక ఒత్తుళ్లకు సహకరించేది లేదని, తలంచేది లేదని తేల్చి చెప్తున్నారు. ఈ క్రమంలో కుటుంబాల మధ్య చిచ్చురేగుతుందని తెలుస్తుంది. ఒకే కుటుంబంలో రెండు పార్టీల వ్యక్తులు సానుభూతిపరులు ఉండడంతో అన్నదమ్ములు భార్యాభర్తలు తల్లి కొడుకులు ఇలా ప్రతి ఒక్క బంధంలో పార్టీ చిచ్చు మొదలైంది. దీంతో వారి బలాబలాలను నిరూపించుకునేందుకు కొందరు అజ్ఞాతంలోకి కొందరు ఆయా పార్టీల వ్యక్తుల ఆధీనంలోకి వెళ్ళిపోతున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుత తరుణంలో లక్షల్లో వెచ్చించి పోటీ చేసేందుకు సిద్ధంగా లేని కొందరు ఏ పార్టీ గెలుస్తుందో ఆ పార్టీ ఒత్తిళ్లకు ప్రలోభాలకు గురై వారి వెంట నడిచేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

**పోలీస్ గాలింపులు ఫలించేనా..!?**

మాజీ సర్పంచ్ వల్లాల మంగమ్మ అదృశ్యంపై పోలీసులు తీవ్రస్థాయిలో గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిసింది సర్పంచ్ కుటుంబ సభ్యులు స్నేహితులు సన్నిహితులు ఆప్తులకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నట్లు వారి వద్దకు ఏమైనా వెళ్లిందా అనే కోణంలో వెతుకులాట మొదలుపెట్టారు. ఎన్నికల సమయంలో నేరుగా సర్పంచ్ స్థానానికి పోటీ చేసే అభ్యర్థులు అదృశ్య%శీ% ,అజ్ఞాతం వెళ్లడం పోలీసుల తలనొప్పిగా మారింది. ఇదిలా ఉంటే మూడు రోజులైనా మంగమ్మ ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠినచర్యలు



**పాలేరు, నవంబర్ 30(నినాదం):** నేలకొండపల్లి: సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని నేలకొండపల్లి ఎస్ఐ సంతోష్ హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై కేసులు నమోదు,చేస్తామన్నారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు,తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు,వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నటలు చెప్పారు.వాట్సాప్, ఫేస్‌బుక్,ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు.

## మానవత్వానికి మరో పేరు గుత్తా



**ఖమ్మం, నవంబర్30(నినాదం):** గత ఎనిమిది సంవత్సరాలుగా రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో కుల, మత,రాజకీయాలకు అతీతంగాఎవరైనా నిరుపేదలు మరణిస్తే వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యంతో పాటు అనేక ...సేవ కార్యక్రమాలు... చేస్తున్న ఖమ్మం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి, చిమ్మపూడి గ్రామ మాజీ ఉపసర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు ఈ మధ్యనే స్వర్గస్తులైన కాంపాటి పుష్పమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డు నెంబర్లు గుండ్ల ముత్తయ్య, కాలింగి వీరబాబు,. మద్దుల. నాగేశ్వరావు,గ్రామ పెద్దలు ఎర్ర వెంకట్ రెడ్డి, దొంతు.సత్యనారాయణ, పుష్పమ్మ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది ఎప్పటినుంచో ఎంతోమందికి ఏదో విధంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న గుత్తా సేవలను చిమ్మపూడి గ్రామ ప్రజలు అభినందించడం జరిగింది.

## కవిత చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**బాల్కొండ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు**



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 30 (నినాదం) :** మచ్చలేని నాయకుడు మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తన అనుచ రులు ఇష్టానుసారంగా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని బాల్కొండ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ నాయకుడు ప్రశాంత్ రెడ్డిపై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, జాగృతి నాయ కులు ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడానికి వారు దుయ్యబట్టారు. ప్రశాంత్ రెడ్డి అవినీతిపై కవితకు ఇప్పుడు గుర్తొచ్చిందా అని వారు ప్రశ్నించారు. బంగారం దుకాణాలకు పోయి నగలు తీసికొని డబ్బు లు ఇవ్వకుండా పోతారని, చీరెల దుకాణాలకు పోయి పట్టుచీరలు పట్టుకపోతారని ప్రచారంలో ఉందని దాన్ని కె టాక్స్ అని లోక మంతా కోడై కూసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పార్టీలో ఉన్న సమయంలో కవిత ఇసుక డంపింగ్ యార్డుల్లో, కల్లు డిపోల్లో, వాటా తీసుకోలేదా అని ఎద్దేవా చేశారు. మీరు ఎంత ఫేమస్ అయ్యారు అంటే లిక్కర్ రాణి అని గూగుల్ లో సెర్చ్ చెస్తే మీ ఫోటోనే వస్తుంది అని జనాలు అంటున్నారన్నారు. నిజామాబాద్ నుంచి ఢిల్లీ వరకు లిక్కర్ రాణిగా పేరందిన ఆమె రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అగ్రనేతలకు తలొగ్గి టితలొగ్గి బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఇష్టం వచ్చిన విధంగా వ్యాఖ్యలు చేయడానికి తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు మండిపడ్డారు. ఇకపై తమ నేతలపై తెలంగాణ జాగృతి నేతలు కల్వకుంట్ల కవిత ఇష్టం వచ్చిన విధంగా వ్యాఖ్యలు చేస్తే సరైన బుద్ధి చెప్పి తీరుతామని వారు ఘాటుగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నకిలీ బంగారం కేసులో నలుగురు అరెస్ట్

**రూ.5లక్షల నగదు, 960 గ్రాముల నకిలీ బంగారం, రెండు సెల్‌ఫోన్ల స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన ఏసీపీ రాజావెంకట్ రెడ్డి**




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 30 (నినాదం) :** నగరంలోని ఐదోటౌన్ పరిధిలో నకిలీ బంగారం పేరుతో మోసం చేసి చోరీ చేసిన నలుగురిని అరెస్ట్ చేసినట్లు నిజామాబాద్ ఏసీపీ రాజావెంకట్ రెడ్డి తెలిపారు. నగరంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ వివరాలను వెల్లడించారు. ఐదో టౌన్ పరిధిలోని సీతారాం నగర్ కాలనీకి చెందిన మోరా అనిత ఈనెల 29న తన ఇంట్లో ఎవరో గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు వచ్చి బంగారం అమ్మే నెపం తో వచ్చి ఐదు లక్షల డబ్బు ను దొంగిలించారు అని ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిజామాబాద్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ అఫ్ పోలీస్ ఎల్.రాజా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు టీం లుగా ఏర్పడి నార్త్ రూరల్ సిఐ బి.శ్రీనివాస్, ఐదో టౌన్ ఎస్ఐ ఎం. గంగాధర్ , సిబ్బంది కేసును వివిధ కోణాలలో పరిశోధించారు. దర్యాప్తులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాకు చెందిన తురుక శివయ్య, తన్నీరు అంజమ్మ, తన్నీరు అంకమ్మ, తన్నీరు గంగారాజు ముఠాగా ఏర్పడ్డారు. నకిలీ బంగారాన్ని తీసుకుని వచ్చి నగరంలోని శివాజీ నగర్ కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకున్నారు. నకిలీ బంగారం అమ్మే క్రమంలో సీతారాం నగర్ కు చెందిన మోరా అనిత ను పాల కేంద్రం వద్ద పాలు కొనుగోలు చేస్తూ పలుమార్లు సంప్రదించారు. తమ వద్ద 350గ్రాముల బంగారం బిస్కెట్ ఉందని, అది బయట అమ్మితే రూ.30లక్షల వరకు వస్తుందని నమ్మించారు. కానీ మీకు రూ.10లక్షలకే ఇస్తామని అన్నారు. దానికి అనిత సమ్మతించి తమ వద్ద రూ.5లక్షలు మాత్రమే ఉన్నాయని తెలిపింది. అందుకు సరేనని అంగీకరించి రూ.5లక్షలు తీసుకుని నకిలీ బంగారం బిస్కెట్ ఇచ్చి అక్కడి నుంచి జారుకున్నారు. తర్వాత ఫిర్యాదుకి అనుమానం వచ్చి బంగారాన్ని పరీక్షించుకోగా అది నకిలీ అని తేలడంతో పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అన్ని కోణాలలో విచారించగా నిందితులు డిచ్ పల్లి రైల్వే స్టేషన్ వద్ద ఉన్నారనే పక్కా సమాచారంతో వెళ్లి తనిఖీ చేయగా అక్కడ పోలీసు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.5లక్షల నగదు, 960గ్రాముల నకిలీ బంగారం, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. నిందితులను పట్టుకున్న పోలీసు సిబ్బందిని నిజామాబాద్ ఏసీపీ ఎల్.రాజా వెంకట్ రెడ్డి అభినందించారు.

## నేటి నుంచి ఎంవి.సుబ్బారావు మెమోరియల్ అర్బన్ అంతర్ పాఠశాల క్రీడోత్సవాలు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 30 (నినాదం) :** దివంగత మాజీ జాతీయ స్థాయి క్రీడాకారుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు ఏం.వి. సుబ్బారావు స్మారక నిజామాబాద్ అర్బన్ అంతర్ పాఠశాల క్రీడోత్సవాలు సోమవారం స్థానిక డీఎస్ ఏ మైదానంలో నిజామాబాద్ ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు అధ్యక్షులు అజ్మాత్ ఖాన్ తెలిపారు. ఈ పోటీలు డిసెంబర్ 1 నుంచి 4 వరకు స్థానిక కలెక్టరేట్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలో నగరంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్బాల్, హ్యాండ్ బాల్, అథ్లెటిక్స్, విభాగాలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పవన్ కుమార్, డీఈఓ అశోక్ కుమార్ తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు.

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి**




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 30 (నినాదం) :** నిజామాబాద్ రూరల్ మండలం ఎల్లమ్మ కుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బీజేపీ కీలక నాయకులు సహా 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిలో చేరారు. నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, నాయకులు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు. ఎస్టిలకు అన్ని సౌకర్యాలు, రిజర్వేషన్లు కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత రేషన్ కార్డు, ఉచిత సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతు బీమా, రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలే కాంగ్రెస్ బలోపేతానికి కారణమని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు కమిషన్ల రాజకీయాలు చేసి ప్రజలకు న్యాయం చేయలేదని విమర్శించిన ఎమ్మెల్యే, రాబోయే ఎల్లమ్మ కుంట సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీపీ యాదగిరి నేతృత్వంలో మాజీ ఉప సర్పంచ్ రమేష్ నాయక్, నందియా, బలిగం లక్ష్మణ్, లింగం, శ్రీను, మోహన్ రెడ్డి, వసంతరావు తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మోహన్, డాన్ శీను, రవీందర్ దేవిదాస్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## నా గెలుపులో బీమా ఏజెంట్ల కృషి మరువను..





**అందరి సహకారంతో మంత్రిగా మీ మధ్య ఉన్నా..**

**ఆ నాడు మాట ఇచ్చినట్టుగానే..**

**సొంత భవనానికి స్థలం కేటాయింపు...**

**రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఎల్.ఐ.ఏ.ఎఫ్.ఐ ఉమ్మడి జిల్లా సమావేశం**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్30(నినాదం):** నా గెలుపులో బీమా ఏజెంట్ల కృషి మరువబోనని, అందరి సహకారంతోనే మంత్రిగా మీ మధ్య ఉన్నానని, ఆ నాడు మాట ఇచ్చినట్టుగానే మీరు అడగకున్నా గుర్తు ఒఎట్టుకోని మరీ సొంత భవనానికి స్థలం కేటాయించానని, త్వరలోనే కలెక్టర్ ను కలిసి వివరాలు అందజేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎల్.ఐ.సి ఏజెంట్స్ అసోసియేషన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 7వ మహాసభ ఆదివారం ఖమ్మంలోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ మహాసభకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ జీవిత బీమా ఏజెంట్ల అందరి సహకారంతో మంత్రిగా ఇక్కడ ఉన్నానని తెలిపారు. సమాజంలో ఏజెంట్ల పాత్ర ఎంతో ముఖ్యమైనదని, మధ్య తరగతి కుటుంబాల కలలను సాకారం చేసుకోవటానికి ఎల్.ఐ.సి ఒక ముఖ్య పాత్ర పోషిస్తోందన్నారు. ఎన్నికల సమయంలో మాట ఇచ్చినట్టుగానే అసోసియేషన్ కి సొంత భవనం నిర్మాణానికి 500గజాల స్థలం కేటాయించానని, కలెక్టర్ ను కలిసి ఆ స్థలం వివరాలు తెలుసుకోవాలని తెలిపారు. అనంతరం ఏజెంట్లు మాట్లాడుతూ.. గెలవడం కోసం అనేక వాగ్దానాలు చేసి గెలిచాక పట్టించుకోని నాయకులు ఉండే రోజుల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి మేము అడగకున్నా గుర్తుపెట్టుకొని మరీ అసోసియేషన్ భవన నిర్మాణానికి సొంత స్థలం కేటాయించడం మంత్రి తుమ్మల నిబద్ధతకు నిదర్శమని కొనియాడారు. ఇలాంటి మంత్రి జిల్లాకు ఉండడం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఐ.ఏ.ఎఫ్.ఐ ఖమ్మం ప్రెసిడెంట్ రోజా రాజశేఖర్, నాయకులు పి.రమేష్ బాబు, రామారావు, వెంకటరెడ్డి, సుబాణి, హరి, ఏజెంట్స్ దారా రమేష్(ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు), పి.సత్యనారాయణ, మాదా శ్రీనివాస్, రెహమాన్, ముడుతలపల్లి శ్రీనివాస్, వేణు, గంజి రాంబాబు, వి.నాగాచారి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త ఆత్మహత్యాయత్నం



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 29 (నినాదం) :** 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని గడ్డు కాలంలో కూడా పార్టీ గీత దాటకుండా పనిచేసిన సీనియర్ కార్యకర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ మండలం శ్రీపురం గ్రామానికి చెందిన బంగారయ్య 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ పార్టీకి గడ్డు కాలంలో కూడా పార్టీ గీత దాటకుండా పనిచేశాడు ముగ్గురు సంతానం ఉండడంతో ఏ పదవి ఆశించకుండా పార్టీ కార్యక్రమాల్లో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చురుకుగా పాల్గొనేవాడని ముగ్గురు సంతానం నిబంధన సడలించడం శ్రీపురం గ్రామంలో జనరల్ మహిళా కావడంతో ఎప్పటినుండో సర్పంచ్‌కు పోటీ చేద్దామనుకున్న తన కల ఈ విధంగా నెరవేరనుందని భావించిన బంగారయ్య తన ప్రయత్నం ముమ్మరం చేసుకున్నాడని ఎంతోకాలంగా పార్టీకి కష్టపడి పని చేసిన బీసీ బిడ్డనైన నాకు న్యాయం జరుగుతుందని భావించాడని కాంగ్రెస్ పార్టీలో మరో వ్యక్తి కూడా తన ప్రయత్నం తాను చేసుకుంటుండడంతో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే వద్ద తన అభిప్రాయం చెప్పాడని ఆ తర్వాత సర్పంచ్ పదవికి పోటీ పడుతున్న మరో వ్యక్తిని పిలిపించి మాట్లాడతానని ఎమ్మెల్యే చెప్పడంతో క్యాంప్ ఆఫీస్ లోనే రెండు గంటలు వేచి ఉన్న ఆ వ్యక్తి రాకపోవడంతో అతనికి ఎమ్మెల్యే ఎమ్మెల్సీ బంధువులు కావడంతో కావాలనే ఇలా చేస్తున్నారేమోనని తీవ్ర మనస్థాపానికి గురై అక్కడే పురుగుల మందు తాగిఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అక్కడే ఉండి గమనించిన కార్యకర్తలు వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారు చికిత్స అందిస్తున్న డాక్టర్లు 24 గంటలు అబ్జర్వేషన్ లో ఉండాలని ప్రస్తుతానికి ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు.

## సాంబశివరావు సేవలు మరువలేనివి

**నివాళులర్పించిన మేకల మల్లిబాబు యాదవ్**



**ఖమ్మం, నవంబర్30(నినాదం):** మాజీ మంత్రి దివంగత నేత రాం రెడ్డి వెంకటరెడ్డి ప్రధాన శిష్యుడు, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ యువజన అధ్యక్షులు, ప్రముఖ పత్రిక విలేఖరి ముక్తి సాంబశివరావు ఇటీవల హార్ట్ ఎటాక్ తో మృతి చెందారు. ఆదివారం జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లి బాబు యాదవ్ పాల్గొని సాంబశివరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అనంతరం మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ సాంబశివరావు గారి మరణం వ్యక్తిగతంగా నాకు తీరని లోటని, పీసా లాంటి చట్టాలపై ఎంతో అవగాహన కలిగిన వ్యక్తి అని, వారు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని, వివిధ పత్రికలలో విలేకరిగా పని చేస్తూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన వ్యక్తి అని, అలాంటి వ్యక్తి లేకపోవడం, గుండె వ్యాధితో మరణించడం చాలా దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో హార్ట్ ఎటాక్ తో చిన్న పెద్ద తేడా లేకుండా అనేకమంది మరణిస్తున్నారని, ముఖ్యంగా యువకులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, సాధ్యమైనంతవరకు ఇంటి ఆహారాన్ని స్వీకరించాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వలన ఇలాంటి అకస్మాత్తు మరణాలకు దూరంగా ఉండవచ్చు అని వైద్యులు సూచిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీఎంపీటీసీ జగన్నాథ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, తోటకూరి శివయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, గుజ్జర్లపూడి రాంబాబు దమ్మాలపాటి సత్యం, రాందాసు సుమన్ సీతారాములు బావ్ సింగ్, బాదావత్ నాగరాజు, సరిరాం తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ వ్యవస్థలో డీలర్లపాత్ర కీలకం

**రేషన్‌డీలర్ల ఆత్మీయ సమ్మేళనంలో డిటీ వెంకటేశ్వర్లు**



**ఖమ్మం, నవంబర్ 30:(నినాదం):** ప్రజాపంపిణీలో రేషన్ డీలర్ల పాత్ర కీలకమైనదని ఖమ్మం అర్బన్ డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఖమ్మం నగరానికి చెందిన రేషన్ డీలర్ల సంక్షేమ, అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని గోపాలపురం మామిడి తోటలో రేషన్ డీలర్ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. దీనికి డీటీ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. నగర పరిధిలోని రేషన్ డీలర్లు అంతా తమ కుటుంబ సభ్యులతో కలిసి సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో రేషన్ డీలర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా డీటీ పేర్కొన్నారు. ఏడాదిలో ఓ రోజు ఇలా సంతోషంగా సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నగరానికి చెందిన రేషన్ డీలర్లు అంతా తమ కుటుంబ సభ్యులతో కలిసి ఒకరోజు వనంలో సందడిగా గడిపారు. మహిళలకు పలు రకాల ఆటలపోటీలను నిర్వహించారు. పలువురు చిన్నారులు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కొందరు రేషన్ డీలర్లు డ్యాన్స్ చేసి టాలెంట్ను చూపారు. ఈ సందర్భంగా డీలరందరికీ మొమెంటోలతో సత్కరించారు. సంఘం నగర అధ్యక్షుడు వాకదాని శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి యర్రంశెట్టి ఉమారాణి, సయ్యద్ రఫీ, గోళ్లమురళీ, షేక్ బిక్కన్, రత్నాకరం సాయికుమార్, ఉదారి రాధాకృష్ణ, మహేశ్, శేఖరబాబు, జీ భద్రయ్య, సుధాకర్రావు, లక్ష్మయ్య, ఖాజామియా, జానీమియా, ఖాసీం, మహిళా డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవ సర్పంచ్‌ను సన్మానించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 30 (నినాదం):** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన బంగారయ్య, వార్డు సభ్యులు గుంటి లక్ష్మయ్య, గుంటి అయోధ్య రాములు, వెంకటయ్య లను అదివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో సన్మానించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఐకమత్యంతో సర్పంచ్ గా ఎన్నికై పార్టీ ప్రతిష్ఠ పెంచారని, రాబోవు కాలంలో గ్రామ అభివృద్ధికి తాను తోడ్పడుతానని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన సర్పంచు బంగారయ్య, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి మాజీ అధ్యక్షులు తిరుపతయ్య, మాజీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ సంచలన నిర్ణయం..

## మళ్లీ ఐవీఆర్ఎస్ సర్వే

**అమరావతి, (నినాదం) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ఆయా పార్టీలు బలోపేతం దృష్టి సారించాయి. ఈ మేరకు కింద స్థాయి నుంచి పార్టీ పరిస్థితులపై పరిశీలన చేస్తున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఒక అడుగు ముందుకేసి ఇప్పటికే నియోజకవర్గాలవారీగా పార్టీ పరిస్థితి, నాయకుల పనితీరుపై పరిశీలన చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు.

**అదే బాటలో టీడీపీ**

ఇటు తెలుగుదేశం పార్టీ కూడా అదే బాటలోకి దిగింది. గ్రామ, మండల, పట్టణాల్లో పార్టీ పరిస్థితిపై ఆ పార్టీ అధిష్టానం దృష్టి పెట్టింది. నాయకుల పని తీరుపై పర్యవేక్షణ మొదలుపెట్టింది. ప్రజల్లోకి వెళ్లాలని లేని పక్షంలో కఠిన నిర్ణయం తప్పదని ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మరోవైపు రాష్ట్ర, జిల్లా కమిటీలపైనా ఫోకస్ చేశారు. సామాజిక సమీకరణాల ఆధారంగా జాబితాను రెడీ చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గాల్లో నాయకుల పని తీరుపై ఐవీఆర్ఎస్ సర్వే చేపట్టారు.

**కమిటీల ప్రకటనపై కసరత్తులు**

ఈ మేరకు పదవులు ఇచ్చేందుకు కసరత్తులు చేస్తోంది. ఈ ప్రక్రియను డిసెంబర్ 16 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర, జిల్లా కమిటీల జాబితాను ఈ నెల 17న మంత్రి నారా లోకేశ్ ప్రకటించనున్నారు. పోలవరం, శింగనమల, జీడీ నెల్లూరు నియోజకవర్గాల్లో రెండేసి మండలాల్లో పార్టీ కమిటీలపై అభ్యంతరాలు వచ్చినట్లు తేలింది. ఇక అత్యంతరాలున్న చోట్ల మరోసారి ఐవీఆర్ సర్వే చేపట్టాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. సోమవారం నుంచి పార్టీ నాయకులకు మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో శిక్షణా తరగతులు ప్రారంభించనున్నారు. సోమ, మంగళవారాల్లో 100 మండలాల అధ్యక్షులకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశారు. పార్టీ బలోపేతంపై సీనియర్ నేతల అభిప్రాయాన్ని కూడా తీసుకుంటున్నారు. శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్ పాల్గొననున్నారు.

## డిసెంబర్ 4న తిరుమలలో సహస్ర దీపాలంకరణ సేవ

### పౌర్ణమి గరుడసేవ రద్దు



**తిరుమల, (నినాదం) :** తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 4న సాలకట్ల కార్తిక పర్వదీపోత్సవం సందర్భంగా సహస్ర దీపాలంకరణ సేవ , పౌర్ణమి గరుడసేవ రద్దు చేసినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. 4న కార్తిక పౌర్ణమి నాడు శ్రీవారికి సాయంకాల కైంకర్యాలు, నివేదనలు పూర్తయిన తరువాత దీపోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు . సాయంత్రం దీపాలను నేతి వత్తులతో వెలిగించి ఛత్రచామర, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా విమాన ప్రదక్షిణం చేస్తూ ఆనంద నిలయంలో శ్రీవారికి హారతి ఇస్తామన్నారు. అనంతరం గర్భాలయంలో అఖండం, కులశేఖర పడి, రాములవారి మేడ, ద్వార పాలకులు, గరుడాళ్వారు, వరదరాజస్వామి సన్నిధి, వకుళమాత, బంగారుబావి, కల్యాణ మండపం వద్ద దీపాల ఏర్పాటు ఉంటుందన్నారు. అదేవిధంగా సభ అర, తాళ్లపాక అర, భాష్యకారుల సన్నిధి, యోగ నరసింహస్వామి, విష్వక్సేనులు, చందనం అర, పరిమళం అర, వెండి వాకిలి, ధ్వజస్తంభం, బలి పీఠం వద్ద దీపాలను అర్చకులు వెలిగిస్తారన్నారు. క్షేత్ర పాలకుల సన్నిధి, తిరుమలరాయ మండపం, పూలబావి, రంగనాయక మండపం, మహాద్వారం, బేడి ఆంజనేయస్వామి, శ్రీవరాహస్వామి ఆలయం, స్వామి పుష్కరిణి వద్ద కూడా దీపాల ఏర్పాటు ఉంటుందన్నారు.

## కృష్ణా జలాల పంపిణీపై చర్చించాలి

### ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు



**అమరావతి, (నినాదం) :** కృష్ణా జలాల పంపిణీల్లో గందరగోళం కారణంగా ఏపీ నష్టపోతోందని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఆదివారం ఉదయం అఖిలపక్ష సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కృష్ణా జలాల పంపిణీపై రేపటి నుంచి జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో చర్చించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. అలాగే.. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను స్వాగతిస్తున్నామని తెలిపారు. ఏపీలోనూ SIR ప్రక్రియ నిర్వహించాలని కోరారు. కాగా.. సుమారు రెండున్నర గంటలపాటు జరిగిన అఖిలపక్ష సమావేశంలో .. శీతాకాల పార్లమెంట్ సమావేశాలకు సహకరించాలని కేంద్రమంత్రులు విపక్షాలను కోరారు. పార్లమెంటులో చర్చించనున్న కీలక బిల్లులకు సంబంధించిన పత్రాలను వారికి అందించారు. డిసెంబర్ 1 నుంచి 19 వరకూ జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో 14 కీలక బిల్లులపై చర్చ జరగనుంది. అణుశక్తి బిల్లు, జాతీయ భద్రత, హెల్త్, ఇన్సూరెన్స్ బిల్లులపై కేంద్రం చర్చించనుండగా.. ఓట్ చోరీ, ఢిల్లీ పేలుళ్ల అంశాలపై సమావేశాల్లో చర్చించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

## ఐబొమ్మ రవి, హిడ్మాలపై సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు




**అమరావతి, (నినాదం) :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఐ బొమ్మ రవిపై సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఆయన తిరుపతిలో మీడియాతో మాట్లాడారు. ఐబొమ్మలో నేను సినిమాలు ఫ్రీగా చూశానని హాట్ కామెంట్స్ చేశారు. ఆరేడు వందలు పెట్టి సినిమాలు ఎలా చూసేది అని చూశానని చెప్పుకొచ్చారు. ఒకరు మంచి చేస్తే మరొకరు చెడు చేస్తారు అని అన్నారు. అద్భుతమైన తెలివితేటలు ఉన్న రవి అలా మారడానికి కారణం ఈ వ్యవస్థలే అని అసంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవస్థలో లోపాలు సరి చేయకుండా ఉంటే ఇలాంటి రవిలే పుట్టుకు వస్తారని, ఒక హిడ్మాను చంపితే వెయ్యి మంది హిడ్మాలు పుడతారని సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక బొమ్మ రవిని చంపితేనో, జైల్లో వేస్తేనో మరో 100 మంది వస్తారని తెలిపారు. ఐ బొమ్మ రవి ని ఉరి వేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదని, సినిమా మాఫియాను ఉరి తీస్తే సమాజానికి ఉపయోగం ఉంటుందన్నారు. కోట్లు ఖర్చు పెట్టి టికెట్ ధరల కోసం ఆడుక్కుంటారని అన్నారు. సామాన్య ప్రజలను దోచుకోవడానికి ఈ ప్రభుత్వం సహాయం చేస్తుందా అని నిలదీశారు. కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వారిని ఐ-బొమ్మ రవి దెబ్బ కొట్టారని అన్నారు.

# టూరిస్టులకు బిగ్ షాక్..

- 6 బీచ్‌లు మూసివేత



**అమరావతి, (నినాదం) :** దిత్వా తుపాను ఏపీపై ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో పలు ప్రాంతాలకు అధికారులు బిగ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు కోస్తా తీరం వెంబడి సముద్రం అల్లకల్లోలంగా మారింది. అలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి. దీంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. కొద్ది రోజులు పలు బీచ్‌లు మూసి వేయాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 2 వరకు సముద్ర స్నానాలు తాత్కాలికంగా నిషేధిస్తున్నట్లు అధికారులు తెలిపారు. బాపట్ల జిల్లాకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. వాడరేవు, రామాపురం, కటారిపాలెం, పొట్టిసుబ్బయ్యపాలెం బీచ్‌ల వద్ద ఆంక్షలు విధించారు. చీరాల బీచ్‌లకు పర్యాటకులు రావొద్దని అధికారులు ప్రకటించారు. అటు మత్స్యకారులు సైతం వేటకు వెళ్లొద్దని సూచించారు. బీచ్‌ల వద్ద బందోబస్తును పెంచారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. దీంతో టూరిస్టులకు బిగ్ షాక్ తగిలింది. బీచ్‌లో సరదాగా గడుపుదామనుకున్న వారికి అధికారుల హెచ్చరికలు నిరాశను మిగిల్చాయి. చేసేదేమీ లేక వచ్చిన దారినే వెళ్లిపోతున్నారు.

# కొండచిలువతో వ్యక్తి హల్‌చల్...

- జనం దడ.. దడ



**అమరావతి, (నినాదం) :** సాధారణంగా పాము కనిపిస్తేనే ఆమడ దూరం పారిపోయే జనాన్ని ఓ వ్యక్తి హడలెత్తించారు. భారీ కొండచిలువను మెడలో వేసుకుని రోడ్డుపై అటూ, ఇటూ తిరిగారు. కొండచిలువంటే తనకు భయం లేదన్నట్టుగా పాటలు పాడుతూ రోడ్డుపై వెళ్తున్న వారిని భయభ్రాంతులకు గురి చేశారు. ఈ ఘటన ఏలూరు జిల్లా ద్వారకా తిరుమలలో జరిగింది. ఈ రోజు ఆదివారం కావడంతో ద్వారకా తిరుమల శివారు ప్రాంతంలోని చెరువు చేపలను విక్రయించాలని అనుకున్నారు. ఈ మేరకు చెరువులో వల వేసి చేపలు పట్టేందుకు ప్రయత్నం చేశారు. అయితే మత్స్యకారులు వేసిన వలకు భారీ కొండ చిలువ పడింది.

**మద్యంమత్తులో...**

అయితే పూటుగా మద్యం తాగిన లాజర్ అనే వ్యక్తి ఆ కొండచిలువను కర్రతో కొట్టి చంపేశారు. అనంతరం దానిని మెడలో వేసుకుని ద్వారకా తిరుమల వీధుల్లోకి వెళ్లారు. షాపులు ముందు తిరుగుతూ హల్ చల్ చేశారు. దీంతో కొండచిలువ చనిపోయిందని తెలిక చాలా మంది స్థానికులు హడలిపోయారు. ఆ వ్యక్తి చేసిన న్యూసెన్స్‌తో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. చిన్న పిల్లలు అయితే పెద్దగా కేకలు వేస్తూ గందరగోళానికి గురయ్యారు. పరిస్థితిని గమనించిన కొందరు యువకులు.. పాముతో హల్ చేసిన వ్యక్తిని అక్కడి నుంచి పంపించి వేశారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## పెంచలయ్య హత్య కేసును ఛేదించిన పోలీసులు

### నెల్లూరు లేడీ డాన్ అరెస్ట్



**అమరావతి, (నినాదం) :** సీపీఐ కార్యకర్త పెంచలయ్య హత్య కేసును పోలీసులు ఛేదించారు. నెల్లూరు లేడీ డాన్ కామాక్షిని అరెస్ట్ చేశారు. ఇక కేసు విచారణలో పోలీసులు సంచలన విషయాలు గుర్తించారు. గంజాయి రవాణా, చోరీలు, ఇతర నేరాలకు సంబంధించిన ముఠాకు లీడర్‌గా కామాక్షి ఉన్నారు. గంజాయికి వ్యతిరేకంగా ఉన్నారని పెంచలయ్యను కామాక్షి గ్యాంగ్ హత్య చేసినట్లు తేలింది. రెండు రోజుల క్రితం పెంచలయ్యను తొమ్మిది మంది కత్తులతో పొడిచి చంపారు. పోలీసులకి ఇన్ఫార్మర్‌గా పని చేస్తున్నారనే అనుమానంతో పెంచలయ్యను ముఠా సభ్యులతో కలిసి కామాక్షి హత్య చేయించారు. దీంతో పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. నెల్లూరు బోడిగానితోటలోని కామాక్షి నివాసంలో పోలీసులు సోదాలు చేసి 25 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆమెను విచారిస్తున్నారు. అనంతరం కోర్టులో ప్రవేశ పెట్టనున్నారు.

## తుపాను తీరందాటే ఛాన్స్ లేదు..

### 5 పోర్టుల్లో రెండో నంబర్ హెచ్చరికలు జారీ

**అమరావతి, (నినాదం) :** పుదుచ్చేరికి 110 కిలోమీటర్ల దూరంలో ఉన్న దిత్వా తుపాను తీరందాటే అవకాశం లేదని వాతావరణశాఖ తెలిపింది. తీరం దాటకుండానే తీవ్ర వాయుగుండంగా బలహీన పడుతుందని అంచనా వేసింది. దీని ప్రభావం ఏపీ జిల్లాలపై రేపటి నుంచి తీవ్రంగా ఉండనుందని, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో 20 సెంటీమీటర్లకు పైగా అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఆకస్మిక వరదలు రావొచ్చని తెలిపారు. అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో SDRF, NDRF బృందాలు ఆయా జిల్లాలకు తరలి వెళ్తున్నాయి. ఉత్తర కోస్తా, యానాంలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. కృష్ణపట్నం పోర్టులో 3వ నంబర్ ప్రమాద హెచ్చరిక, విశాఖపట్నం, మచిలీపట్నం, నిజాంపట్నం, గంగవరం, కాకినాడ పోర్టుల్లో రెండో నంబర్ ప్రమాద హెచ్చరికలను జారీ చేశారు. మరోవైపు ఏపీ విద్యుత్ శాఖ అప్రమత్తమయింది. తీరం వెంబడి భారీ ఈదురుగాలులు వీయనుండటంతో %ఔ్రాజ్రూణజా% సర్కిల్స్ పరిధిలో కృష్ణా, బాపట్ల, ఒంగోలు జిల్లాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసింది.

## అమరావతిలో ప్రపంచస్థాయి అండర్‌గ్రౌండ్ పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్..

### మంత్రి నారా లోకేష్



**అమరావతి, (నినాదం) :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అత్యాధునిక అండర్‌గ్రౌండ్ పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణం వేగంగా కొనసాగుతోందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అమరావతిని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం దశలవారీగా కీలక వసతుల నిర్మాణాన్ని చేపట్టిందని ఆయన పేర్కొన్నారు. అండర్‌గ్రౌండ్ పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుతో నగర భద్రతా ప్రమాణాలు మరింత మెరుగవుతాయని లోకేష్ వివరించారు. హైటెన్షన్ విద్యుత్ లైన్లను భూగర్భంలోకి మార్చడం వలన అవాంతరాలు తగ్గి, వ్యవస్థపై నమ్మకంతో పాటు నగర సౌందర్యం కూడా పెరుగుతుందని తెలిపారు. 'ప్రపంచ స్థాయి అండర్‌గ్రౌండ్ పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణం శరవేగంగా సాగుతోంది. ఇది అమరావతికి మరింత విశ్వసనీయత, భద్రత, అందాన్ని అందిస్తుంది. భవిష్యత్ తరాలకు నిలబడేలా రాజధానిని రూపుదిద్దుతున్నాం' అని లోకేష్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

## నేడు, రేపు అధికారులు మరింత అలర్ట్‌గా ఉండాలి

- హోంమంత్రి అనిత కీలక ఆదేశాలు



**అమరావతి, (నినాదం) :** ఈ రోజు, రేపు మరింత అలెర్ట్‌గా ఉండాలని అధికారులకు ఏపీ హోంమంత్రి అనిత అధికారులను ఆదేశించారు. దిత్వా తుపాను నేపథ్యంలో ఆదివారం సచివాలయంలో ఆర్టీజీఎస్ స్టేట్ సెంటర్ నుంచి హోంమంత్రి అనిత సమీక్ష చేపట్టారు. ఈ మేరకు నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో ఆర్టీజీఎస్ సెక్రటరీ కాటమనేని భాస్కర్, సీఈఓ ప్రఖర్ జైన్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రాణనష్టం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిదని అన్నారు. సహాయం కోసం కంట్రోల్ రూమ్ కు వచ్చే కాల్స్‌కు వెంటనే స్పందించాలని తెలిపారు. ప్రమాద స్పాట్ల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులను నియమించాలని ఆదేశించారు. జన జీవనానికి అడ్డంకులు కలిగించే విరిగిన కొమ్మలు, హోర్డింగ్స్ వంటివి వెంటనే తొలగించే ఏర్పాట్లు చేయాలని వెల్లడించారు. విద్యుత్ అంతరాయం కలిగితే వెంటనే పునరుద్ధరణ చేయాలని హోంమంత్రి అనిత ఆదేశించారు. అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని ఈ సందర్భంగా కలెక్టర్లు తెలిపారు. అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించడానికి ఏర్పాట్లు చేశామని కలెక్టర్లు మంత్రికి వివరించారు.

# నకిలీ మద్యం కేసు..

- చివరి రోజు కస్టడీలోకి

### జోగి రమేశ్ సోదరులు



**అమరావతి, (నినాదం) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన నకిలీ మద్యం కేసులో నిందితులైన మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేష్, ఆయన సోదరుడు రామును ఎక్సైజ్ అధికారులు చివరి రోజు కస్టడీకి తీసుకున్నారు. ఈ మేరకు విజయవాడ గురునానక్ కాలనీలోని ఎక్సైజ్ కార్యాలయానికి నిందితులను తరలించారు. నకిలీ మద్యం కేసులో జోగి సోదరులను ఎక్సైజ్ పోలీసులు ప్రశ్నించనున్నారు. సాయంత్రం వరకు విచారణ కొనసాగే అవకాశం ఉంది. చివరి రోజు కావడంతో ఎక్సైజ్ పోలీసులు మరింత లోతుగా విచారణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వీరిద్దరూ విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితులు జనార్ధన్‌రావు, జగన్మోహన్‌రావు సోదరులకు జోగి సోదరులు అండగా ఉండి సహాయసహకారాలు అందించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించిన ప్రాథమిక ఆధారాలను కూడా ఎక్సైజ్‌శాఖ అధికారులు సేకరించారు. ఈ క్రమంలోనే వారిద్దర్నీ ఇటీవల అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. కాగా, ఈ రోజుతో వీరి కస్టడీ ముగియనుంది. విచారణలో ఎక్సైజ్ పోలీసులు ఎలాంటి వివరాలు సేకరిస్తారు? అనేది ఆసక్తికరంగా మారింది.

# రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు

- శాసనమండలి ప్రతిపక్ష నేత

### బొత్స సత్యనారాయణ



**విశాఖ, (నినాదం) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేదని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారాయన. పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి విపత్తుల వలన రైతులు నష్టపోయారని, రైతుల్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఆదుకోలేదన్నారు బొత్స. 'రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు..గత ప్రభుత్వ పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. రైతుల సమస్యలు తీవ్రంగా ఉంటే కేంద్ర ప్రభుత్వంకు లేఖలు రాస్తారా.మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఎందుకు ఏర్పాటు చేయలేదు. క్వింటా రేటు రూ. 2300 నుంచి రూ. 1500 లకు పడిపోయింది.ప్రభుత్వ దృష్టి విశాఖ భూముల మీద ఉంది.ఎవరికి 99 పైసలకే భూములు కట్టబెట్టాలని చూస్తుంది. రియల్ ఎస్టేట్ సంస్థలకు భూములు ఇచ్చినప్పుడు ఎందుకు పారదర్శకత పాటించలేదు.కోట్లాది రూపాయల భూములను 99 పైసలకే ఎలా ఇస్తున్నారు.. విశాఖలో భూములను వేలం పెట్టి ఇవ్వాలి. భూములు పేరు చెప్పి దోపిడి చేస్తున్నారు. ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. వైఎస్ జగన్ పథకాలకు ప్రభుత్వ పెద్దలు పేర్లు మార్చి పబ్బం. గడుపుకుంటున్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ దోపిడీకి విశాఖ అడ్డాగా మారింది.గతంలో భూములు ఇచ్చిన రైతుల సమస్యలు తీరకుండానే అమరావతికి భూసేకరణ అంటున్నారు. చంద్రబాబు ఐదేళ్లలో ఎందుకు భూసేకరణ చేయలేకపోయారు. కేజీహెచ్ పై ప్రభుత్వానికి పర్యవేక్షణ లేదు. లులు ఒక పనికిమాలిన సంస్థ.అటువంటి సంస్థకు భూములు ఇచ్చారు.ఇనార్బిట్ మాల్ కు, లులు సంస్థకు పోలికలే లేదు' అని మండిపడ్డారు.

# బెల్టు షాపులు మూసేయండి

- ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర

### అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు



**తాడేపల్లి, (నినాదం) :** బెల్టు షాపులతో క్రైరేటు పెరిగిపోతుందని, వాటిని తక్షణమే మూసివేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యంతో కూటమి ప్రభుత్వం ఆటలాడుతోందని, బెల్టు షాపులతో ప్రమాదాలు జరిగి కుటుంబాలు చితికిపోతున్నాయన్నారు. ఈరోజు( ఆదివారం, నవంబర్ 30వ తేదీ) తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి దాసరి సువర్ణరాజు మాట్లాడుతూ.. ' అధికార పార్టీ నేతలు ఆర్థిక లబ్ధి కోసమే బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. వైఎస్ జగన్ పాలనలో బడుగు బలహీన వర్గాలను మద్యానికి దూరం చేశారు. ' రాష్ట్రంలో విచ్చలవిడిగా బెల్టు షాపులు పెరుగుతున్నాయి. పేద, మధ్య తరగతి కుటుంబాల జీవితాలను నాశనం చేస్తున్నారు. స్కూల్స్, ఆలయాల పక్కన కూడా బెల్టు షాపులు పెట్టినా ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. ప్రతి నెలా కనీసం 20% ఆదాయాన్ని మద్యానికే ఖర్చు చేస్తున్నారు. ఇళ్ల మధ్యలోనే బెల్టు షాపులను ఏర్పాటు చేశారు. వీటి వలన లక్షల కుటుంబాలు ఎఫెక్ట్ అవుతున్నాయి. 24 గంటలూ మద్యం విక్రయాలు జరుగుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోంది. పవన్ కళ్యాణ్ దీనిపై స్పందించాలి బడుగు, బలహీన వర్గాలను నాశనం చేస్తున్న మద్యం షాపులపై చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ ఆదాయానికి కూడా బెల్టు షాపులు గండి కొడుతున్నాయి. ఈ షాపులను అరికట్టకపోతే జాతీయ స్థాయిలో ఉద్యమం చేస్తాం. అధికారుల సపోర్ట్ తోనే బెల్టు షాపులు పెరుగుతున్నాయి. ఈ షాపుల ద్వారా కల్తీ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయన్న అనుమానం ఉంది. ఇప్పటికే రాష్ట్రంలో కల్తీ మద్యం విక్రయాలతో జనం ప్రాణాలు పోయాయి' అని పేర్కొన్నారు.

# చలాన్ల విధానం.. రాజ్యాంగ విరుద్ధం?

## ప్రాథమిక హక్కుల ఉల్లంఘన? – హైకోర్టు ప్రశ్న

ట్రాఫిక్ ఉల్లంఘనలకు జరిమానా విధించడం అనేది చట్టాన్ని అమలు చేయడం కిందికి వస్తుందా, లేక న్యాయ వ్యవస్థ అధికారాలను ఆక్రమించడం కిందికి వస్తుందా అనే సందిగ్ధతను తెలంగాణ హైకోర్టు ఇటీవల లేవనెత్తింది. ఒకవైపు నగరంలో ట్రాఫిక్ క్రమశిక్షణను పాటించడానికి, ప్రమాదాలను తగ్గించడానికి ఈ–చలాన్ల అమలు తప్పనిసరి అని ప్రభుత్వం వాదిస్తుండగా, మరోవైపు ఈ అమలు పద్ధతులే వాహనదారుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తున్నాయనే తీవ్ర ఆరోపణలు, న్యాయస్థానం దృష్టికి వచ్చాయి. ముఖ్యంగా, అధికారికంగా ఆమోదించబడని మొబైల్ ఫోన్లతో ఫోటోలు తీసి, వాటిని చట్టపరమైన సాక్ష్యంగా చూపడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్న ఇప్పుడు చట్టబద్ధతను సవాలు చేస్తోంది.

నిజానికి, శిక్షను లేదా జరిమానా మొత్తాన్ని నిర్ణయించే అధికారం క్షేత్ర స్థాయిలోని కానిస్టేబుళ్లు లేదా ఇన్‌స్పెక్టర్లకు కాదని, అది కేవలం జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌కు మాత్రమే ఉంటుందనే న్యాయపరమైన వాదన, పోలీసులు తమ అధికారిక పరిధిని దాటి వ్యవహరిస్తున్నారనే స్పష్టమైన సందేహాన్ని కల్పిస్తోంది. దీనికి మూలమైన జీవో నెం. 108 రాజ్యాంగ విరుద్ధం అనే ఆరోపణలు రావడంతో, చలాన్ల చెల్లింపు అనేది శిక్షా? లేక కేవలం రుసుమా? అనే విషయం పైనే గందరగోళం ఏర్పడింది. ఇదంతా ఒక ఎత్తైతే, ట్రాఫిక్ చలాన్లపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు భారీ రాయితీలు (డిస్కౌంట్లు) ప్రకటించడం, ప్రజల్లో చట్టం పట్ల భయాన్ని, గౌరవాన్ని బలహీనపరుస్తోందని, మరింత క్రమశిక్షణారాహిత్యాన్ని పెంచుతోందని హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం ఈ సమస్య యొక్క క్లిష్టతను, ప్రభుత్వ విధానాల లోని వైరుధ్యాన్ని స్పష్టం చేసింది.

### న్యాయవ్యవస్థ అధికారాల ఆక్రమణ.. జీవో 108 సవాలు

ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఈ–చలాన్లు విధించే విధానంపై వి.రాఘవేంద్ర చారి దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను న్యాయస్థానం విచారించింది. పిటిషనర్ లేవనెత్తిన ప్రధాన అంశం అధికారాల విభజన సిద్ధాంతానికి సంబంధించినదిగా ఉంది. చట్టం ప్రకారం, ఒక ఉల్లంఘనకు శిక్షను లేదా జరిమానా మొత్తాన్ని నిర్ణయించే అధికారం కేవలం జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌కు మాత్రమే ఉంటుంది. కానీ, క్షేత్రస్థాయిలోని ట్రాఫిక్ పోలీసులు – అంటే కార్యనిర్వాహక విభాగానికి చెందిన వారు – వినియోగించడం రాజ్యాంగ విరుద్ధం అని పిటిషనర్ వాదించారు. శిక్షను నిర్ణయించే ఈ అధికారాన్ని పోలీసులు వినియోగించడం అనేది న్యాయవ్యవస్థ అధికారాలను కార్యనిర్వాహక విభాగం (ఎగ్జిక్యూటివ్) ఆక్రమించడమే అవుతుందని ఆయన వాదించారు. ఈ సమస్యకు మూలమైన 2011 నాటి ప్రభుత్వ ఉత్తర్వు (జీవో) నెం. 108ని పిటిషనర్ సవాలు చేశారు. ఈ జీవో పోలీసులకు వాహనాలను ఆపి, కాంపౌండ్ జరిమానాలను అక్కడికక్కడే వసూలు చేయడానికి అధికారం ఇస్తుంది. అయితే ఈ జీవో రాజ్యాంగ విరుద్ధమని, పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తుందని పిటిషనర్ తరపు న్యాయవాది విజయ్ గోపాల్ వాదించారు.

### అనధికార ఫోటోలతో అన్యాయం

చలాన్ల అమలులో సాక్ష్యం విషయంలోనూ పెద్ద వివాదం నడుస్తోంది. పిటిషనర్ వాదన ప్రకారం, ట్రాఫిక్ పోలీసులు తమకు కేటాయించిన అధికారిక పరికరాలకు బదులుగా సొంత మొబైల్ ఫోన్లతో వాహనాల ఫోటోలు తీసి చలాన్లు జారీ చేస్తున్నారు. వ్యక్తిగత మొబైల్ ఫోన్లు లేదా ప్రభుత్వం ఆమోదం లేని పరికరాల ద్వారా తీసిన ఫోటోలు చట్టపరమైన సాక్ష్యంగా చెల్లవని ఆయన స్పష్టం చేశారు. ఎందుకంటే, అధికారికంగా ఆమోదించబడిన నిఘా కెమెరాలు లేదా పరికరాల ద్వారా రికార్డు చేసిన ఫోటోలు మాత్రమే ఫోరెన్సిక్ ధృవీకరణకు, డేటా భద్రతకు నోచుకుంటాయి. కానీ, అనధికార పరికరాల ద్వారా సేకరించిన రుజువులు తప్పుడు చలాన్లు పడటానికి అవకాశం కల్పిస్తాయి.

### చట్టం పట్ల భయాన్ని తగ్గిస్తున్న ప్రభుత్వ రాయితీలు

ఈ మొత్తం వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు దృష్టిని ఆకర్షించిన మరో ముఖ్య విషయం – ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రభుత్వం తరచుగా ప్రకటించే రాయితీలు (డిస్కౌంట్లు). రెండు రోజుల క్రితం జరిగిన విచారణలోనూ హైకోర్టు ఈ అంశంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ట్రాఫిక్ ఉల్లంఘన చట్ట ప్రకారం శిక్షార్హమైన నేరం అయినప్పుడు, ప్రభుత్వం పదే పదే రాయితీలు ప్రకటించడం వల్ల చట్టపరమైన పరిణామాలపై ప్రజల్లోని భయం బలహీనపడిపోతుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ చర్యలు ట్రాఫిక్ క్రమశిక్షణారాహిత్యాన్ని పెంచుతాయని, చట్టాన్ని అమలు చేయాలనే ఉద్దేశం కంటే రాబడిని పెంచుకోవడానికే ఈ విధానం ఉద్దేశించినట్లు కనిపిస్తుందని న్యాయస్థానం అభిప్రాయపడింది.

### హోం శాఖకు తుది గడువు, చారిత్రక పరిణామం

పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు విని, జస్టిస్ మాధవి దేవి ఈ అంశాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకున్నారు. హోం శాఖ తరపున హాజరైన ఏజీపీ లక్ష్మీకాంత్‌ను ఉద్దేశించి, చలాన్ల ఎన్‌ఫోర్స్‌మెంట్ విధానంపై పూర్తి నివేదికను నాలుగు వారాల్లోగా దాఖలు చేయాలని రాష్ట్ర హోం శాఖకు ఆదేశించారు. ఈ కేసు యొక్క తుది తీర్పు తెలంగాణ రాష్ట్రంలో ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు కొత్త నిర్వచనం ఇవ్వనుంది. ముఖ్యంగా, పోలీసులకు జరిమానాలు నిర్ణయించే అధికారంపై, ఈ–చలాన్ల సాక్ష్యం చట్టబద్ధతపై న్యాయస్థానం ఇచ్చే స్పష్టత భవిష్యత్తులో వాహనదారుల హక్కులను మరియు ప్రభుత్వ విధులను పునర్నిర్వచించనుంది.

వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863



ఎడిటోరియల్

# ఎన్నికల పోరు కావాలి పల్లెల్లో ప్రగతికి జోరు




అంబేద్కర్ మహనీయుడు
అందించిన అస్త్రం
ప్రజాస్వామ్య పరిరక్షణే ఓటు లక్షణం
రాజకీయలు పెట్టే కారచిచ్చులో పడి
కాలి పోకుండాదు ఓటు సంకల్పం
రాజ్యమేలుతున్న రాబందులు విసిరే ఎంగిలి
మెతుకులకు ఆశ పడొద్దు ఓటు నైజం

తరాలు మారినా తలరాతల్లో
మార్పుకోసం పరితపించేది
ఓటు విశ్వాసం
ఉన్నత చదువులు చదివిన ఉద్యోగాల
ఊసులేక ఆగం అవుతున్నా
యువతకు ఓటు ధైర్యం
నైపుణ్యం లేని చదువులకు అడ్డగా మార్చి
బతుకు దెరువును భారంగా మార్చిన
విధానాలకు ఓటు చరమగీతం

పేదవాడి ఇంట్లో ఆనందాన్ని వెతికే సంక్షేమ
బావుటను ఎగురవేసే పతాకం ఓటు
మద్యం మత్తుకు చిత్తు అయి అమూల్యమైన
ఓటును అమ్ముకుంటే అది అవుతుంది
ఓ తరానికి చేటు

ఐదేండ్లకు ఓ సారి అంగట్లో బేరంలా
మారినా అలవాటును మార్చే దిశగా
అడుగులు వేయాలి ఈ సారి ఓటు.

అంగు ఆర్భాటాలకు లొంగకుండా ఆలోచ
నకు పదును పెట్టాలి ఓటు
పని ఏదైనా, ప్రాంతం ఎక్కడైనా ప్రథమ
కర్తవ్యంగా భావించి సద్వినియోగం
చేసుకోవాలి ఓటు
మోసపూరిత మాటల మాయలో పడి
మసి కావద్దు ఓటు

రాబోయే రోజులకు నూతన ఒరవడిని నేర్పి
ప్రగతి దిశగా పరుగు పెట్టించేది ఓటు
కూడు, గూడు,గుడ్డ అనే అవసరాలకు
అందరిని దగ్గర చేసే శక్తి మంత్రం ఓటు
నోటుకు ఓటు అనే నానుడి కాలరాసి
భవితకు ఓ బలమైన భరోసాకి ఓటు
అని చాటు

అభివృద్ధికి అద్దం పట్టే ,సంక్షేమ సాధనకు
సారథిగా నిలిచేది ఓటు
పరిస్థితులను , పద్ధతులను రూపుమాపి
ప్రగతి దిశగా ఎక్కుపెట్టే ప్రజాబాణం ఓటు
స్వార్థంకి తావులేకుండా నిస్వార్థానికి
బాసటగా నిలిచే నీడ ఓటు

స్థానిక సంస్థల ఎన్నికల శంఖారావం
కావాలి పల్లెల ప్రగతికి సోపానం
ఉన్న ఊరు కన్న తల్లి అంటారు. అలాంటి
ఊరు ఊసురపోసుకోకా ఉన్నతంగా
తీర్చిదిద్దే నాయకుడుని నిలబెడదం.
విచక్షణ జ్ఞానంతో , వివేకవంతమైన ఆలోచ
నతో ఓటు హక్కును మనందరం వినియో
గించుకుందాం



వంశీకృష్ణ గౌడ్ బండి
రంగయ్యపల్లి,
రేగొండ
జయశంకర్
భూపాలపల్లి జిల్లా
8688063096

# ఎయిడ్స్‌ను దేశం నుండి తరిమి కొడదాం

**ఎయిడ్స్ ఒకప్పుడు భయంకరమైన వ్యాధి.1980లో ఎయిడ్స్ వచ్చిన కొత్తలో ప్రపంచ ప్రజలు తీవ్రంగా భయపడ్డారు. ఇక యుగాంతం వచ్చేసినట్లే అనుకున్నారు. మొత్తం మానవాళిని ఈ వైరస్ కబళిస్తుందని అనుకున్నారు. అప్పట్లో ప్రభుత్వాలు సైతం.. ఎయిడ్స్‌పై అత్యంత భయంకరమైన యాడ్స్ ఇచ్చాయి. అవి చూసి ప్రజలు వణికిపోయారు. కానీ కాలక్రమంలో.. ఎయిడ్స్ అనేది అప్రమత్తంగా లేని వారికి మాత్రమే సోకుతుందని తేలడంతో.. ఊపిరి పీల్చుకున్నారు.అక్వైర్డ్ ఇమ్యూనో డెఫిషియన్సీ సిండ్రోం (ఎయిడ్స్ ) - ఇది హెచ్ఐవీ ఇంఫెక్షన్ చివరి దశ. ఈ దశలో రోగ నిరోధకశక్తి పూర్తిగా క్షీణిస్తుంది. శరీరానికి ప్రాణాంతక వ్యాధులతో పోరాడే సామర్థ్యం ఉండదు. హెచ్ఐవీ సోకిన దగ్గర నుంచి ఎయిడ్స్ వ్యాధిగా మారడానికి కొన్ని సంవత్సరాలు పట్టవచ్చని డబ్ల్యూ హెచ్ఓ చెబుతోంది.**



2024 లో ప్రపంచవ్యాప్తంగా 39.9 మిలియన్ల మంది హెచ్ ఐ వి తో ఉన్నారు. వీరిలో, 38.6 మిలియన్లు పెద్దలు (> 15 సంవత్సరాలు), మరియు 1.4 మిలియన్ పిల్లలు (<15 సంవత్సరాలు). అదనంగా, 53% మహిళలు మరియు బాలికలు ఉన్నారు.వివిధ అధ్యయనాల ప్రకారం హెచ్ఐవీ రోగుల్లో 40 శాతం మంది డిప్రెషన్‌తో బాధపడుతున్నారు. కొందరు ఆత్మహత్యలకూ పాల్పడుతున్నారు. నిజానికి ఎయిడ్స్ ఉన్నా పెళ్లి చేసుకోవచ్చని రోగులు గుర్తించాలి. ఎయిడ్స్‌పై అవగాహన పెంచడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ మొదటి సారిగా 1988 లో ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. అప్పటి నుంచీ ప్రతీ ఏడాదీ డిసెంబర్ 1వ తేదీని 'ప్రపంచ ఎయిడ్స్ దినం'గా పాటిస్తున్నాము.
1980నుండి అంటే నాలుగు దశాబ్దాల్లో శాస్త్రవేత్తలు ఈ వ్యాధిపై విజయం సాధించి చికిత్సను అందుబాటులోకి తెస్తున్నారు.అత్యంతాధునికమైన 'బ్రాడ్లీ న్యూట్రలైజింగ్ ఏంటీ బాడీస్' (బీఎన్ఏబీఎస్) చికిత్స త్వరలో అందుబాటులోకి వస్తుంది. మూడు లేక నాలుగు బీఎన్ఏబీఎస్‌ల ను కలిపి రోగి శరీరంలోకి పంపిస్తే అవి అన్ని రకాల హెచ్ఐవీ స్ట్రెయిన్స్‌నీ పూర్తిగా నిర్మూలిస్తాయని ప్రఖ్యాత మెడికల్ జర్నల్ 'నేచర్' ధ్రువీకరించింది. 'న్యూ ఇంగ్లాండ్ జనరల్ ఆఫ్ మెడిసిన్'లో వెలువడిన పరిశోధన ఫలితాల ప్రకారం ఓకాబ్రియా ఇంజక్షన్ సంవత్సరానికి ఒకటి లేదా రెండు పర్యాయాలిస్తే హెచ్ఐవీ సమూలంగా నాశన మవుతుందని తేలింది.హెచ్ఐవీని పూర్తిగా నయం చేయడానికి (సీఆర్ఐపీఆర్) 'క్లస్టర్డ్ రెగ్యులర్లీ ఇంటర్ స్పేస్డ్ షార్ట్ పాలిండ్రోమిక్ రిపీట్స్' అని పిలువబడే జీన్ ఎడిటింగ్ విధానానికి అమెరికా 'ఫుడ్ అండ్ డ్రగ్ ఎడ్మినిస్ట్రేషన్' (ఎఫ్‌డీఏ) ఆమోదం తెలిపింది. ఏంటీబాడీస్ ఇంజక్షన్లను వాడటం, కిక్ అండ్ కిల్ లాంటి అత్యాధునిక వైద్య విధానాన్ని అనుసరించడం వంటివాటివల్ల ఈ వ్యాధిని అదుపులో ఉంచవచ్చని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.
2025 లో ఓవర్ కమింగ్ డిస్టప్షన్ ట్రాన్సఫార్మింగ్ ది ఎయిడ్స్ రెస్పాన్స్ థీమ్ డిసెంబర్ 1వ తేదీన, ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం జరుపుకోవడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాట్లు చేస్తుంది.ఎయిడ్స్ వైరస్ శరీరంలో చేరితే.. అది మనుషుల వ్యాధి నిరోధక శక్తిని తగ్గిం చేస్తుంది. అందువల్ల ఈ వ్యాధి సోకిన వారు.. ఇమ్యూనిటీని పెంచుకునేందుకు ప్రయత్నిస్తారు. అందుకు తగిన మందులు వాడుతూ.. ఎక్కువ కాలం జీవించేందుకు ప్రయత్నిస్తారు. అనుకోకుండా ఈ వైరస్ సోకిన వారు.. భయపడాల్సిన పనిలేదు. మందులు వాడుతూ.. డాక్టర్ల సలహాలు పాటిస్తూ.. ఎప్పట్లాగే జీవించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఏ కాలంలో నైనా వైవాహిక వ్యవస్థలో నైతిక విలువలు పాటించడం ద్వారా ఈ వ్యాధిని 90శాతం వరకు అరికట్టవచ్చు.ఎయిడ్స్ ను దేశం నుండి తరిమి కొడదాం ఎయిడ్స్ రహిత సమాజాన్ని స్థాపిద్దాం.

కామిడి సతీశ్ రెడ్డి
జయశంకర్ భూపాలపల్లి జిల్లా
(డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ నియంత్రణ దినోత్సవం సందర్భంగా)

# మానవజాతికి దివ్యమార్గాన్ని నిర్దేశించేది భగవద్గీత

### మార్గశిర శుక్ల ఏకాదశి భగవద్గీత జయంతి

**భారత యుద్ధ ముఖస్థంలో అర్జునుడు, కాగల బంధు వధకు శంకించిన సందర్భంగా, శ్రీకృష్ణుడు, పార్థునికి తత్త్వోపదేశం చేశాడు. ఆ ఉపదేశమే భగవద్గీత. భగవద్గీతా జయంతిని పలు ప్రాంతాలలో మార్గశీర్ష శుక్ల పక్ష ఏకాదశి తిథి నాడు జరుపు కుంటారు. భగవద్గీత ఒకశాస్త్రం. ఒక ఐతిహ్యం. జీవ న్ముక్తికి మార్గదర్శి. ద్వాపరంలో సంప్రాప్తించి, ఆచంద్రార్కం మాన వాళిని నడిపే జీవిత నావ. కార్తీక బహుళ అమావాస్య నాడు భారత యుద్ధ ప్రారంభ దినంగా భావించ బడుతుంది. కార్తీక మాసంలో రేవతీ నక్షత్రం నాడు శ్రీకృష్ణుడు, కౌరవుల వద్దకు రాయబారానికి పయనమై నట్లు భారతంలో ఉంది.**



కార్తీక పౌర్ణమి నాడు కృత్తికా నక్షత్రం అవుతుంది. కృత్తికా నక్షత్రానికి మూడవ పూర్వపు నక్షత్రం రేవతి. ఆనాటి గణనలో రేవతీ నక్షత్రం శుద్ధ త్రయోదశి అవుతుంది. రాయ బారిగా వెళ్ళిన కృష్ణుడు హస్తినాపురంలో కొద్ది రోజులున్నాడు. వస్తూ కర్ణునితో మాట్లాడాడు. సదరు సంభాషణలో శ్రీకృష్ణుడు జ్యేష్ఠా నక్షత్రంతో కూడిన అమావాస్య నాడు యుద్ధం ప్రారంభం కాగలదని కర్ణునికి చెపుతాడు. భీష్ముడు అంపశయ్యపై యాభై ఎనిమిది రోజులున్నట్లు భారతంలో స్పష్టపరచ బడింది. భీష్మా చార్యులు యుద్ధం చేసింది పది రోజులు. భారత యుద్ధ ప్రారంభ మైన కార్తీక బహుళ అమావాస్య నుండి 68 రోజులు లెక్కిస్తే వచ్చేది మాఘ శుద్దాష్టమి. అదీగాక భారత యుద్ధ ప్రారంభంలో అర్జునుడు బంధు వధకు శంకిస్తాడు. ఆ సందర్భం లోనే శ్రీకృష్ణుడు, విజయునికి తత్త్వోపదేశం చేస్తాడు. ఆ ఉపదేశమే భగవద్గీత. కర్తవ్య విమూఢుడైన అర్జునుడికి జ్ఞానం బోధించి, కర్తవ్యం వైపు నడిపించడం అనేది గీత లక్ష్యం. ఈ ఉపదేశం యుద్ధం ప్రారంభ దినాన జరిగింది. ఆ దినాననే గీతా జయంతి (భగవద్గీత పుట్టిన దినం)గా జరపడం కొన్ని చోట్ల ఉంది. అయితే మార్గశిర శుక్లపక్ష త్రయోదశి నుండి పుష్య శుద్ధ పాడ్యమి వరకు 18దినాలు భారత యుద్ధం జరిగిందని, శుద్ధ త్రయోదశికి రెండు దినాల ముందు ఏకాదశి నాడు భగవద్గీత చెప్ప బడిందని, ఆరోజే గీతా జయంతి జరపడం సమంజమని దక్షిణా త్యుల విశ్వాసం. అందువల్ల మార్గశీర్ష శుక్ల ఏకాదశి నాడే గీతా జయంతిని పలు ప్రాంతాలో జరపడం అనవాయితీగా వస్తున్నది.
లక్ష శ్లోకాల మహా భారత గ్రంథంలో భీష్మ పర్వంలో 24 నుండి 41వరకు 18 అధ్యాయాలుగా వున్న భాగమే "భగవద్గీత". సాక్షాత్తు కృష్ణ భగవానుడు బోధించిన జ్ఞానము గనుక ఇది హిందువుల పరమ పవిత్ర గ్రంథాలలో ఒకటి. భగవద్గీత ఉపనిషత్తుల సారమని, గీతా పఠనం కర్తవ్య నిర్వహణకు, పాప హరణకు మార్గమని హిందువుల విశ్వాసం. కర్మ యోగము, భక్తి యోగము, జ్ఞాన యోగము అనే మూడు జీవన మార్గాలు, భగవంతుని తత్వము, ఆత్మ స్వరూపము ఇందులో ముఖ్యాంశములు. సిద్ధాంత గ్రంథమైన భగవద్గీత యందు వేద, వేదాంత, యోగ విశేషాలున్నాయి. భగవద్గీతలో మొత్తం 18 అధ్యాయాలున్నాయి. ఒక్కొక్క అధ్యాయాన్ని ఒక్కొక్క "యోగము" అని చెబుతారు. 1) అర్జున విషాద యోగము 2) సాంఖ్య యోగము 3) కర్మ యోగము 4) జ్ఞాన యోగము 5) కర్మ సన్యాస యోగము 6) ఆత్మ సంయమ యోగము 7) విజ్ఞాన యోగము 8) అక్షర పరబ్రహ్మ యోగము 9. రాజ విద్యా రాజగుహ్య యోగము 10) విభూతి యోగము 11) విశ్వరూప సందర్శన యోగము 12) భక్తి యోగము 13) క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగ యోగము 14) గుణ త్రయ విభాగ యోగము 15) పురుషోత్తమ ప్రాప్తి యోగము 16) దైవాసుర సంప ద్విభాగ యోగము 17) శ్రద్ధాత్రయ విభాగ యోగము 18) మోక్ష సన్యాస యోగము. వీటిలో 1నుండి 6 వరకు అధ్యాయాలను కలిపి "కర్మ షట్కము" అని అంటారు. 7 నుండి 12 వరకు అధ్యాయాలను "భక్తి షట్కము" అని అంటారు. 13 నుండి 18 వరకు"జ్ఞాన షట్కము". భగవద్గీతను తరచుగా "గీత" అని సంక్షిప్త నామంతో పిలుస్తారు. దీనిని "గీతోపనిషత్తు" అని కూడా అంటారు. భగవద్గీత పదమూడవ అధ్యాయంలో మానవ శరీరం ఏ విధంగా ఆవిర్భవించింది. దాని ప్రాముఖ్యత, లక్షణాలు గురించి వివరంగా పేర్కొన్నారు. సత్వ, రజ, తమో గుణాల ప్రాబల్యం వలన మానవుని, నడవడి లోని మార్పులు, వాని ప్రవృత్తులు, శరీర స్పందన గురించి విశదంగా వ్యాఖ్యానించారు. మానవుని జీవిత నడవడికి భగవద్గీత భగవంతుడు ప్రసాదించిన ఒక అద్భుతమైన సందేశం. పంచమ వేదంగా ప్రసిద్ధి కెక్కిన మహా భారతం లోని భగవద్గీతకు ప్రత్యేక స్థానముంది. భగవద్గీత లోని అక్షరాలకు అనంత శక్తి ఉంది. భగవద్గీత కేవలం భక్తి బోధనే కాదు. హిందూ సంస్కృతి వికాసానికి మూలా ధారాలు అందులో ఉన్నాయి.

మహాభారత యుద్ధం ఒక ప్రధానమైన సంఘటన. భారత యుద్ధం జరిగిన తర్వాత 36 సంవత్సరాలకు ద్వాపర యుగం అంతమై కలియుగం ప్రారంభ మైనట్లు చెపుతారు...కలియుగం ప్రారంభమై 5125 వత్సరాలు గడిచాయి. దీనికి 36 సంవత్సరాలు కలిపితే 5161 సంవత్సరాలు. ఇప్పుడు మనం 5162 వ గీతా జయంతిని జరుపు కుంటు న్నాము.

రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

## రుచి కోసం రిస్క్ వద్దు.. చైనా దాల్చిన చెక్కలో దాగున్న ప్రమాదం.!




దాల్చిన చెక్క వంటల్లో ఆహారపు రుచిని పెంచడమే కాకుండా అనేక పోషకాలను కూడా అందిస్తుంది. ఇందులో ఆరోగ్యానికి మేలు చేసే అనేక గుణాలు దాగి ఉన్నాయి. అ యితే, ఈ దాల్చిన చెక్క మాత్రం చాలా హాని కరమని అంటున్నారు ఆరోగ్య నిపుణులు..

సండే వచ్చిందంటే చాలు కొంతమందికి ముక్క లేనిదే ముద్ద దిగదు. ఆదివారం అంటే ఖచ్చితంగా నాన్ వెజ్ ఉండాల్సిందే. నాన్ వెజ్ టేస్ట్‌ను పెంచడానికి చికెన్ లేదా మటన్‌లో ఖచ్చితంగా సుగంధ ద్రవ్యాలు ఉపయోగి స్తారు. అందులో దాల్చిన చెక్క కూడా ఉం టుంది. ఈ దాల్చిన చెక్కలో యాంటీ ఆక్సి డెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రోగనిరోధక శక్తిని పెం చడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, ఇది రక్త ప్రసరణను పెంచడంలో కూడా సహాయపడుతుంది.

దాల్చిన చెక్కలో ఇన్ని ఆరోగ్య ప్రయోజ నాలు ఉండటంతో మన దేశం.. చైనా నుండి దాల్చిన చెక్కను దిగుమతి చేసుకుంటుంది. మార్కెట్లలో ఇప్పుడు చైనా దాల్చిన చెక్క ఎ క్కువగా అందుబాటులోకి వస్తోంది. అయితే, పొరపాటునా కూడా రుచి కోసం ఈ చైనా దాల్చిన చెక్కను ఉపయోగిస్తే ఇక అంతే సంగ తులని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. అయితే, ఆ చైనా దాల్చిన చెక్క ఎలా ఉం టుంది? మార్కెట్లో దాన్ని ఎలా గుర్తించాలి? వాటిని వాడితే ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం..

**లివర్, కిడ్నీ దెబ్బతింటాయి.!**

ఆరోగ్య నిపుణుల ప్రకారం.. చైనా దా ల్చిన చెక్కలో కౌమారిన్ 1 శాతం ఉంటుంది. కౌమారిన్ అనేది మన శరీరంలోని లివర్, కిడ్నీ అవయవాలను దెబ్బతీస్తుంది. చైనా దాల్చిన చెక్కను ఎక్కువ కాలం పాటు వాడితే ఈ రెండు అవయవాలూ దెబ్బతింటాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. లివర్‌లో మంట, నొప్పిగా అనిపిస్తుంది. అంతేకాకుండా కాలక్రమేణా పనిచెయ్యడం పూర్తిగా మానే స్తుంది. కౌమారిన్ లివర్, కిడ్నీని దెబ్బతీ యడమే కాకుండా రక్తాన్ని కూడా పలుచగా చేస్తుందని నిపుణులు అంటున్నారు. అలా చేసే గుణాలు చైనా దాల్చిన చెక్కలోని కౌమా రిన్‌లో ఉన్నాయని వివరిస్తున్నారు. అందువల్ల చైనా దాల్చిన చెక్కను ఉపయోగించుకోవడం ఏ మాత్రం మంచిది కాదని సూచిస్తున్నారు.

చైనా దాల్చిన చెక్కను ఎక్కువగా ఉప యోగిస్తే గాయం అయినప్పుడు రక్తం అదే పనిగా కారిపోతూ ఉంటుందని చెబుతు న్నారు. అది త్వరగా గడ్డకట్టదని, శరీరంలో ట్యూమర్లు కూడా వస్తాయని అంటున్నారు. కొన్ని కణాలు ఉబ్బిపోయే ప్రమాదం కూడా ఉంటుందని నిపుణులు జంతువులపై జరిపిన పరిశోధనల్లో తేలింది. ఇలా మొత్తంగా చైనా దాల్చిన చెక్క చాలా ప్రమాదమని హెచ్చరి స్తున్నారు. రుచి కోసం రిస్క్‌లో పడొద్దని సూచి స్తున్నారు. చౌకగా లభిస్తుంది కదా అని ఈ దాల్చిన చెక్కని తీసుకుంటే.. మీ శరీరంలోని ముఖ్యమైన అవయవాలు దెబ్బతిని ప్రాణం పోయే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**ఎలా గుర్తించాలి?**

చైనా దాల్చిన చెక్కను దాని ఘాటైన, కా రంగా ఉండే వాసన, గట్టి, మందపాటి బె రడు, తక్కువ ధర ద్వారా గుర్తించవచ్చు. నిజ మైన సిలోన్ దాల్చిన చెక్కతో పోలిస్తే ఇది లేత గోధుమ రంగులో ఉండదు. అంత సువాసన కలిగి ఉండదు. నిజమైన సిలోన్ దాల్చిన చెక్క సన్నని పొరలతో, తీపి వాసనతో ఉంటుంది. అయితే సాధారణంగా మార్కెట్లో లభించే కాసియా దాల్చిన చెక్క గట్టిగా, ముదురు రంగులో ఉంటుంది.

# భోజనం తర్వాత ఇలా చేస్తే ఈ ప్రయోజనాలు..?

భోజనం చేసిన వెంటనే చాలా మంది కుర్చీలో కూర్చొంటారు. మంచంపై నడుం వాల్చేస్తారు. అలా చేయడం కంటే.. ఇలా చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఫిట్‌నెస్ నిపుణులు సూచిస్తున్నారు.

**భోజనం తర్వాత ఇలా చేస్తే ఈ ప్రయోజనాలు..?**

భోజనం చేసిన తర్వాత చాలా మంది హాయిగా కుర్చీలో కూర్చుని విశ్రాంతి తీసుకుంటారు. లేదా మంచంపై అలా నడుం వాల్చేస్తారు. అయితే భోజనం చేసిన తర్వాత అలా విశ్రాంతి తీసుకోవడం అంత మంచిది కాదని ఫిట్‌నెస్ నిపుణులు చెబుతున్నారు. భోజనం అనంతరం 10 నుంచి 15 నిమిషాలు నడ వాలని వారు సూచిస్తున్నారు. అలా చేయడం వల్ల.. మీకు తెలియకుండానే మీ శరీరానికి ప్రయోజనాలు లభిస్తాయంటున్నారు. నడక మంచి వ్యాయామం, రాత్రి భోజనం అనంతరం ఇలా చేయడం మంచిదని పేర్కొంటున్నారు. భోజనం చేసిన తర్వాత దాదాపు 15 నిమిషాల నడక వల్ల గొప్ప ప్రయోజనాలు ఉన్నా యని వివరిస్తున్నారు. ఇలా చేయడం.. శరీరానికి అపారమైన ప్రయోజనాలు కలుగుతాయని చెబుతున్నారు.



**రక్తంలో చక్కెర స్థాయిలు..**

భోజనం అనంతరం నడక వల్ల.. రక్తంలో గ్లూ కోజ్ స్థాయిలను నియంత్రించవచ్చు. శక్తి కోసం కం డరాలు.. అధిక గ్లూకోజ్ తీసుకుంటాయి. ఇది రక్తం లో ప్రసరించి.. చక్కెర పరిమాణాన్ని నియంత్రిం చడానికి సహాయ పడుతుంది. గ్లైసెమిక్ నియంత్ర ణను మెరుగుపరచడంలో ఈ నడక ప్రభావవంతంగా పని చేస్తోందని పరిశోధనల్లో కూడా తేలింది.

**జీర్ణక్రియను..** నడవడం వల్ల తిన్న ఆహారం జీర్ణం కావడానికి సహాయపడుతుంది. జీర్ణక్రియ మె రుగుపడుతుంది. భోజనం తర్వాత మితమైన వేగంతో నడవడం వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుందని పలు అధ్యయనాల్లో సైతం వెల్లడైంది. భోజనం తర్వాత నడక వల్ల జీర్ణ వ్యవస్థను ఉత్తేజపరచడం ద్వారా జీర్ణక్రియకు సహాయపడుతుంది.

**గుండె ఆరోగ్యానికి..** గుండెకు మేలు చేస్తోంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. గుండె నాళాల ఆరో గ్యానికి తోడ్పడుతుంది. క్రమం తప్పకుండా నడవడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండెను బలోపేతం చేస్తోంది. ఒత్తిడిని తగ్గిస్తుంది.

**బరువు..** భోజనం తర్వాత నడక వల్ల అదనపు కేలరీలు తగ్గుతాయి. ఇది శరీరంలో కొవ్వు నిల్వలతో పాటు బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

**మెరుగైన నిద్ర.. మానసిక ఆరోగ్యం..**

భోజనం తర్వాత నడక వల్ల మంచి నిద్ర.. మాన సిక ఆరోగ్యానికి తోడ్పడుతుంది. భోజనం తర్వాత శారీరక శ్రమ వల్ల పలు హార్మోన్లను నియంత్రిం చడంలో సహాయపడుతుంది. మంచి నిద్రను మెరుగుపరుస్తుంది.

# చలికాలంలో కీళ్లనొప్పులా.. ఇదిగో సింపుల్ పరిష్కారం..

శీతాకాలం. చలి విపరీతంగా ఉంటుంది. ఈ కాలంలో కీళ్ల నొప్పులతోపాటు శ్వాసకోస సంబంధిత ఇబ్బందులు వస్తాయి. అలాంటి వేళ.. సింపుల్ చిట్కాతో ఆ సమస్యను అదిగమించవచ్చు.

చలి తీవ్రత పెరుగుతోంది. ఈ కాలంలో శరీర ఉష్ణోగ్రతల్లో కీలక మార్పులు చోటుచేసుకుంటాయి. ఫలితంగా రోగనిరోధకశక్తి బలహీనంగా మారు తుంది. దీంతో వైరస్‌లు, బ్యాక్టీరియా వేగంగా శరీరం లో ప్రవేశిస్తాయి. శ్వాస్వ నాళాలు బలహీనపడి అనేక అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి. అలా జరగ కుండా ఉండాలంటే.. సరైన పోషకాహారం తీసుకో వాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. పోషకాలు అధికంగా ఉండే ఉలవలను రోజు డైట్‌లో చేర్చుకో వాలని చెబుతున్నారు. ఫలితంగా అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఉంటాం.

చిరు ధాన్యాల్లో ఒకటి ఉలవలు. పోషకాహార లోపంతో బాధపడే వారు వీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందంటున్నారు. వీటిలో కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఐరన్, ఫాస్పరస్, కెరోటిన్, భాస్వరం, పీచుతోపాటు బీ1, బీ2, బీ6, సీ విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. అలాగే మాంసా హారానికి సమానంగా ప్రొటీన్ కూడా వీటిలో లభి స్తోంది. ఇవన్నీ పుష్కలంగా ఉండే వీటిని రోజు తీసుకుంటే.. ఆరోగ్యానికి మేలు చేస్తుందని సూ చిస్తున్నారు. శీతాకాలంలో ఉలవలు తీసుకోవడం వల్ల అందులోని పోషకాలు శరీరాన్ని వెచ్చగా ఉంచు తాయి. శరీరానికి కావాల్సిన శక్తినిస్తాయి.

**ఉలవలు తీసుకోవడం వల్ల కలిగే లాభాలు..**

వీటిలో సాల్యుబుల్ ఫైబర్ అధికంగా ఉం టుంది. వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల మల బద్ధకం, గ్యాస్ వంటి జీర్ణ సంబంధితన సమస్యలు ఎదురుకావని చెబుతారు. ఇవి ఆకలిని పెంచుతాయి. అధిక బరువుని సైతం నియంత్రిస్తుంది.

**శ్వాస సంబంధిత సమస్యలకు చెక్..**

చలికాలంలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండడం వల్ల శ్వాస సంబంధిత సమస్యల బారిన పడుతుంటారు. ఈ సమయంలో ఉలవలను ఆహారం లో చేర్చుకోవడం వల్ల మంచి ఫలితం ఇస్తుంది.

జలుబు, ఆస్తమా (ఉబ్బసం), బ్రాంకైటిస్, గొంతు ఇన్ఫెక్షన్, కిడ్నీ స్టోన్స్, అల్సర్ల నుంచి రక్షణ పొందవచ్చు.

**గుండె ఆరోగ్యానికి మేలు..**

వీటిలో ఫెనోలిక్ సమ్మేళనాలు కొలెస్ట్రాల్‌ని కరి గిస్తాయి. ఇవి యాంటీ లిథోజెనిక్‌గా పని చేస్తుంది. ఇది గుండె ఆరోగ్యంగా ఉండేందుకు తొడ్పడుతుంది. వీటిలో గ్లైసమిక్ ఇండెక్స్ స్వల్పంగా ఉంటుంది. దీంతో రక్తపోటు, చక్కెర వ్యాధి అదుపులో ఉంటుంది. కాలేయం పనితీరును మెరుగుపరుస్తుంది.

రక్తహీనత, కీళ్ల నొప్పులు, ఎముక సంబంధిం చిన సమస్యలతో ఇబ్బంది పడే వారు.. ఉలవలు తీసు కోవడం ద్వారా త్వరితగతినఉపశమనం కలిగిస్తుంది.

రుతుక్రమ సమస్యల ఇబ్బంది పడే మహిళలు వీటిని ఆహారంలో భాగంగా చేసుకోవడం మంచిదం టారు. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజ లవ ణాలు చర్మాన్ని, జుట్టుని ఆరోగ్యంగా ఉంచడంలో కీలకంగా వ్యవహరిస్తాయి.



**వీటిని ఏ విధంగా తీసుకోవచ్చంటే..?**

ఉడికించిన నీటిని మరగకాచి ఉలవచారుగా చేసుకోవచ్చు.లేకుంటే రసం,సాంబార్‌గా చేసుకో వచ్చు. టమాటాలతో కలిపి కూర కూడా చేయవచ్చు.

వీటిని ఉడికించి.. గుగ్గిళ్లు లేదా నానబెట్టి మొల కలొచ్చాక తినొచ్చు. వాటిని తాళింపు వేసి.. దీనిపై కొత్తిమీర, నిమ్మరసం, ఉప్పు, చాట్ మసాలా చల్లితే చాలా రుచికరంగా ఉంటుంది.

## ప్రమోషనల్ స్కీంలపై జీఎస్టీ ఉంటుందా!



సద్గురు ఎలక్ట్రానిక్స్ అనే సంస్థకు పలు పట్టణాల్లో మొబైల్ షోరూమ్స్ ఉన్నాయి. మార్కెట్లో ఎదురయ్యే పోటీని దృష్టిలో ఉంచుకునివినియోగదారులను ఆకర్షించేందుకు కొన్ని పథకాలను ప్రవేశపెట్టింది..ఇందులో భాగంగా రూ.20,000 విలువ గల మొబైల్ కొ నుగోలు చేస్తే రూ.3,000 విలువ చేసే ఒక లెదర్ బ్యాగ్‌ను ఉచితంగా ఇస్తామని ప్రక టించింది. ఇంకా కొన్ని రకాల ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల మీద ఒకటి కొంటే మరొకటి ఉచితంగా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. దీనికి గాను ఉచితంగా ఇచ్చే వస్తువులను సద్గురు ఎలక్ట్రానిక్స్ పెద్దఎత్తున కొనుగోలు చేయటంతో పాటుగా వాటి మీద ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) కూడా తీసుకుంది.

అయితే ఇక్కడ వీరికి వచ్చిన సమస్య ఏమి టంటే ఇలా ఉచితంగా ఇచ్చే వస్తువుల మీద జీఎస్టీ చెల్లించాలా? లేదంటే సంబంధిత ఐటీసీ రివర్స్ చేయాల్సి ఉంటుందా? నిజానికి ఇలాంటి పథకాలను చాలా వ్యాపార సంస్థలు అమలు చేస్తూ ఉంటాయి. ఇంత మొత్తంలో బట్టలు కొనుగోలు చేస్తే గోల్డ్ కాయిన్ ఉచితం అని, అలాగే బంగారం కొనుగోలు చేసినప్పుడు వెండి ఉచితం అని చెబుతుంటారు. ఇవన్నీ ప్రమో షనల్ స్కీమ్స్ విభాగానికి చెందుతాయి. మరి వీటికి సంబంధించి జీఎస్టీ నిబంధనలు ఏమి చెబుతున్నాయో తెలుసుకుందాం.

**పన్ను చెల్లించాలా..?**

ముందుగా ఉచితంగా ఇచ్చే వస్తువుల మీద జీఎస్టీ చెల్లించాలా? ఏదేనీ అమ్మకం లేదా ఇతర లావాదేవీ, జీఎస్టీ కిందకు రావాలంటే ముందుగా అది 'సరఫరా' నిర్వచనంలోకి రా వాలి. అలా రావాలంటే ఆ లావాదేవీకి సంబం ధించి ఏదేనీ 'మొత్తం' అంటే డబ్బు లేదా ఇతర కన్సిడరేషన్ ఏదైనా సరఫరాదారునికి రావాలి. అప్పుడు మాత్రమే అది సరఫరా కిందకు వస్తుం ది. అలాగే జీఎస్టీ వర్తిస్తుంది. పైన తెలిపిన ఉదాహరణలో ఆయా వస్తువులను ఉచితంగా ఇస్తున్నారు కాబట్టి అది 'సరఫరా' కిందకు రాదు. దీంతో జీఎస్టీ చెల్లించనవసరం లేదు. (అమ్మకందారుడికి, కొనుగోలుదారుడికి మధ్య ఇతర సంబంధ బాంధవ్యాలు ఏమైనా ఉంటే. అంటే ఈ ఇరువురు రిలేటెడ్ పర్సన్స్, డిస్టింక్ట్ పర్సన్ విభాగంలోకి వస్తే ఆ నిబంధనలు వేరే ఉంటాయి).

**ఐటీసీ రివర్స్ చేయాలా?**

ఇకపోతే, ఇలా ఉచితంగా ఇచ్చే వస్తువుల మీద తీసుకున్న ఐటీసీ రివర్స్ చేయాలా? ఇది మరొక సందేహం. జీఎస్టీ నిబంధనల ప్రకారం ఏదేనీ వస్తువును గిఫ్ట్ కింద ఉచితంగా ఇస్తే సంబంధిత ఐటీసీ రివర్స్ చేయాలి. మరి ఇలా ఇచ్చే వస్తువులు గిఫ్ట్ కింద భావించాలా అంటే, దీనికి ప్రభుత్వం ఒక వివరణ ఇచ్చింది. ఒక వస్తువు కొన్నప్పుడు మరొక వస్తువు ఇవ్వటం అ నేది గిఫ్ట్ కిందకు రాదు. ఎందుకంటే ఆ వస్తు వును ఉచితంగా ఇచ్చినట్లు కనిపించినప్పటికీ.. మరొక వస్తువును కొనుగోలు చేసినప్పుడు మాత్రమే ఈ వస్తువును ఇవ్వటం జరుగుతుంది. అంటే, రెండు వస్తువులకు కలిపి బిల్ చేసినట్లు భావించాలి. కాబట్టి ఐటీసీ రివర్స్ చేయాల్సిన అవసరం లేదు. అలా కాకుండా కొనుగోలుతో సంబంధం లేకుండా పూర్తి ఉచితంగా ఒక వస్తు వును ఇస్తే అప్పుడు మాత్రమే ఐటీసీ రివర్స్ చేయాలి. అంటే మందుల తయారీదారులు.. డాక్టర్లకు ఉచిత శాంపిల్స్ ఇవ్వటం లాంటిది.పైన చెప్పిన ఉదాహరణలో రూ.15,000 మొబైల్ కొను గోలు చేస్తే ఒక బ్యాగ్ ఇవ్వటం అంటే నిజానికి మొబైల్, బ్యాగ్ రెండు కలిపి రూ.15,000కు ఇస్తున్నట్లు.. అంతేకానీ బ్యాగ్ ఉచితంగా ఇచ్చినట్లు భావించనవసరం లేదు. కాబట్టి ఐటీసీ రివర్స్ చేయాల్సిన అవసరం లేదు.

అయితే ఇక్కడ గుర్తు పెట్టుకోవాల్సిన విషయం ఏమిటంటేఇలాఉచితంగాఇచ్చే వస్తు వుల వివరాలు కూడా బిల్లులో కూడా చూ పాలి. అంటే తీసుకునే మొత్తం రెండింటికి కలిపి అని అర్థం కావాలి. అలాగే జీఎస్టీలో కాంపోజిట్ లేదా మిక్స్‌డ్ సరఫరా అనే రెండు రకాల సర ఫరాలు ఉంటాయి. ఎప్పుడైతే రెండు వస్తువులను ఒకటే ధరకు అమ్ముతారో అప్పుడు ఆయా వస్తువుల మధ్య ఉన్న సంబంధాన్ని బట్టి అది ఏ సరఫరా అనేది నిర్ధారణ అవుతుంది. ఒకవేళ మీరు అమ్మే వస్తువు.. ఉచితంగా ఇచ్చే వస్తువు మిక్స్‌డ్ సరఫరా కిందకు వస్తే మాత్రం.. ఎక్కువ జీఎస్టీ ఏ వస్తువు మీద ఉందో అదే జీఎస్టీ మొత్తం బిల్లుకి వర్తిస్తుంది. కాబట్టి వ్యాపారస్తులు ఈ విషయం మీద అవగాహన కలిగి ఉండాలి.

## డిసెంబర్ 1 నుంచి రానున్న 5 ప్రధాన మార్పులు ఇవే!

ఇంటర్నెట్ డెస్క్: రేపటితో నవంబర్ నెల ముగియనుంది. ఈ నెలాఖరుతో అనేక ముఖ్యమైన పనులకు గడువులు కూడా సమీపి స్తున్నాయి. నవంబర్ 30వ తేదీలోపే వాటిని పూర్తి చేయడం చాలా ముఖ్యం. కొత్త నెల ప్రారంభం కాగానే కొన్ని విషయాలలో నియమ నిబంధనలు మారుతూ ఉంటాయి. డిసెంబర్ 1 నుంచి అమలులోకి వచ్చే ఆర్థిక నిబంధనల ప్రధాన మార్పులకు సంబంధించి పూర్తి సమాచారాన్ని ఇప్పుడు తెలుసుకుందాం..

**యూపీఎస్‌కి డెడ్‌లైన్ :**

నేషనల్ పెన్షన్ సిస్టమ్ నుంచి యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌లోకి మారేందుకు గడువు రేపటి (నవంబర్ 30)తో ముగియనుంది. ఈ గడువును మొదట సెప్టెంబర్ 30గా నిర్ణయిం చారు. కానీ తరువాత నవంబర్ 30 వరకు పొడిగించారు. గడువు తేదీలోపే ఏ స్కీమ్‌లో చేరాలనుకుంటున్నామే అప్లయ్ చేసుకోవాల్సి ఉంటంది. ఇంకో ఒక రోజే గడువు ఉంది. జాతీయ పెన్షన్ వ్యవస్థ నుండి మారాలనుకునే వారు సీఆర్ఏ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు పూర్తి చేయాలి. లేదా గడువుకు ముందే సంబంధిత నోడల్ అధికారులకు అవసరమైన పత్రాలను సమర్పించాలి.




## అమెరికాకు తగ్గిన భారత్ ఎగుమతులు.. అక్టోబర్‌లో 28.5 శాతం క్షీణత



అధిక పన్నుల కారణంగా అమెరికాకు భారత ఎగుమతులు గణనీయంగా తగ్గిపోయాయి. మే నెలతో పోలిస్తే అక్టోబర్‌లో అమెరికాకు భారత్ ఎగుమతులు 28.5 శాతం మేరకు తగ్గిపోయాయి. ఈ విషయాన్ని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ సంస్థ వెల్లడించింది.

ఈ ఏడాది మే నెల నుంచి అక్టోబర్ మధ్య ఎగుమతులు 8.83 బిలియన్ డాలర్లు (రూ.78, 500 కోట్లు) నుంచి 6.31 బిలియన్ డాలర్లు (రూ.56, 000 కోట్లు)కు తగ్గిపోయాయి.

భారత దేశ ఉత్పత్తులపై ఏప్రిల్ 2వ తేదీన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పది శాతం సుం కాలు విధించారు. ఆ తర్వాత సుంకాలు పెంచుకుంటూ పోయి ఆగస్టు చివరి నాటికి 50 శాతానికి పెంచారు. దీంతో అమెరికాకు భారత్ ఎగుమతులు గణనీయంగా తగ్గిపోయాయి. అలాగే పలు ఇతర దేశాలపై కూడా అమెరికా భారీగా సుంకాలు విధించింది. చైనాపై 30 శాతం, జపాన్ 15 శాతం సుంకాలు అమల్లో ఉన్నాయి. కాగా, రొయ్యలు, రత్నాలు, ఆభరణాలు, ఆటో భాగాలు, విద్యుత్ యంత్రాలు వంటి అనేక ఉత్పత్తి వర్గాలు తమ ఉత్పత్తుల్లో కొంత భాగాన్ని ఇతర ఆసియా, యూరోపియన్ మార్కెట్లకు మళ్లించాయి .

గత సంవత్సరంతో పోలిస్తే సెప్టెంబర్‌లో అమెరికాకు రత్నాలు, ఆభరణాల ఎగుమతులు 76 శాతం క్షీణించాయి. అయితే వేరే మార్కెట్లను ఎంచు కోవడంతో మొత్తం రత్నాలు, ఆభరణాల ఎగుమతులు స్వల్పంగా 1.5 శాతం మాత్రమే తగ్గాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు ఎగుమతులు 79 శాతం, హాంకాం గ్‌కు 11 శాతం, బెల్జియంకు 8 శాతం పెరిగాయి. అయితే ఇతర ఆసియా దేశాలు గట్టి పోటీ ఇస్తున్న రంగాలైన కాటన్ దుస్తులు, క్రీడా వస్తువులు, కార్పెట్‌లు, తోలు పాదరక్షలు వంటి విభాగాలు ఎక్కువ ఇబ్బందిని ఎదుర్కొంటున్నాయి.

# ఎయిరిండియా మా బాధ్యత కూడా

## టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్

ముంబై: టాటా గ్రూప్‌నకు "ఎయిరిండియా కేవలం వ్యాపార అవకాశం మాత్రమే కాదు. బాధ్యత కూడా" అని టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ అన్నారు. విమానయాన రంగంలో సవాళ్లు కొనసాగు తున్నాయని, అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలోని సమస్యలు విమానాల విడిభాగాలు, మౌలిక సదుపా యాలు, కొత్త విమానాల లభ్యతను అనిశ్చితిలోకి నెట్టాయన్నారు. టాటా గ్రూప్ వ్యవస్థాపకులు జేఆర్‌డీ టాటా 121వ జ యంతి కార్యక్ర మం లో చంద్ర శేఖరన్ ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు ఏడు దశా బ్దాల పాటు ప్రభుత్వ నిర్వహణలో ఉన్న ఎయిరిం డియా ను 2022 జనవరిలో రూ.18,000 కోట్లకు టాటా సన్స్ దక్కించుకుంది. అప్పటి నుంచి ఎయిరిండియాను ప్రపంచ స్థాయి ఎయిర్‌లైన్స్‌గా తీర్చిదిద్దేందుకు టాటా గ్రూప్ తీవ్ర కసరత్తు చేస్తోంది.



## బహుముఖ ప్రజ్ఞాశాలి రేగులపాటి

### డిసెంబర్ 1...సాహితీవేత్త రేగులపాటి కిషన్ జయంతి



అవిభక్త కరీంనగర్ జిల్లా కు చెందిన సాహితీవేత్త ...ప్రముఖ కవి నవలా రచయిత. బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆయన 4 నవలలు 6 కథా సంకలనాలు 13 కవిత్వ సంకలనాలు వెలువరించారు. ఆయన శ్రీమతి రేగులపాటి విజయలక్ష్మి కూడా ఆయన స్ఫూర్తితో రచనలు చేశారు. ఆయన 1946 డిసెంబర్ 1న ఇప్పటి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చింతలటానా లో జన్మిం చారు. 1970 నుంచి 2004 వరకు ఉపాధ్యా యునిగా పనిచేసి కరీంనగర్ రాంనగర్లో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. తన రచనలపై ఒక పిహెచ్డి కూడా వెలువడింది.

కథక చక్రవర్తి 2008, సంస్కారం కథలు 2012, ఈ తరం పెళ్లి కూతురు 2013, అన్వేషణ 2014, పరిమళించిన మానవత్వం 2014, నవ చైతన్యం 2016 తదితర కథల సంపుటాలు వెలువ రించారు.ప్రగతి పాటలు (1982), కవితా పుష్పాలు (1984), కొత్త పాటలు (1985), మల్లె మొగ్గలు (1986), రవిబింబం (1989), పాడవే కోకిలా! (1996), కలం బలం (1996), మనధర్మం (1997), సజీవ సత్యాలు (1997), కాంతిపుంజం (1999), ప్రగతి రథం (20 01), గెలుపొందిన పావురం (2001), అక్షర సౌజన్యం (2010), విజయ రాగ్ (కవితలు) కవితా సంకలనాలు వెలువరించారు. ఆమె వితంతువు కాదు (1976), పతివ్రత ఎవరు? వాణిశ్రీ (1978), సంఘర్షణ (1981), ప్రేమకు పెళ్ళెప్పుడు? (1982) తదితర నవలలు రాశారు. వ్యాస మంజరి (1989), సాహితీ సౌరభం (2007), భాగవత విషసర్పం (1980), **మా ఢిల్లీయాత్ర (కథాంజలి సీరియల్ (1986-1997) ఆయన కలం నుండి జలువారినవే.**

ఉత్తమ కవితా బహుమతి : తెలుగు సాహితీ సమాఖ్య, కాకినాడ, (1985)బీ సినారె సాహితీ పురస్కారం, సిరిసిల్ల (1995)బీ ఉత్తమ కవితా అవార్డు : భావ తరంగిణి మాసపత్రిక, మచిలీపట్నం (2005)బీ మలయశ్రీ ప్రగతిశీల సాహితీ అవార్డు: నవ్య సాహిత్య పరిషత్ కరీంనగర్ (2009)బీ ప్రపంచ తెలుగు మహాసభలు: ప్రభుత్వ పురస్కారం (2012)బీ

రంగినేని సుజాత మోహన్ రావు ట్రస్ట్, సిరిసిల్ల బాల సాహితీ మూర్తులు ఆత్మీయ సత్కారం 2017బీ ఈగల్ ట్రస్ట్ కరీంనగర్ గారి ఉగాది సన్మానం, బహుమతి (2013)బీ నారదాసు లక్ష్మణరావు - ఉగాది పురస్కారం (2013) ఇతర సన్మానాలు పురస్కారాలు సొంతం చేసుకున్నారు. మొదట బహు భాషా వేత్త డాక్టర్ నలిమెల భాస్కర్ తో కవిత్వ రచన ప్రా రంభించారు. సంఘసంస్కరణ అభ్యుదయ భావాలతో ఆయన రచనలు సాగాయి ఏడేళ్లుగా అనారోగ్యంతో దాదాపు మంచం పైనే ఉన్నారు.2016 నుండి అనారోగ్యంతో దాదాపు మంచం పైనే ఉన్న కిషన్ రావు 2023, జనవరి 5న మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## రూ.1.3 లక్షలకు చేరువలో పసిడి ధరలు

దేశంలో బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి. పసిడి ధరలు మళ్లీ రూ.1.3 లక్షల మార్కుకు చేరువవుతున్నాయి. వెండి ధరల్లో కూడా ఇదే జోష్ కనిపిస్తోంది. మరి నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..

ఇంటర్నెట్ డెస్క్: దేశంలో బంగారం ధరలు భారీగా పెరిగాయి. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే రూ.1.3 లక్షల మార్కును దాటేశాయి. ఈ వారంలో సరికొత్త జీవితకాల గరిష్ఠాన్ని తాకే ఛాన్స్ ఉందన్న అంచనాలు బలపడుతున్నాయి. అక్టోబర్‌లో బంగారం ధర రూ.1,32,294 వద్ద ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయిని తాకిన విషయం తెలిసిందే. ఇక గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు (నవంబర్ 30) ఉదయం 6.30 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర నిన్నటితో




పోలిస్తే రూ.1,350 మేర పెరిగి రూ.1,29, 820కు చేరుకుంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,19,000కు చేరుకుంది. త్వరలో ఇది మరింత పెరిగే అవకాశం మెండుగా ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం, తెలంగాణ
01 డిసెంబర్ 2025
ninadam.in

## బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### రోగులకు మందులు పంపిణీ చేసిన బొంగునూరు కిషోర్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, నవంబర్ 30 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేద ప్రజల సౌలభ్యం కోసం కాంగ్రెస్ పార్టీ యువ నేత బొమ్మినూరి కిషోర్ రెడ్డి స్థాపించిన బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న రోగులకు అవసరమైన మందులను పొంగునూరు కిషోర్ రెడ్డి ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని పరుష శ్రీశైలం యాదవ్, జగన్ ముధిరాజ్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బి కే ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొంగునూరు కిషోర్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు నివసించే ప్రాంతాలలో వారికి కావలసిన ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన వారికి మందులను, కంటి అద్దాలను అందజేస్తామని పేర్కొన్నారు. బి కే ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఉచిత వైద్య శిబిరంలో కావలసిన వైద్య పరీక్షలు నిర్వహించుకొనుటకు స్థానికులు హాజరై అవసరమైన వారు మందులను పొందారు.

## పల్లకి సేవలో శ్రీనివాసుని ఊరేగింపు



**అల్వాల్, నవంబర్ 30 (నినాదం):** బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం దేవాదాయ ధర్మాదాయ శాఖ దేవుని అల్వాల్ లో శ్రీవారి బ్రహ్మోత్సవాల భాగంలో ఆదివారం పల్లకి సేవలో పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంశపార్యంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైచర్, ఈవో మఠం వీరేశం ,ఆచార్య విజయ సారథి , ఆలయ అర్చకులు రఘు పంతులు ,వంశీ పంతులు , రమణ పంతులు ఆలయ పునరుద్ధరణ కమిటీ సభ్యులు వెంకటరామిరెడ్డి, రామచంద్ర ,ఆలయ సిబ్బంది వెంకటరెడ్డి రాజు ,శ్రీకాంత్ భక్తులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు ప్రారంభించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 30 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ వసంత్ విహార్ కాలనీలో రూ.24.5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే కేపీ వివేకానంద తో కార్పొరేటర్ చెరుకుపల్లి తారాచంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం వసంత్ విహార్ కాలనీలో పర్యటించి, కాలనీలో నెలకొన్న ఇతర సమస్యల వివరాలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి, వసంత్ విహార్ కాలనీ అధ్యక్షులు దేవేంద్రబాబు నిమ్మగడ్డ, ఉపాధ్యక్షులు రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వేణు, ఝాన్సీ, చంద్రశేఖర్, వెంకట్, సోనీ, దీపిక తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేస్టేషన్‌కు ఆర్కే నగర్ పేరు పెట్టడం గర్వకారణం

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్, నవంబర్ 30 (నినాదం):** మల్కాజ్గిరి డివిజన్‌లోని రాధాకృష్ణ నగర్ (ఆర్కే నగర్) కాలనీ పేరు నూతనంగా ఏర్పాటు చేసిన రైల్వే స్టేషన్‌కు ఇవ్వడం మల్కాజ్గిరి ప్రజల గర్వకారణమని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.ఆర్కే నగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైల్వే శాఖ, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, కాలనీవాసుల ఆశయాలను నెరవేర్చే విధంగా ఆర్కే నగర్ పేరును రైల్వే స్టేషన్‌కు పొందగలిగామని తెలిపారు. ఇందులో కాలనీ సభ్యుల సహకారం ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి కాలనీవాసులు ఘనంగా సత్కరించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ మల్కాజ్గిరి నియోజకవర్గ అభివృద్ధి పట్ల తాను నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రధానంగా ఆర్‌యూబీలు, ఆర్‌ఓబీలు, ఏఓసీ అదనపు రోడ్లు ప్రజల అందుబాటులోనికి రానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.త్రాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారానికి కొత్త రిజర్వాయర్ నిర్మాణం కొనసాగుతున్నట్లు, ఎమ్మెల్యేతన తల్లి పేరు మీద నిర్వహిస్తున్న అరుంధతి హాస్పిటల్ ద్వారా పూర్తిగా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు, ప్రజలు ఈ సదుపాయాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, ఆర్కే నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సోమశేఖర్, కె.వీ.వి.ఎస్.ఎస్. గుప్తా, రాఘవేంద్ర, రవి కిరణ్, సాయినాథ్, సురేందర్, సుధాకర్, నయీమ్ ఖాన్, శివకుమార్, కృష్ణ, శ్యామ్, సుబ్బారావు, సోమేశ్వరరావు, అప్పారావు, సుబ్రహ్మణ్యం, ముత్యాలు రాజు, మోహన్ రావు, సీతారామన్, వెంకటేశ్వర్లు, రీఛార్జ్ కుమార్, అలాగే బీఆర్ఎస్ నాయకులు హేమంత్ పటేల్, సతీష్, సాయి గౌడ్, సంపత్ యాదవ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక వీరభద్రేశ్వర స్వామి, నంది, మూషిక" శిఖర ప్రతిష్టాపన

### హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**కుత్బుల్లాపూర్, నవంబర్ 30 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ 126 – జగద్గిరిగుట్ట డివిజన్ సోమయ్య నగర్ లోని శ్రీ వినాయక వీరభద్ర స్వామి దేవాలయంలో నిర్వహించిన "శ్రీవినాయక వీరభద్రేశ్వర స్వామి, నంది, మూషిక" శిఖర ప్రతిష్టాపన కార్యక్రమానికి బిఆర్ ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రతిష్టాపన మహోత్సవ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని, దైవస్మరణ ద్వారా చేపట్టే ప్రతీ పని వేగవంతంగా పూర్తవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్,



నాయకులు ముంతాజ్, జగద్గిరిగుట్ట శ్రీ వీరశైవ లింగాయత్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్, దేవాలయ చైర్మన్ శంకర్, ప్రధాన కార్యదర్శి వీరేశం, సభ్యులు జగదీశ్వర్, రాచన్న, నాగేంద్రప్ప, శివ కుమార్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ఆదేశాలతో

## బోర్ పనులను పరిశీలించిన అధికారులు



**కాప్రా, నవంబర్ 30 (నినాదం) :** చర్లపల్లి డివిజన్ సోనియా గాంధీ నగర్‌లో జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఆదేశాల మేరకు బోరు మరమ్మత్తు పనులను పరిశీలించిన అధికారులు. త్వరలోనే రిపేర్ చేస్తామని వాటర్ వర్క్స్ ఇన్స్పెక్టర్ పూర్ణ చందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, కాలనీ వాసులు మైలారం బాల్ నర్సింహ ,హరినాయక్, బంగు శ్రీను, రాజు, భాను నేత, కుమార్, బారత్ తదితరులు పాల్గొన్నారు.

## రామాంజనేయులుకు గరికపాటి అభినందనలు

**కాప్రా, నవంబర్ 30 (నినాదం) :** టైమ్స్ ఆఫ్ ఇండియా అవార్డు గ్రహీత సోలిస్ ఐ హాస్పిటల్ చైర్మన్ నందనంపాటి రామాంజనేయులు (రాము) కి రావటం అభినందనలు తెలిపిన ప్రవచన చక్రవర్తి పద్మశ్రీ గరికపాటి నరసింహారావు. తొమ్మిది సంవత్సరాల క్రితం హైదరాబాద్ ఈసీఐఎల్ లో సోలిస్ ఈవైఈ హాస్పిటల్ ప్రారంభించి మంచి పేరు తెచ్చినారు. ఈ తొమ్మిది సంవత్సరాలలో మరో మూడు సోలిస్ ఈవై ఈ హాస్పిటల్స్ హైదరాబాద్ లో ప్రారంభించి మంచి పేరు పొందినారు. ఈ సంవత్సరం ది టైమ్స్ ఆఫ్ ఇండియా వారి ఈవైఈ హాస్పిటల్స్ కేటగిరి లో భారత దేశం లో నాల్గవ స్థానం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లో రెండవ స్థానం అవార్డులను పొందినారు. ఈ అవార్డ్స్ ని సుప్రీమ్ కోర్ట్ మాజీ ప్రధాన న్యాయ మూర్తి ఎన్ వి రమణ, తెలంగాణ మాజీ ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు చేతులమీదగా అవార్డ్స్ తీసుకొన్నారు.ఈ సందర్భంగా రాము ఈసీఐఎల్ లో సోలిస్ సిబ్బందితో కలిసి అవార్డు సెలబ్రేషన్ జరుపుకున్నారు. ఈ సెలబ్రేషన్ లో ముఖ్యఅతిథిగా గౌరవనీయులు పద్మశ్రీ గరికపాటి నరసింహారావు దంపతులు, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు పాల్గొన్నారు. గరికపాటి వారు మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం. కాళ్లు లేకున్నా జీవనం చేయొచ్చు, చేతులు లేకున్నా బ్రతకొచ్చు కానీ కళ్ళు లేకుంటే ప్రపంచమంతా చీకటి అవుతుంది అలాంటిది రాము గారు సోలిస్ ఐ



హాస్పిటల్ ద్వారా కంటి చికిత్స చేసి కొన్ని వేల మందికి జీవితంలో వెలుగులు నింపుతున్నారు. ఇదే కాకుండా ఎండాకాలంలో చలివేంద్రాలు, నిరుపేదలకు అన్నదానాలు, మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తున్నారు వారికి ప్రత్యేకమైన అభినందనలు అని చెప్పారు. ఇందులో పాల్గొన్న ప్రముఖ ఆడిటర్ శివరామకృష్ణ విజయేందర్ రెడ్డి మహేష్ భాస్కర్ మోహన్ సుబ్బారావు నీరజ విజయలక్ష్మి గుంటూరు ఉమా మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, నవంబర్ 30 (నినాదం) :** కాప్రా డివిజన్ పరిధిలోని వంపుగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణం, బస్ సౌకర్యం, బార్ నీ ఇక్కడి నుండి తొలగించాలని, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కాప్రా డివిజన్ అధ్యక్షుడు భైరి నవీన్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా చైర్మెన్ పత్తి కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లన్న శివ, కిట్టు నూతన కమిటీ అధ్యక్షుడు సత్తయ్య, ప్రధాన కార్యదర్శి మంజుల, కమిటీ సభ్యులు గణేష్, రవీందర్, నేమి చంద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కాలనీలలో మాజీ ఎమ్మెల్యే పర్యటన

**అల్వాల్, నవంబర్ 30(నినాదం):** మల్కాజ్గిరి నియోజకవర్గం మచ్చ బొల్లారం డివిజన్ 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ తో కలసి లక్ష్మి ఎనక్లేవ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో కాలనీ లోని అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ లైన్ పనులకు ప్రారంభోత్సవం చేశారు.కాలనీ వాసులు స్వతహాగా అభివృద్ధి పనులకు నిధులు సమీకరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మైనం పల్లి హన్మంత్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయం లో మల్కాజ్గిరి జిహెచ్ఎంసి పరిధిలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు మూల రాజేష్ కుమార్.కోశాధికారి నరసింహ చారి. సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి కాలిని వాసులు తదితరులు పాల్గొన్నారు



## పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, నవంబర్ 30 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ 4 వ వార్డ్, 23 వ వార్డ్ లో రోడ్లు, డ్రైనేజీ, పాడువటఓ, పార్కులు నిరుపయోగంగా మారాయి. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి స్పందించి మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ తో పలు అభివృద్ధి పనులు చేపట్టుటకు కావలసిన నిధులను కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా నిధులు మంజూరు చేయించారు. మంజూరైన అభివృద్ధి పనులలో భాగంగా మదర్ థెరిస్సా పార్క్ లో పిల్లల ఆట వస్తువులు ఏర్పాటు చేశారు.సాయి కీర్తి లేఔట్ పార్క్ ను ప్రారంభించారు.సాయి కీర్తి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను14 లక్షల రూపాయలుతో పనులు ప్రారంభించారు.సాయి లక్ష్మి కాలనీలో 20 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులు ప్రారంభించారు.ప్రశాంత్ గోల్డెన్ హిల్స్ లో 55 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్ నిర్మాణ పనులను కొలను హనుమంత రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్రశాంత్ గోల్డెన్ హిల్స్ కాలనీలో కాలనీ పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా కులం హనుమంత రెడ్డి మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను నాణ్యతను పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు, గుత్తేదారుకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు కడియాల ఇందిర, ఆలేటి శ్రీనివాస్, 23 వ డివిజన్ అధ్యక్షులు పోచంపల్లి రమేష్ బాబు,సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ నాగరాజు,వీరబాబు, వాసు, శివ యాదవ్, మధు, నారాయణ రెడ్డి,సురేంద్ర యాదవ్ తులసి దాస్ , ప్రశాంత్ రెడ్డి, మురళి కృష్ణ, అది రెడ్డి, కోటేశ్వర్ రావు, సుధాకర్, రవీందర్ రెడ్డి, రమణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నంబి నారాయణ పెరుమాళ్

## అలంకరణలో సాలగ్రామ దర్శనం

**అల్వాల్, నవంబర్ 30 (నినాదం):** అద్భుతమైన శ్రీవైష్ణవక్షేత్రం నంబి నారాయణ పెరుమాళ్ అలంకరణలో ఆనంద్ బాగ్ సాలగ్రామ నారాయణుడి దర్శనం. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు మాట్లాడుతూ పంచ నారాయణ క్షేత్రాలలో, 108 శ్రీ వైష్ణవ దివ్యదేశాలలో ఒకటి కర్ణాటక తొండనూర్ లోని నంబి నారాయణస్వామి కోవెల, 5500 సంవత్సరాల పురాతనమైన కోవెల 1000 సంవత్సరాల క్రింద రామానుజులవారిచే పునరుద్ధరణ చేసిన క్షేత్రం. అట్టి దివ్య దేశంలో కొలువైనటువంటి నంబి నారాయణస్వామి రూపంలో సాలగ్రామ నారాయణుడు భక్తులను అనుగ్రహిస్తున్నారని అన్నారు.



## గరీబోళ్ల ముద్దుబిడ్డ కామ్రేడ్ బాల మల్లేష్

### కార్పొరేషన్ పరిధిలో బాల మల్లేష్ ప్రధమ వర్ధంతి

### సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటపల్లి శంకర్

**జవహర్‌నగర్, నవంబర్ 30 (నినాదం):** పేదల పెన్నిధి గరీబోళ్ల ఆరాధ్య దైవం కీర్తిశేషులు కామ్రేడ్ బాలమల్లేష్ అని సిపిఐ మేడ్చల్ జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ తోటపల్లి శంకర్ అన్నారు. కామ్రేడ్ ఎన్. బాల మల్లేష్ ప్రధమ వర్ధంతిని పురస్కరించుకొని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సిపిఐ ఆఫీసులో కామ్రేడ్ ఎన్. బాల మల్లేష్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాప్రా మండల సిపిఐ కార్యదర్శి దర్శనం యాదగిరి తోటపల్లి శంకర్ లు హాజరై బాల మల్లేష్ చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్ నగర్ లో గిరిప్రసాద్ నగర్ సిపిఐ కాలనీ నిర్మించడంలో బాల మల్లేష్ పాత్ర మరువలేమని కొనియాడారు. కామ్రేడ్ బాల మల్లేష్ యాప్రాల్ లో పుట్టి పెరిగి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో అనేక ప్రాంతాల్లో పేద ప్రజల కోసం పేదలహక్కుల కోసం, పేదలకు ఇళ్ల స్థలాల కోసం ఎనలేని పోరాటాలు నిర్వర్తించి అంచలంచలుగా ఎదిగి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఉన్నత స్థానానికి ఎదిగి న ధీరోదాత్తుడన్నారు. ఆయన మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలు, ఆలోచనలు, గరీబోళ్ల మనసులో ఎప్పటికీ గుర్తుగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దశరథ, శ్యామల లత స్వరూప నాయక్, కొండా సత్యం సాగర్, బి. సురేష్, కురుమయ్య, రవీంద్ర చారి, ఎల్లయ్య, కవిత, నరసింహ, ఆటో యూనియన్ నాయకులు సురేష్, జయ, మల్లిక, రవితేజ, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జిల్లా ప్రజల సంక్షేమమే..
# వజ్రేష్ యాదవ్ ప్రధాన ధ్యేయం





### డిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు

**జవహర్‌నగర్, నవంబర్ 30 (నినాదం):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజల సంక్షేమమే తోటకూర వజ్రేష్ యాదవ్ ధ్యేయమని డి ఎస్ ఎస్ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా(డిసిసి) తోటకూర వజ్రేష్ యాదవ్ ఎన్నికైన సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వజ్రేష్ యాదవ్ నివాసానికి వెళ్లి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధిలో ముందు వరుసలో దూసుకుపోతుందని సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి, అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా మన నాయకుడు కృషి చేస్తున్నారని తెలిపారు. 6 గ్యారంటీ పథకాల అమలులో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మిగతా జిల్లాల కంటే ముందు వరుసలో ఉందని ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం జవహర్ నగర్ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని, కార్పొరేషన్ అభివృద్ధి పదంలో పయనిస్తుందంటే ముఖ్య కారణం మన వజ్రేష్ యాదవ్ యే అని తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపితమై పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి చేరి మరిన్ని విజయాలు సాధిస్తుందని తద్వారా మేడ్చల్ జిల్లా సంక్షేమంలో వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో మరింత అభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్ల పద్మారావు, నాగేష్ రజక, అందే నరేందర్, మద్నగరం అర్జున్ ప్రజాపతి, డిఎస్ఎస్ జవహర్ నగర్ జనరల్ సెక్రటరీలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములకు శాశ్వత పట్టాలు ఇవ్వాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కడిగాళ్ల భాస్కర్

**చేవెళ్ల నవంబర్ 30 (నినాదం):** అసైన్డ్ భూములు కలిగి ఉన్న రైతులకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని సిపిఎం కార్యవర్గ సభ్యులు కాడి గళ్ళ భాస్కర్ అన్నారు. ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని రేగడి దోసాడ, మక్తగూడ గ్రామాల అసైన్డ్ భూమి పేద రైతులతో సిపిఎం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ళ భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల దగ్గర భూములు లాక్కొని బడా పెట్టుబడిదారులకు ఇవ్వాలని దుర్మార్గంగా ఆలోచిస్తుందని దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు అసైన్డ్ భూములకు శాశ్వత పట్టాలిస్తామని హామీ ఇచ్చారని వెంటనే పరిధిలోని 102 సర్వే నంబర్లో రైతులందరికీ శాశ్వత పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్వేనెంబర్ 102 లో గల భూమి పచ్చని పంట పొలాలు ఉన్నాయని, వ్యవసాయానికి యోగ్యమైనటువంటి భూములను ప్రభుత్వం లాక్కోవాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. పేద రైతులందరూ పొలాలలో బోర్లు వేసుకొని సాగు చేసుకుంటున్నారు. పశు



పోషణ ద్వారా సమాజానికి పాల ఉత్పత్తులు అందిస్తున్నారని అన్నారు వెంటనే ప్రభుత్వం దుర్మార్గమైనటువంటి ఆలోచనను విరమించుకోవాలని లేనిపక్షంలో ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, తాజా మాజీ సర్పంచ్ ఎలుకట్టే రాములు, మాజీ ఉప సర్పంచ్ గుండాల శ్రీనివాస్, గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ టీచర్ ఇన్స్ ప్రెషన్ అవార్డు అందుకున్న గుడిమిల్ల బలరాం



**జమ్మికుంట, నవంబర్ 30 (నినాదం) :** అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఆదివారం హైదరాబాద్ లోని బిర్లామందిర్ కాన్ఫరెన్స్ హాల్లో, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ శారదా ఎడ్యుకేషన్ సోసైటీ ఆధ్వర్యం లో నేషనల్ టీచర్ ఇన్స్ ప్రెషన్ అవార్డు ఉత్సవం జరిగింది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేయుచున్న సీనియర్ ఉపాధ్యాయుడు గుడిమిల్ల బలరాం పిల్లలకు సులువుగా అర్థమయ్యే విధంగా తాను తయారుచేసిన తెలుగు దర్శిని తో బోధిస్తూ, ఆట,పాటలతో, కథలతో విద్యార్థులు బడికి రావడానికి ఆసక్తిని పెంచుతూ, పాఠశాలకు వస్తున్న ప్రతి విద్యార్థి పుట్టినరోజున ఆ విద్యార్థి చే బడిలో మొక్కను నటిస్తూ,వినూతన కార్యక్రమాలు చేపడుతూ పాఠశాలకు పంపిస్తున్న పిల్లల తల్లి దండ్రుల కు ప్రభుత్వబడిపై నమ్మకం కలిగిస్తూ పనిచేస్తున్నందుకు నేషనల్ టీచర్ ఇన్ స్ప్రేషన్ అవార్డు కు ఎంపిక చేసినట్లు శారదా ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పట్నం కమల మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ గుడిమిల్ల బలరాం కు నేషనల్ టీచర్ ఇన్ స్ప్రేషన్ అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డు వచ్చినందుకుచాలా సంతోషం వ్యక్తం చేస్తూ నాపై ఇంకా బాధ్యత పెరిగిందని పిల్లల సమర్థ్యాలు పెంచడానికి కృషి చేస్తానని గుడిమిల్ల బలరాం తెలిపారు.

# కొత్తపల్లిలో చిట్యాల ఐలమ్మ విగ్రహం ఏర్పాటు

**జిల్లా రజక సంఘం అధ్యక్షులు రాచకొండ నరేష్,**



**కరీంనగర్, నవంబర్ 30(నినాదం) :** కొత్తపెల్లి పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు రాచకొండ నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్ , జిల్లా నాయకులు రాచకొండ కొమురయ్య కు ఆత్మీయ సన్మానం చేయడమైనది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాచకొండ నరేష్ మాట్లాడుతూ, కొత్తపెల్లి పట్టణంలో రజకుల జీవనం రజక వృత్తితో ముడిపడి ఉంది, కరీంనగర్ పట్టణంలోని అన్ని డివిజన్లో కన్నా కొత్తపెల్లి పట్టణంలోని రజకులు వృత్తిని ఒక ఆర్థిక వనరులు గాని ఇప్పటికీ భావించడం చాలా గౌరవంగా ఉన్నది రాను న్న రోజుల్లో కొత్తపెల్లి పట్టణంలో మాడ్రన్ ధోబి ఘాట్ నిర్మాణానికి కృషి చేస్తానని కొత్తపెల్లి పట్ట ణంలో క్రీస్తు శేషులు చిట్యాల ఐలమ్మ విగ్రహం ఏర్పాటు, చేయుటకు జిల్లా సంఘం తరఫున విగ్రహాన్ని కూడా ఇస్తామని తెలియపరచడమైనది కానున్న రోజులు పట్టణంలోని అన్ని డివిజన్లు సంఘాలను బలోపేతం చేయుటకు పిలుపులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో నేరెళ్ల లక్ష్మ ణ్, గౌరవాధ్యక్షులు జంగాలపల్లి కొమురయ్య, అధ్యక్షులు బొల్లారం లక్ష్మీరాజం, నేరెళ్ల లచ్చయ్య, సుద్దాల అంజయ్య, జంగాలపల్లి శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, సుద్దాల మహేందర్షర్టు, సత్తయ్య, పూసల సర్వేసు,కొత్తకొండ ఎల్లయ్య, సన్నీ, నెలల రాజశేఖర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో ఘనంగా మహా దివ్య పడిపూజ, భిక్ష



**జమ్మికుంట, నవంబర్ 30 (నినాదం) :** హుజురాబాద్మండలంలోని పరకాల క్రాస్ సమీపం వరంగల్ రోడ్డులో గల వాసవి ఇండస్ట్రీస్ (ఎం.ఆర్.ఎం) ప్రాంగణంలో ఆదివారం మహా దివ్య పడిపూజ, స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ రైస్ మిల్లు వ్యాపారులు కాళ్ళ బసవయ్య కుమారుడు కాళ్ళ సంతోష్, అనిమ దంపతులు స్వంత ఖర్చుతో ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్లూరు వెంకట్రావు, కన్నన్ దురై రాజ్ గురు స్వాముల ఆధ్వర్యంలో పేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సాగిన ఈ పూజ వేడుకల్లో పట్టణం, గ్రామీణ ప్రాంతాల నుంచి అయ్యప్ప మాల ధరించిన సుమారు 500 మంది స్వాములు, 200 మంది నానుస్వాములు పాల్గొన్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించగా ఆవరణమంతా అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారు మ్రోగింది. పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, రైస్ మిల్ వ్యాపారులు, ఆడితి వ్యాపారులు, కిరాణా వర్తక సంఘం నాయకులు, వ్యాపారులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని ఆరాధించారు. హుజురాబాద్ శివరామకృష్ణ, రామానంద భజన మండలిల ఆధ్వర్యంలో భజన%–%కీర్తనలు నిర్వహించగా ఆ ప్రాంతమంతా భక్తి వాతావరణం నెలకొంది. సంతోష్ కుమార్ పడి అందించగా ఒక్కసారిగా స్వాములు లేచి స్వామియే శరణమయ్యప్ప అంటూ కొలిచారు. అనంతరం భిక్ష, తీర్థప్రసాదాలు అందజేసి పాదాభివందనం చేసుకున్నారు. ఈ కార్యక్రమం ఈ ఏడాది హుజురాబాద్ పట్టణంలోనే మొట్టమొదటిసారిగా పెద్ద పడిపూజ నిర్వహించినట్లుగా చర్చించుకుంటున్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు జాగృతి నాయకుల పరామర్శ



**కరీంనగర్, నవంబర్ 30(నినాదం) :** తెలంగాణ లోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన కొండగట్టులో రాత్రిపూట జరిగిన భారీ అగ్నిప్రమాదంలో తీవ్రంగా ఆస్తి నష్టం జరిగి షాపులు నిర్వహించుకునే అనేక కుటుంబాలు దిక్కు తోచని స్థితిలో రొడ్డున పడ్డాయాని తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.నిరుపేదలైన దాదాపు 35 కుటుంబాలు వారి షాపులు దగ్ధం కావడంతో వారు పూర్తిగా దిక్కు తోచని స్థితిలో ఉన్నారని అన్నారు. సమాచారం రాగానే స్థానిక అధికారులు సకాలంలో స్పందించి ఉంటే ఇంత పెద్దగా అస్థి నష్టం జరిగేది కాదని అన్నారు. త్వరలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భక్తులు కొండగట్టు దర్శనం చేసుకోవడం ఆనవాయితీ ఇక్కడికి వచ్చే భక్తులు వివిధ వస్తువులు కొనుగోలు చేస్తారనే ఉద్దేశంతో ప్రతి షాపు యజమానులు దాదాపు 4 నుంచి 5 లక్షల వరకు సామాగ్రిని కొనుగోలు చేసుకుని పెట్టుకున్నారని రాత్రి జరిగిన ప్రమాదంలో వారు సర్వం కోల్పోయారని ప్రభుత్వం వెంటనే బాధితుల కుటుంబాలను అదుకోవాలి ప్రతి కుటుంబానికి జరిగిన నష్టాన్ని అంచనావేసి ఈ పేద కుటుంబాలకు అదులోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో జాగృతి మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అక్కం శివరాణి, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, యువజన నాయకులు హుస్నాబాద్ రాజ్ కుమార్, మహిళ విభాగం నాయకురాలు జంగ అపర్ణ, విజయ్, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## ధర్మపురి పుణ్యక్షేత్రంలో

# పందుల స్వైరవిహారం





**ధర్మపురి ప్రతినిధి, నవంబర్ 30 (నినాదం) :** జగిత్యాల జిల్లా లోని ప్రముఖ తీర్థక్షేత్రం ధర్మ పురి. నిత్యం వేలాది మంది భక్తులు గోదావరీ నది లో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుంటారు. పుణ్యక్షే త్రం ధర్మపురి లో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఎక్కడ చూసినా పందులతో అపరిశుభ్ర వాతావరణం నెలకొనడంతో భక్తులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకటి.. రెండు కాదు మందలు మందలుగా వరాహాలు స్వైరవిహారం చేస్తున్న విషయం ప్రస్తు తం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. గోదావరి నది లో భక్తులు స్నానం చేసే సమయంలో పందుల స్వైర విహారం భక్తుల పుణ్య స్నానాలకు ఆటంకం కలిగిస్తున్నాయి. పందులు వీధుల్లో తిరుగుతూ, అపరిశుభ్రతను పెంచుతున్నాయి, దీనివల్ల డెంగ్యూ వంటి వ్యాధు లు వచ్చే అవకాశం ఉంది. పందుల విహారం తో పట్టణం లో పార్కింగ్ స్థలాలలో పరిశుభ్రత లోపించడం వలన వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. నగర పంచాయతీ సిబ్బంది చెత్తను పూర్తిస్థాయిలో తరలించకపోవడంతో పందులు చెల్లా చెదురు చేయడంతో అపరిశుధ్యం నెలకొంటుంది. పందుల పెంపకదారులు వాటిని విడిచిపెట్టడమే దీనికి ప్రధాన కారణం. పందుల పెంపకదారులు నిబంధనలకు విరుద్ధంగా వాటిని రోడ్లపై కి , వీధుల్లోకి వదలడం వల్ల వీధుల్లో, పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి కొన్ని రోజులవరకు రాత్రివేళల్లో సంచరించే పందులు పగలు ఇంటి ఆవరణలోకి రావడంతో మహిళలు, చిన్నపిల్లలు భయపడిపోతున్నారు. నదీ తీరంలో, బ్రాహ్మణ సంఘం కు వెళ్లే దారిలో పిల్లల పంది కొంతమందిపై ఎదురు తిరుగుతుండడంతో ఎటు వంటి ప్రమాదం జరుగుతుందోనని పాదచారులు. భక్తులు వణికిపోతున్నారు. కొన్నిసార్లు అధికారులు చర్యలు చేపట్టినప్పటికీ అవి విఫలమవుతున్నాయి. దీనిపై తక్షణ శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# చిన్న ఆలోచనలే పెద్ద ఆవిష్కరణలకు దారితీస్తాయి

**అధిక సంఖ్యలో సందర్శించిన పుర ప్రముఖులు**

**రెండవ రోజు బాల వైజ్ఞానిక మేళాకు విశేష స్పందన**

**జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరాం మొండయ్య**



**కరీంనగర్, నవంబర్ 30(నినాదం) :** విద్యార్థులు పరిసరాలను నిశితంగా గమనిస్తూ కొత్త ఆలోచనల వైపు మనసును మళ్ళించడం ద్వారా నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోయాలని లిజిల్లా విద్యా శాఖాధికారి శ్రీరాం మొండయ్యలి పేర్కొన్నారు. శనివారం నుండి మూడు రోజులపాటు కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో జరుగుతున్న బాల వైజ్ఞానిక మేళను ఆదివారం ఆయన సందర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆవిష్కరణలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ, చుట్టూ ఉన్న పరిసరాల్లో, సమాజంలో నెలకొన్న సమస్యల్ని గుర్తించడం ద్వారా వాటికి పరిష్కార మార్గాలను కనుక్కోవడానికి ఆలోచన చేయాలని ఆయన సూచించారు. ఆవిష్కరణలు అనుకరణతో కాకుండా సృజనాత్మకతతో కూడిన ఆలోచనలతో కూడుకొని ఉండాలని, విద్యాబోధన ప్రణాళికల్లో శాస్త్రీయ దృక్పథానికి ప్రాధాన్యం ఉంటుందని దానికి అనుగుణంగానే విద్యాభ్యాసం సాగాలన్నారు. తరగతి గదిలో నిర్వహించే బోధనాభ్యసన ప్రక్రియలు బోధన ప్రణాళికలకు అనుగుణంగా ఉంటూ రెండింటిని సమన్వయం చేయడం ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని ఆయన వివరించారు.జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ,కొత్తపల్లిలో జరుగుతున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక మేళాకు విశేషణ స్పందన లభిస్తున్నదని, ఈరోజు జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి 2652 మంది విద్యార్థులు మేళకు వచ్చారన్నారు. సోమవారం చివరి రోజు కాబట్టి మిగతా పాఠశాలల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు సోమవారం రోజున ఈ వైజ్ఞానిక ప్రదర్శనను సందర్శించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఎస్. భగవంతయ్య, సెక్టోరియల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, కృపారాణి, కొత్తపల్లి, గంగాధర, సైదాపూర్, గన్నేరువరం మండలాల విద్యాశాఖాధికారులు ఆనందం, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, కట్ట రవీంద్రాచారి, రామయ్య, గాజుల రవీందర్, స్తంభంకాడి గంగాధర్,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక దొంగలు.. బిఆర్ఎస్ నేతలు

**చెక్ డాం కూల్చివేత పై అసత్య ఆరోపణలు**

**కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తే ఖబర్దార్...**

**పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి**




**జమ్మికుంట,నవంబర్ 30 (నినాదం) :** పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అక్రమ ఇసుక రవాణా చేసి ఇసుక దొంగలుగా బీఆర్ఎస్ నేతలకు ముద్ర ఉందని పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని శంభుని పల్లి గ్రామంలో గల చెక్ డాం నిర్మాణం పై బీఆర్ఎస్ నేత స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తూ తన రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ఇష్టరాజ్యంగా మాట్లాడుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇసుక మాఫియా కు కేరాఫ్ అడ్రస్ గా బీఆర్ఎస్ పార్టీ ఉందని నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పై అసత్యపు ఆరోపణలు చేస్తూ మాట్లాడడం సరికాదన్నారు. మాజీ మంత్రులు హరీష్ రావు గంగుల కమలాకర్ సైతం చెక్ డ్యామ్ కూల్చివేత నాణ్యత ప్రమాణాల లోపం వల్లనే జరిగిందని తెలిసినప్పటికీ రాజకీయ బురద చల్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని వెల్లడించారు. చెక్ డాం కూలిన విషయంపై రెండు మూడు రోజుల్లోనే పూర్తి నివేదిక వస్తుందని బాధ్యులైన వారిపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ జెండా ప్రతి గ్రామంలో ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రంసతీష్ రెడ్డి, ఇంగిలే రామారావు, అర్థిదారుల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు,అధ్యక్షులు మార్కెట్ డైరెక్టర్లు గడ్డం దీక్షిత్ మానుపాటి సూర్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ ఇల్లంతకుంట మండల అధ్యక్షురాలు కోడం రజిత శ్రీనివాస్ జమ్మికుంట మండల మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న నాయకులు పంజాల అజయ్ ఎండి సలీం దొడ్డ నవీన్ చిన్నాల శ్రీకాంత్ యాదవ్ మహమ్మద్ సజ్జు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**12 సంవత్సరాల తర్వాత ఒకే**

**వేదికపై కలిసిన సెయింట్ జోసెఫ్ విద్యార్థులు**



**జమ్మికుంట, నవంబర్ 30 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 2013–14 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకున్నారు. 12 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న చిన్ననాటి మిత్రులందరికీ ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని వారికి విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం ఆటపాటలతో కలిసి ఉల్లాసంగా ఉత్సాహంగా పలు కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. ఉపాధ్యాయులు నేర్పిన విద్య వలెనే నేడు ఉన్నత స్థితిలో ఉన్నామని ఆపదలో ఉన్నవారికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ, 12 సంవత్సరాల తర్వాత మమ్మల్ని గుర్తుపెట్టుకుని ఈ కార్యక్రమానికి ఆహ్వానించి మమ్మల్ని సత్కరించడం సంతోషంగా ఉందని భవిష్యత్తుల వారు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని అప్పుడే మేము వారికి చెప్పిన విద్యకు న్యాయం జరిగిందని సంతోషిస్తామని తెలిపారు.

## పదవ తరగతి

# మిత్రుల ఔదార్యం



**వెల్గటూర్,నవంబర్30 (నినాదం):** పాఠశాల స్థాయిలో కలిసి చదివిన మిత్రుడు అకస్మాత్తుగా మరణించడంతో అతని కుటుంబానికి పాఠశాల మిత్రులంతా కలిసి అండ గా నిలిచారు.మండలంలోని కోటి లింగాల గ్రామానికి చెందిన మానుక సతీష్(35) అనే యువకుడు ఇటీవలే అకాల మరణం చెందాడు.మిత్రుడు లేని లోటు ఆ కుటుంబానికి ఎవ్వరూ పూడ్చలేనిదంటూ .. ఆదివారం పదో తరగతి మిత్రులంతా కలిసి రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించి అకాల మరణానికి గురైన మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచారు.ఆ కుటుంబం చెట్టంత కొడుకును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో మునిగిపోయింది. మిత్రుడి మరణ వార్త విన్న పదో తరగతి స్నేహితులంతా ఏకమయ్యారు. మిత్రుడు కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించుకున్నారు.అంతా కలిసి రూ.25 వేలు పోగు చేసి మిత్రుడి తల్లి గంగవ్వకు అంద చేసి అండగా నిలిచారు.భవిష్యత్ లో మిత్రులకు ఏ అపద వచ్చినా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో రాపాక మహేందర్,అంకం రాకేష్, జనార్ధన్, సంతోష్ చారి,నరేష్, ఆరుణ్, నాగరాజు, తిరుపతి, వెంకటేష్, సతీష్ ,శ్రీనివాస్, స్వామి, శంకర్ చంద్రశేఖర్, మహేష్, మల్లేష్, సుష్మ, కవిత ,గీత, రజిత, లత, వనిత, లావణ్య, పాల్గొన్నారు.

# జవాన్ శ్యామ్ సుందర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మేయర్



**కరీంనగర్, నవంబర్ 30(నినాదం) :** సుదీర్ఘ కాలం పాటు కరీంనగర్ మున్సిపల్ లో శానిటేషన్ జవాన్ గా చేసిన కామారపు శ్యామ్ సుందర్ అకాల మరణం పట్ల మాజీ మేయర్ వై సునీల్ రావు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారు చేసిన సేవలకు గాను, ఉత్తమ శానిటరీ జవాన్ కామరపు శ్యామ్ సుందర్ ప్రశంసా పత్రాన్ని పొందారని వారి సేవలు మరువరానివని వారి అకాల మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంభ సభ్యులకు తగిన మనోధైర్యం కలగాలని ఆ భగవంతుణ్ణి మనసార కోరుకుంటున్నాను. అనంతరం భగత్ నగర్ లోని చైతన్య యూత్ క్లబ్ లో జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 18వ తెలంగాణ స్టేట్ ఓపెన్ జూనియర్స్ చెస్ టోర్నమెంట్, 2025 ను ప్రారంభించిన మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు , ఈ కార్యక్రమం లో జీనియస్ చెస్ అకాడమీ చైర్మన్ కంకటి కనకయ్య, చైతన్య క్లబ్ నిర్వాహకులు ధోలి ఉపేంద్రనాథ్, బొంతల ప్రవీణ్ కుమార్, వర్దినేని వెంకట్రావు, పండుగ నాగరాజు, కోచ్ అనుదీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆరోగ్యపరీక్షల ద్వారా అప్రమత్తంగా ఉండే అవకాశం ఉంటుంది**

**ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించి మందులు పంపిణీ చేసిన**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, నవంబర్ 30(నినాదం) :** ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య పరీక్షల ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండే అవకాశం ఉంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఖాన్ పుర లోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో సితార హాస్పిటల్ సౌజన్యంతో మహమ్మద్ జాఫర్ ఆధ్వర్యంలో ఏర్పాటు, చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్య శిబిరాల ద్వారా ఆరోగ్య సమస్యలు ఉంటే బయటపడే అవకాశం ఉంటుందని మొదటి దశలోనే రోగ నిర్ధారణ జరుగుతే మందుల ద్వారా ఆరోగ్య సమస్యను పరిష్కారం చేసుకునే అవకాశం ఉంటుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ ఉచిత మెగా శిబిరంలో 350 మందికి పైగా హాజరై వివిధ రకాల పరీక్షలు చేయించుకొని డాక్టర్ల సూచన మేరకు మందులు తీసుకొని వెళ్లారు.ఈ వైద్య శిబిరం సితార హాస్పిటల్ ఎండి డాక్టర్ జాదవ్ రాజ్ కుమార్, డాక్టర్ వెంకట్ భరద్వాజ్ పర్యవేక్షణలో జరిగింది.ఈ కార్యక్రమంలో సమద్ నవాబ్,ముఫ్తీ మహమ్మద్ అలీమొద్దిన్,ఎంఎ కరీం ఖాద్రి,మహమ్మద్ రఫీక్, సయ్యద్ మాజిద్ ఫజల్,ఎంఎ ముజీబ్,జీడి రమేష్,షెహన్షా,శబానా మహమ్మద్, మసూమ్ ఖాన్,బషీర్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ నాయకులను కలిసిన వైద్యులు అంజన్ కుమార్



**కరీంనగర్, నవంబర్ 30(నినాదం) :** కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ గారు నేడు వివిధ కుల సంఘాల నాయకులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అంజన్ కుమార్ కలిసిన వారిలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్, ముదిరాజ్ సంఘం,మాల సంఘం,కురుమ సంఘం, మేదర సంఘం, స్వర్ణకారుల సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం, వైశ్య సంఘం, దళిత సంఘం ఇతర కుల సంఘాల అధ్యక్షులను నాయకులను కలువగా వారు శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా తన రాజకీయ ఎదుగుదలకు నుండి అండగా నిలుస్తున్న పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు అంజన్ కుమార్ పేర్కొన్నారు. నగరంలో గోదం గడ్డ అయ్యప్ప స్వామి ఆలయంలో చైర్మన్ యాగండ్ల అనిల్ గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో అంజన్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమాన్ సమీపంలోని గండి శ్యామ్ నివాసంలో ఉన్న గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పోలీసు విధుల్లో జయరాం సేవలు మరువలేం

### వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 30 (నినాదం) :** కానిస్టేబుల్‌గా తమ ఉద్యోగ బాధ్యతలు ప్రారంభించి ఎస్సైగా పోలీసు విధుల్లో 36 ఏళ్ళు అందించిన సేవలు మరువలేమని ఎస్పీ సునీత రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పోలీసుశాఖలో 36 సంవత్సరాల విశిష్ట సేవ అనంతరం పదవీ విరమణ పొందుతున్న పెబ్బేరు ఎస్సై-2 జయరాం ను జిల్లా ఎస్పీ సునీత రెడ్డి పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కానిస్టేబుల్‌గా సేవా ప్రయాణం ప్రారంభించి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో కర్తవ్యంతో, ప్రజా సేవాభావంతో నిర్విరామంగా పనిచేసిన జయరామ్ సేవలను ఎస్పీ హృదయపూర్వకంగా కొనియాడారు. అనేకమంది ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్న ఆయన పోలీసు శాఖకు వదిలి వెళ్తున్న సేవా ముద్ర చిరస్మరణీయమని చెప్పారు. ఎస్సై జయరాం ది




కేవలం 36 ఏళ్ల సేవ కాదని, ప్రజా భద్రత, నిజాయితీ, కర్తవ్య నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. జయరామ్ కుటుంబ సభ్యులకు కూడా పోలీసు కుటుంబం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. 1989 సంవత్సరంలో పోలీసు వ్యవస్థలోకి కానిస్టేబుల్ గా అడుగుపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వర్తించి సర్వీస్ నందు 60 రివార్డులతో తన ప్రతిభను చాటుకున్నారని చెప్పారు. తన సేవలకు మెచ్చిన ప్రభుత్వం 2000 సంవత్సరంలో సేవా పథకంతో గౌరవించిందని, అంచెలంచెలుగా ఎదుగుతూ 2017 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా, 2020 సంవత్సరంలో ఏఎస్ఐ గా, 2025 సంవత్సరంలో ఎస్సైగా పదోన్నతి పొందడం జరిగిందన్నారు. ఉద్యోగం ప్రారంభం నుండి చురుకుగా ఉంటూ అధికారుల మన్ననలు పొందిన ఎస్సై జయరాం సంఘవిద్రోహ శక్తులతో పోరాటంలో కీలక పాత్ర పోషించి జిల్లా ప్రశాంత వాతావరణంలో నెలకొల్పడానికి తనవంతు పాత్ర పోషించడం జరిగిందని కొనియాడారు. రాబోయే రోజుల్లో ఆయన జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో గడపాలని ఎస్పీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వివియం పరీక్షకు ఎంపిక





**మహాదేవపూర్ నవంబర్ 30,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో 8వ తరగతికి చెందిన వెలగందుల తరుణి, 6వ తరగతికి చెందిన వెలగందుల తన్మయి అను ఇద్దరు అక్కా చెల్లెలు వివిఎం (విద్యార్థి విజ్ఞాన్ మంథన్) రాష్ట్రస్థాయి పరీక్షకు ఎంపికైనట్లు జిల్లా కోఆర్డినేటర్ మడక మధు తెలిపారు. వచ్చే నెలలో హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని ఆయన వివరించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు సుధారాణి, సరిత దేవి, ఒలిపాషా, లీలారాణి, రజిత, సమ్మయ్య, వీరేశం, వసుప్రియ, దీపిక, ప్రసూన, సాహెదా బేగం, పూర్ణిమ, అజ్మత్ పాషా, ఆంజనేయులు విద్యార్థులను అభినందించారు.

## సర్పంచ్ ఎన్నికల బరిలో బీఎస్పీ



**చింతపల్లి, నవంబర్ 30(నినాదం):** సర్పంచ్ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి బీఎస్పీ అభ్యర్థులు పోటీ చేయనున్నారని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు గాలి ప్రకాష్ తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో కంటే నియోజకవర్గ వ్యాప్తంగా బహుజన సమాజ్ పార్టీ విస్తరించిందన్నారు. బీఎస్పీ పార్టీ నుంచి గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో నిలిచేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. గ్రామాభివృద్ధి,పారదర్శక పాలన లక్ష్యంగా తమ పార్టీ అభ్యర్థులు ముందుకురావాలని సూచించారు. డబ్బు మద్యం ప్రలోభాలకు దూరంగా ఉండి,సర్పంచ్ విధులపై అవగాహన ఉన్న చదువుకున్న అభ్యర్థులను ఎన్నుకోవాలని ఓటర్లను ఆయన కోరారు.

## మీసేవ ఆపరేటర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా సితారే క్షవీన్



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 30 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా మీ సేవా ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సితారే క్షవీణ్ ( రాజు) ఎన్నికయ్యారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో ఆదివారం నిజామాబాద్ జిల్లా మీ సేవ ఆపరేటర్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మీసేవ అపరేటర్స్ అసోసియేషన్ ఆపరేటర్ ఎన్నికలు నిజామాబాద్ లో నిర్వహించడం జరిగిందని ఎన్నికల అధికారులు ప్రముఖ న్యాయవాది శ్యామ్ కుమార్, రిటైర్డ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ కాలేవార్ రవి తెలిపారు. ఈ నెల 26న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ లను స్వీకరించినట్లు తెలిపారు. నామినేషన్ ల ఉపసంహరణ అనంతరం బరిలో నిలిచిన అభ్యర్థుల కోసం 30న ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 240 కి పైగా మీసేవ నిర్వాహకుల్లో 151 మంది ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎలక్షన్ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఇందులో 151 ఓట్లలో సితారే క్షవీన్ (రాజు )కు 129 ఓట్లు దక్కించుకోగా అతని ప్రత్యర్థి గోపి కి 21 ఓట్లు రాగా, ఒక ఓటు చెల్లలేదని తెలిపారు. జిల్లా మీసేవ ఆపరేటర్ అసోసియేషన్ అధ్యక్షునిగా సితారే క్షవిణ్ ( రాజు) ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల కమిటీ నిర్వాహకులు గూడూరి శేఖర్, మహమ్మద్ అస్లాం, మహమ్మద్ షాహిద్, కుందేన్ ప్రభుదాస్, టి శివప్రసాద్ పేర్కొన్నారు. అనంతరం గెలుపొందిన క్షవిన్ (రాజు)ను గజమాలతో సత్కరించి బాణాసంచాలు పేల్చి మీసేవ కమిటీ నిర్వాహకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నారక్కపేట, రుద్రగూడెం నామినేషన్ కేంద్రాల్లో కలెక్టర్ పర్యటన






### ఎన్నికల ఏర్పాట్లపై సమగ్ర విచారణ

### అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు

**నల్లబెల్లి, నవంబర్ 30 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల పరిధిలో ఎన్నికల పనులు వేగంగా సాగుతున్న నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ సత్య శారద సోమవారం నారక్కపేట రుద్రగూడెం నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. ఉదయం నుంచే ఈ రెండు కేంద్రాల్లో అధికారుల రద్దీ కనిపించగా, కలెక్టర్ పర్యటనతో ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష చేపట్టారు.నామినేషన్ స్వీకరణ గదులు, ధ్రువపత్రాల పరిశీలన డెస్కులు, వేచి ఉండే ప్రాంతాలు, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరా రికార్డింగులు, క్యూలైన్ పరిపాలన తదితర అంశాలను కలెక్టర్ శారద వివరంగా పరిశీలించారు. నామినేషన్ల కోసం వచ్చే అభ్యర్థులు, ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఎన్నికల కార్యాచరణలో ప్రతి చిన్న అంశం కూడా అత్యంత కీలకం. నామినేషన్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సాగాలి. సాంకేతిక సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి, సూచించారు. భద్రతాపరంగా ఏ మూలానా లోపం తలెత్తకూడదని పోలీసు సిబ్బందితో సూచనలు పంచుకున్నారు. ప్రత్యేకించి రాబోయే రోజుల్లో అభ్యర్థులు, కార్యకర్తల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ఫోర్స్‌ను తగిన విధంగా వినియోగించాలని ఆదేశించారు.నామినేషన్ కేంద్రాల వద్ద తాగునీరు, శానిటేషన్, వైద్య అత్యవసర సేవలు, విశ్రాంతి సదుపాయాలు సిద్ధంగా ఉండాలని మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులకు కలెక్టర్ ప్రత్యేకంగా సూచించారు.కలెక్టర్ పర్యటనపై స్థానిక ప్రజలు, పార్టీ ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇలాంటి పర్యవేక్షణతో ఎన్నికల ప్రక్రియ మరింత క్రమబద్ధంగా సాగుతుందిఅభిప్రాయపడ్డారు. ఎన్నికల నామినేషన్లకు ఇంకా కొన్ని రోజులు ఉండడంతో, రాబోయే రోజుల్లో అభ్యర్థులు, కార్యకర్తల రద్దీ పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. కార్యక్రమంలో నల్లబెల్లి తహసిల్దార్ ముప్పు కృష్ణ, నారక్కపేట%-%రుద్రగూడెం ప్రత్యేక అధికారులు, పోలీసు విభాగం సిబ్బంది, ఎన్నికల శాఖ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హంసువర్మ వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 30 (నినాదం):** గాంధీభవన్ లో ఇన్సూరెన్స్ విభాగం మాజీ రాష్ట్ర కన్వీనర్, హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన హంసువర్మ వివాహానికి ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొత్తకోట మండల కేంద్రంలోని ఓ కళ్యాణమండపంలో నిర్వహించిన హంసవర్మ పెళ్లికి హాజరైన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో ఫోటోలు దిగుతూ కాసేపు సందడి చేశారు. ఈ వివాహ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గృహ ప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యేలు



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 30 (నినాదం):** అడ్డాకుల మండలం పెద్ద మునగాల చెడు గ్రామానికి చెందిన పుష్పమ్మ, వెంకట్ రెడ్డిల నూతన గృహప్రవేశ వేడుకలకు ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు సత్యనారాయణ స్వామి వ్రత తీర్థ ప్రసాదాలను స్వీకరించి దంపతులకు నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి మనిషి జీవితంలో సొంత ఇంటి నిర్మాణం ఓ కలగా ఉంటుందని, వారికి నచ్చినట్లుగా ఇంటి నిర్మాణం చేసుకోవడం అభినందించదగ్గ విషయమని అన్నారు. నూతన ఇంటిని నిర్మించుకొని గృహప్రవేశం చేసిన దంపతులకు ఎమ్మెల్యేలు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దమందడి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్యరెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, వెల్టూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అజ్జకొల్లులో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం





### సర్పంచ్ అభ్యర్థి గొల్ల శ్రీనివాసులు

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 30 (నినాదం):** అజ్జకొల్లు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని కాంగ్రెస్ పార్టీ మద్దతుతో నామినేషన్ వేసిన అభ్యర్థి గొల్ల శ్రీనివాసులు అన్నారు.మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో ఆదివారం ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాంగ్రెస్ నాయకులతో కలిసి గొల్ల శ్రీనివాసులు నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి గొల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు.సర్పంచ్ అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించాలని గ్రామ ప్రజలను కోరుకుంటున్నట్లు చెప్పారు. గ్రామంలో గతంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, నాకు మద్దతు ఇచ్చి ఆశీర్వదిస్తే నిరంతరం గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఎన్నో రాజకీయ పార్టీల నాయకులు పార్టీలు మారడం తప్ప వాళ్లు గ్రామ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని, యువత, గ్రామ ప్రజలందరూ ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, గ్రామ అభివృద్ధి కోసం కష్టపడి ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. నామినేషన్ వేసేందుకు సహకరించిన గ్రామస్తులందరికీ ధన్యవాదాలు ధన్యవాదాలు తెలుపుతునట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ వాకిటి సత్యం రాజిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సాయిబాబా, కురువ నరసింహ, తోకల రవి, జూరాల రాములు, సుదర్శన్ గౌడ్, ఉప్పరి జయచందర్, మహేందర్ నాయుడు, గుల్ల ప్రభాకర్, సాకలి కార్తిక్, మంగళ శివశంకర్, ఉప్పరి దేవేందర్, బడికిని దేవేందర్, ఉమా మహేష్, రామకృష్ణ, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు ప్రజావాణి రద్దు

### కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 30 (నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ సర్పంచి, వార్డు మెంబర్ ఎన్నికలు పూర్తయి, కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాన్ని వనపర్తి జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదులు ఇచ్చేందుకు ఎవరూ ప్రజావాణికి రావొద్దని కోరారు.

# నామినేషన్ కేంద్రాల్లో ముగ్గురి కంటే ఎక్కువ అనుమతించొద్దు






### కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 30 (నినాదం) :** రెండో దశ గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లోకి ముగ్గురి కంటే ఎక్కువ అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఆదివారం రెండో దశ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా వనపర్తి, కొత్తకోట మదనాపూర్, ఆత్మకూర్, అమరచింత మండలాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అయింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ వనపర్తి మండలంలోని రాజపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో, మదనపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో, ఆత్మకూర్ మండల పరిధిలోని పిన్నంచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులకు ఆదేశించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఓటర్ జాబితాను ప్రదర్శించాలని సూచించారు. అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఫారం 1 ప్రచురణ చేశారా లేదా అని కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రతిరోజు నామినేషన్లను స్వీకరించిన అనంతరం సాయంత్రం టీ పోల్ యాప్ లో అప్డేట్ చేయాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు ఒక ప్రపోజర్, మరొకరు లేదా ఇద్దరు మాత్రమే రిటర్నింగ్ అధికారి గదిలోకి అనుమతించాలని సూచించారు. ఆయా మండలాల తహసీల్దార్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనను విజయవంతం చేయాలి





### అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

### వనపర్తి జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 30 (నినాదం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం వనపర్తి జిల్లా ఆత్మకూరుకు వస్తున్న సందర్భంగా పర్యటన విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ సునీత రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని జాతర మైదానం ఆవరణంలో హెలిప్యాడ్, పీజేపీ క్యాంప్ దగ్గర 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, కృష్ణ నదిపై బ్రిడ్జి, ఇండోర్ స్టేడియం వివిధ కార్యాలయాలను సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు, పలు కార్యక్రమాలకు వస్తున్న దృష్ట్యా ఆదివారం ఆత్మకూరు పట్టణంలో హెలిప్యాడ్, పార్కింగ్, బారికేడింగ్ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సునిత రెడ్డి జిల్లా పోలీసు అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సిఎం పర్యటన సజావుగా జరిగేలా శాఖ పరంగా పటిష్ఠ భద్రత చర్యలు ఏర్పాటు చేయాలని సూచించారు. విఐపి, ప్రజా ప్రతినిధులకు వేరు వేరుగా పార్కింగ్ కు అనువైన స్థలాన్ని గుర్తించాలని కోరారు. వాహనాల మూవ్మెంట్ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని, అవసరమైన చోట బ్యారికేడ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమం సజావుగా జరిగేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు పోలీసుశాఖకు సహకరించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి అరవింద్, ఏ ఆర్ అదనపు ఎస్పీ వీరా రెడ్డి, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరావు, డిసిఆర్బి డిఎస్పీ బాలాజీ నాయక్, ఆత్మకూరు సీఐ శివకుమార్, వనపర్తి సీఐ కృష్ణయ్య, కొత్తకోట సీఐ రాంబాబు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, ఆత్మకూరు ఎస్సై జయన్న, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న నిత్య అన్నదానం



**కోదాడ/అనంతగిరి(నినాదం):** తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు పేరుపేరునా ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా 55 వ రోజు బుధవారం 165 పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు. దాతలుగా హైదరాబాద్ కు చెందిన గాదె బసివి రెడ్డిదంపతులు వ్యవహరించినారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామి, గాదం శ్రీను,పోలిశెట్టి నరసింహారావు, అభినవ్, సాయి, గోళ్ళ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా కంటు లాజర్



**కోదాడ/అనంతగిరి(నినాదం):** అనంతగిరి మండలం ఖానాపురం గ్రామం బీసీ జనరల్ కావడంతో గ్రామానికి చెందిన కంటూ లాజర్ సర్పంచ్ అభ్యర్థిగా ఇండిపెండెంట్గా ఆదివారం మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. వెంకటాపురం గ్రామంలోని క్లస్టర్లో తన నామినేషన్ దాఖలు పత్రాలను రిటర్నింగ్ అధికారి రామారావు కు అందజేశారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు గింజుపల్లి రఘు, కంటూ గోపి ఉన్నారు.

### ప్రారంభమైన రెండోదశ

## సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ

**కోదాడ/అనంతగిరి (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా సర్పంచ్ వార్డు మెంబర్లకు రెండవ దశ నామినేషన్ ప్రక్రియ ఆదివారం అనంతగిరి మండలంలో ప్రారంభమైంది. మొదటిరోజు అనంతగిరి మండల వ్యాప్తంగా ఆదివారం సర్పంచ్ అభ్యర్థిగా 7 గురు, వార్డు మెంబర్లు 12 నామినేషన్లు వచ్చినట్లుగా మండల అభివృద్ధి అధికారి హరి సింగ్ నాయక్ తెలిపారు. శాంతినగర్ క్లస్టర్ పరిధిలో సర్పంచ్ 03, వార్డు మెంబర్ కు 11, వెంకట్రాంపురం క్లస్టర్ పరిధిలో సర్పంచ్ 01, వార్డు మెంబర్ 01, త్రిపురారం క్లస్టర్ పరిధి సర్పంచ్ 02, పాలారం క్లస్టర్ లో సర్పంచ్ 01, నామినేషన్ లు వచ్చినట్లుగా అధికారులు తెలిపారు. నేడు నామినేషన్లు మరింత జోరు అందుకునే అవకాశం ఉంది. మండల వ్యాప్తంగా అధికార పార్టీ బలపరిచే అభ్యర్థులు, ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ నుండి, స్వతంత్ర అభ్యర్థులు నేడు నామినేషన్ వేసేందుకు సిద్ధమయ్యారు. నామినేషన్ సెంటర్ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులు నిబంధనల మేరకు మాత్రమే నామినేషన్ కేంద్రం వద్దకు రావాలని అధికారులు సూచిస్తున్నారు.

# కాంగ్రెస్ గెలుపుకోసం పనిచేయాలి





### నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన ప్రభుత్వ విప్, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు నెహ్రూ నాయక్

**డోర్నకల్ /మరిపెడ నవంబర్ 30(నినాదం):** గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పనిచేయాలని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ అన్నారు..మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని భార్గవ్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన డోర్నకల్ నియోజకవర్గం సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ స్థానిక సర్పంచ్ ఎన్నికలలో డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీలను కైవాసం చేసుకోవాలన్నారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తూ సర్పంచేగా పోటీ చేసే అవకాశాన్ని అందజేస్తుందన్నారు.పార్టీ టికెట్ ఎవరికీ కేటాయించిన అందరూ కష్టపడి పనిచేసి గెలిపించుకోవాలని కోరారు.పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పనిచేసిన సహించేది లేదన్నారు.స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసిన ఏ ఒక్క కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ వదులుకోదని,పార్టీ లో సముచితస్థానం కల్పిస్తూ పదవులను కట్టబెడుతుందన్నారు. సర్పంచ్ ఎన్నికలో నిలబడే అభ్యర్థులకు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అందరూ సహకరించాలన్నారు.డోర్నకల్ నియోజకవర్గం లోని నాయకులందరూ ఓ ప్లానింగ్ ప్రకారం స్థానిక ఎన్నికలో సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ మురళి నాయక్,జిల్లా నాయకులు యుగంధర్ రెడ్డి,మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుగులోత్ రవి నాయక్, పిఎసిఎస్ చైర్మన్ యాదగిరి రెడ్డి,కాంగ్రెస్ నాయకులు నూకల అభినవ్ రెడ్డి,రవీందర్ రెడ్డి, గంధసిరి అంబరీష,పాంగోత్ రాంలాల్ నాయక్,నల్లు శ్రీకాంత్ రెడ్డి,నర్సింహా రెడ్డి,మురలీధర్ రెడ్డి,రవి నాయక్,భరత్ నాయక్,ఏడు మండలాల మండల అధ్యక్షులు,సర్పంచ్ ఆశవహులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జన్మదినం పార్టీ శ్రేణులు పెద్దఎత్తున
# రక్తదాన శిబిరం అన్నదాన కార్యక్రమాలు

**చెన్నూరు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్**

**చెన్నూర్, నవంబర్ 30(నినాదం) :** చెన్నూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే మంత్రి వెంకటస్వామి జన్మదినం సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన కృషి అపరిమితమని, ఉద్యమ సమయంలో ఆయన ప్రాణాలను, పదవు లను లెక్కచేయకుండా తెలంగాణ కోసం పోరా డారని పేర్కొన్నారు.కొంతమంది ఆంధ్ర పాలకు లు తెలంగాణ రాష్ట్రం రావొద్దని ఎన్నో కుట్రలు పన్నిన సమయంలో, కేసీఆర్ గారిని మరియు కొంతమంది ఉద్యమ నాయకులను స్వయంగా సోనియా గాంధీ గారి వద్దకు తీసుకెళ్లి, "మా యువకులు ప్రాణాలు కోల్పోతున్నారు, మా రాష్ట్రానికి అన్యాయం జరుగుతోంది, మా తెలంగాణ మాకు అవసరం" అని విజ్ఞప్తి చేసినట్లు గుర్తుచేశారు. అలాగే పార్లమెంటులో ఓటింగ్ విధానంలో కాకుండా 'వాయిస్ ఓవర్' ద్వారా బిల్లు పాస్



చేయించాలి అని డాక్టర్ వివేక్ వెంకటస్వామి పట్టుదలగా కోరడంతోనే తెలంగాణ బిల్లు ఆమోదం పొందిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ గారికి వచ్చిన సీఎం



పదవి కూడా డాక్టర్ వివేక్ వెంకటస్వామి గారి మహత్తర కృషితో లభించిన వరమే అని వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్ పేర్కొన్నారు.

## ఘనంగా మంత్రి వివేక్
# వెంకటస్వామి జన్మదిన వేడుకలు



**గోదావరిఖని,నవంబరు29(నినాదం):** కార్మిక ఉపాధి కల్పన భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి జన్మదినాన్ని శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దుబాసి మల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఐఎన్‌టీయూసీ నాయకులు బాబర్ సలీం పాషా, గుమ్మడి కుమారస్వామి, పి. మల్లికార్జున్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాచకొండ కోటేశ్వర్లు, నర్సింగ్ దొర, కలువల సంజీవ్, బాబు, దీపక్, ఎరుకల కిషోర్, కామ విజయ్, జావీద్, శ్యామ్, టీ. మధు, తాని శ్రావణ్, వెంకటేష్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## నూతన ఎస్సైగా చంద్రకుమార్
# బాధ్యతలు స్వీకరణ

**లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేక నిఘా**
**ప్రజలు ఎలాంటి సమస్య వచ్చిన నేరుగా సంప్రదించండి**
**ఎన్నికల ప్రక్రియ సవ్యంగా సాగేందుకు ప్రజలు సహకరించాలి**



**సుల్తానాబాద్, నవంబర్ 30(నినాదం):** సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టర్ గా చంద్రకుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించా రు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేక నిఘా ఉంటుందని,ప్రజలు సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల ధ్యేయమని అన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రక్రియ సవ్యంగా సాగేందుకు పోలీస్ శాఖకు ప్రజలు సహ కరించాలని వారు కోరారు. నూతన ఎస్ఐ కి సి బ్బంది తో పాటు పలువురు శుభాకాంక్షలు తెలి యజేశారు.

# చెన్నూరులో వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు

**పట్టణంలో ఘనంగా వివేక్ జన్మదిన సంబరాలు చేసిన కాంగ్రెస్ నాయకులు**



**చెన్నూర్ నవంబర్ 30 (నినాదం) :** చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనింగ్ కార్మిక శాఖ మంత్రి వర్యులు డా,గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినం సందర్భంగా చెన్నూర్ పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు అనంతరం..జన్మదినం సందర్భంగ కొత్త బస్టాండ్ సమీపంలో భారీ ఎత్తున కాంగ్రెస్



నాయకులు కేక్ కట్ చేస్తూ డీజే పాటలతో సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమం లో చెన్నూర్ టౌన్ ప్రెసిడెంట్ చెన్న సూర్యనారాయణ, కరుణసాగర్ రావు, బషీర్, హిమా%శీ%త్ రెడ్డి, బాప గౌడ్, కృష్ణ , నవాజుద్దీన్, అంక గౌడ్ , పాతర్ల నాగరాజు, శ్రీధర్, అన్వర్, ఖలీల్,జావీద్,అఖిల్, అజీమ్, శ్రీకాంత్, జలీల్ చెన్న వెంకటేష్, నరేష్, సలీం, సుల్తాన్, జలీల్ , నయీం కార్యకర్తలు, తదితరులు శ్రేయోభిలాషులు, అభిమానులు పాల్గొన్నారు...

## బొల్లి స్వామిని వరించిన
# అంబేద్కర్ పూలే జాతీయ అవార్డు



**ధర్మారం నవంబర్ 30 (నినాదం) :** గత 40 సంవత్సరాల నుండి సామాజిక సేవా కార్యక్రమాలను చేసినందుకుగాను ధర్మారం మండల కేంద్రానికి చెందిన బొల్లి స్వామికి ఈనెల 26 న రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా ఏపీ భవన్లో అంబేద్కర్ జాతీయ పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు పివి రత్నం ఆధ్వర్యంలో 29 రాష్ట్రాల నుండి ఎన్నికైనటువంటి సామాజిక కార్యకర్తల, కృషి లో భాగంగా ఈ అవార్డు ఆయనను వరించింది .ఈరోజు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి చేతుల మీదుగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనకు ఇచ్చి శాలువతో సన్మానించారు. ఈ అవార్డు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి మండల నాయకులకు మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు పోలీసులను తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి యూత్ అధ్యక్షులు సోగాల తిరుపతి , పట్టణ శాఖ అధ్యక్షులు కరాటే వేణు, పాలకుర్తి రాజేశం, ఇరువురాల మహేష్ దేవి జనార్ధన్ ఐలేని శ్యామ్ గోపాల్ రెడ్డి కడారి అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి వివేక్ జన్మదిన వేడుకలు

**దుప్పట్లో పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ ఇబ్రహీం షరీఫ్**

**చెన్నూర్, నవంబర్ 30 (నినాదం) :** చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనింగ్ కార్మిక శాఖ మంత్రివర్యులు డా,గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినం సందర్భంగా చెన్నూర్ పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు అనంతరం..జన్మదినం సందర్భంగ చెన్నూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ ఇబ్రహీం షరీఫ్ ఆధ్వర్యంలో చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రి లో పెద్ద ఎత్తున దుప్పట్ల పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో చెన్నూర్ టౌన్ ప్రెసిడెంట్ చెన్న సూర్యనారాయణ, నాయకులు కరుణసాగర్ రావు, బషీర్, హిమావంత్ రెడ్డి, బాప గౌడ్, కృష్ణ , నవాజుద్దీన్, అంక గౌడ్ , పాతర్ల నాగరాజు, శ్రీధర్, అన్వర్, వహీద్, ఖలీల్,జావీద్,అఖిల్, అజీమ్, శ్రీకాంత్, ఇర్ఫాన్, చెన్న వెంకటేష్, నరేష్, సలీం,



సుల్తాన్, జలీల్ , నయీం మరియు మహిళ నాయకురాలు మలక్క, కవిత ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు శ్రేయోభిలాషులు, అభిమానులు పాల్గొన్నారు...

# మండలంలో ఊపందుకున్న నామినేషన్ల పర్వం

**ధర్మారం నవంబర్ 30 ( నినాదం) :** మండల వ్యాప్తంగా తొలిరోజు 29 గ్రామ పంచాయతీల పరిధిలో గల గ్రామాలలో తొలిరోజు నామినేషన్లు సర్పంచ్ లవి 25 ,వార్డు సభ్యుల కు 46, మొత్తం 71 నామినేషన్లు దాఖలైనవి. గ్రామాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి బంజరు పల్లె సర్పంచి కి ఒకటి, బోట్ల వనపర్తి సర్పంచి 1 వార్డు సభ్యులవి రెండు, బుచ్చయ్య పల్లె సర్పంచ్ ఒకటి వార్డులు రెండు చామనపల్లి సర్పంచ్ ఒకటి వార్డు సభ్యుల ఒకటి, ధర్మారం వార్డు సభ్యులు నాలుగు, దొంగతుర్తి సర్పంచ్ ఒకటి , వార్డు కు నాలుగు, గోపాల్ రావు పేట సర్పంచ్ ఒకటి వార్డులకు ఐదు ,కమ్మరిగాన్పేట్ సర్పంచ్ ఒకటి వార్డుకు కొకటి, కటికనపల్లి సర్పంచ్ ఒకటి వార్డులవి మూడు కానం పల్లి సర్పంచ్ ఒకటి వార్డుకు ఆరు, కిలవణపర్తి సర్పంచ్ ఒకటి వార్డులకు ఒకటి, కొత్తపల్లి సర్పంచ్ ఒకటి దాఖలుగా, కొత్తూరు సర్పంచ్ ఒకటి వార్డులకు రెండు, లంబడి తండా (బి) సర్పంచ్ ఒకటి, లంబాడి తండా( కె )సర్పంచ్ ఒకటి ,మల్లాపూర్ సర్పంచ్ మూడు వార్డులకు మూడు ,మేడారం సర్పంచ్ రెండు వార్డులకు నాలుగు, నర్సింహులపల్లి సర్పంచ్ ఒకటి వార్డులకు రెండు, నర్సింగాపూర్ సర్పంచ్ రెండు వార్డులకు ఒకటి , పైడి చింతలపల్లి వార్డుకు ఒకటి, పత్తిపాక సర్పంచ్ ఒకటి వార్డులకు రెండు,, రచ్చపల్లి సర్పంచ్ ఒకటి దాఖలు కాగా , శాయంపేట సర్పంచ్ ఒకటి నామినేషన్ దాఖలయ్యాయి.

# కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా.. రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్**



**కరీంనగర్, నవంబర్ 30(నినాదం) :** కొండగట్టులో నిన్న అర్ధ రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో, నిరుపేద చిరు వ్యాపారులకు భారీగా నష్టం జరిగిందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద వ్యాపారుల దుకాణాలు అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన వాటిని అంచనా వేసి నష్టపరిహారం ఇవ్వాలి.అగ్ని ప్రమాదంలో విద్యార్థులు చదువుకున్న స్టడీ సర్టిఫికేట్ కాలిపోయినాయి. కావున చదువుకున్న విద్యార్థులకు వారి స్టడీ సర్టిఫికెట్లును విద్యాశాఖ అధికారులతో విచారణ జయించి తిరిగి వారికి ఓర్జినల్ సర్టిఫికెట్లు ఇప్పించాలి. తక్షణమే వారికి నివాస గృహాలు ఏర్పాటు చేయాలి వారు కోలుకునే వరకు. చిరు వ్యాపారులకు పనికి ఆహారం కింద వారికి ఆహార పదార్థాలు అందించాలి. ఈ ప్రమాదానికి నిర్లక్ష్యంతో వహించిన అక్కడున్న విద్యుత్ శాఖ డిఈ. ఏఈలపై కఠిన చర్యలు తీసుకోవాలని,రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రమాదాలు పునవృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. వెంటనే నిరుపేద చిరు వ్యాపారులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# గాంధీ పాదయాత్రలో పాల్గొన్న యాదవ రాజును సన్మానించిన కోలగని శ్రీనివాస్



**కరీంనగర్, నవంబర్ 30(నినాదం) :** ఒక అడుగు గాంధీ పేరిట చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్న నిఫా రాష్ట్ర అధ్యక్షులు యాదవ రాజు ను ఆదివారం రోజున మాజీ కార్పొరేటర్ , నిఫా రాష్ట్ర సెక్రెటరీ కోలగాని శ్రీనివాస్ , వారి మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత రాజు మాట్లాడుతూ, చిన్నతనం నుండి గురువుల వద్ద ప్రేరణ పొందిన అనేక విషయాలు , అంశాలు తనను ఎంతో ప్రభావితం చేశా యన్నారు. ముఖ్యంగా స్కాట్ వెడ్స్ ఎన్ఎస్ఎస్, ఎన్వైపి, నిఫా ,నెహ్రూ కేంద్ర లాంటి సంస్థలు ఇచ్చినటువంటి స్ఫూర్తి ఎంతో గొప్పదనీ, అందులో ప్రధానంగా వివేకానంద ల వారి జీవిత చరిత్ర గాంధీ యొక్క జీవిత చరిత్ర తన జీవితం పైన ఎంతో ప్రభావం చూపెట్టాయన్నారు. ఎంతోమంది మహానుభావుల ను ఆదర్శంగా తీసుకొని అనేక సేవా కార్యక్రమాలను నిర్వహి0చినట్లు తెలిపారు. నిఫా కార్యదర్శి కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పాదయాత్ర అక్టోబర్ 2న, 156వ గాంధీ జయంతి సందర్భంగా వారణాసి లో మొదలయ్యి నవంబర్ 26 తారీకు భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో ముగిసిందన్నారు. ఈ పాదయాత్రలో పాల్గొనడానికి తెలంగాణ రాష్ట్రం నుండి ఏడు మంది సభ్యులకు అవకాశం వచ్చిందన్నారు. ముఖ్యంగా నీఫా రాష్ట్ర అధ్యక్షులు యాదవ రాజు గత 35 సంవత్సరాల నుండి అనేక స్వచ్ఛంద , సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక జాతీయ అంతర్జాతీయ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారన్నారు. ప్రకృతి వైపరీత్యాలకు తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుని సేవలు అందిస్తూ ఎంతో మంది యువతకు యాదవ రాజు ప్రేరణగా స్ఫూర్తి గా నిలిచారన్నారు. ఇట్టి కార్యక్రమంలో సత్యనారాయణ, కొలగాని శ్రవణ్, వేల్పుల సాయికిరణ్, రాహుల్ , చందన్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి గారూ.. జర మమ్మల్ని కూడా పట్టించుకోండి..!

**అధికారుల నిర్లక్ష్యం.. జర్నలిస్టులకు శాపం..!!**
**హుస్నాబాద్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో జాప్యం**
**అధికారుల తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు**
**బానోతు హనుమంతు నాయక్, జర్నలిస్టుల ఐక్యవేదిక సంఘం నాయకులు**

**హుస్నాబాద్ నవంబర్ 30 నినాదం :** హుస్నాబాద్‌కు చెందిన స్థానిక పత్రికా ప్రతినిధులకు కేటాయించాల్సిన జర్నలిస్టుల నివేశ స్థలాల కేటాయింపు విషయం ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉండటంపై జర్నలిస్టులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై మీడియా వర్గాలు తమ ఆవేదనను వెళ్లగక్కాయి.ఈ సందర్భంగా జర్నలిస్టుల ఐక్యవేదిక నాయకులు హనుమంతు నాయక్ మాట్లాడుతూ గతంలో జర్నలిస్టుల తరఫున మనో చౌదరి సిద్దిపేట కలెక్టర్ కార్యాలయానికి సమర్పించిన ప్రొసీడింగ్ కాపీ ఉన్నప్పటికీ, అలాగే మంత్రి ఇచ్చిన జీవో కాపీ కూడా అందుబాటులో ఉన్నప్పటికీ, ఇప్పటి వరకు కేటాయింపు విషయంలో ఎటువంటి నిర్ణయం వెలువడకపోవడం పట్ల మీడియా వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.మంత్రి గారికి జర్నలిస్టుల విజ్ఞప్తి తమ ఆవేదనను తెలియజేస్తూ,



హుస్నాబాద్ జర్నలిస్టులు ఒక ఉమ్మడి ప్రకటనను విడుదల చేశారు మంత్రిగారూ%ొ% మమ్మల్ని కూడా ఒకసారి పట్టించుకోండి. మనో చౌదరి ఇచ్చిన మా ప్రొసీడింగ్ కాపీకి 8 నెలలు గడిచాయి. మీరు ఇచ్చిన జీవో కాపీని చూసినా, మాకు న్యాయం ఇంకా జరగలేదు. జర్నలిస్టులకు కూడా ఒక న్యాయం కావాలి. మా నివేశ స్థలాల కేటాయింపు విష యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని మేము వేడుకుం టున్నామని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెచ్చే ప్రాంతీయ పత్రికా ప్రతినిధులకు ఈ విధమైన నిర్లక్ష్యం ఎదురవడం బాధాకరమని జర్నలిస్టులు వెల్లడించారు. ఈ అంశంపై అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి న్యాయం చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కోదాడ/మునగాల(నినాదం):** ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట మునగాల, నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలలో ఏర్పాటు చేసిన రెండో విడత గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు మెంబర్ల ఎన్నిక నిమిత్తం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆదివారం కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పెన్ పహాడ్, చివ్వేంల, మోతే, మునగాల, నడిగూడెం, కోదాడ, చిలుకూరు, అనంతగిరి మండలాల్లో లోని 181 గ్రామ పంచాయతీలు, 1628 వార్డు సభ్యులకి నేటి నుండి డిసెంబర్ రెండవ తేదీ వరకు 49 నామినేషన్ కేంద్రాలలో రెండో విడత ద్వారా నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని అధికారులు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా,నిష్పక్షపాతంగా జరిగే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు సహకరించాలని కోరారు. ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపిడిఓలు బాలకృష్ణ,రమేష్ దీన్ దయాల్, మాల్సూర్ నాయక్, ఆర్ ఓ లు తదితరులు ఉన్నారు.



## బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో
# పెట్టుకోకుంటే నాలుక కోస్తాం

**స్థాయికి మించి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు**
**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ మిడిదొడ్డి రాజు..**

**జమ్మికుంట, నవంబర్ 30 ( నినాదం) :** ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మెప్పుకోసం కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ
చిల్లర పైసల కోసం ఎవడి బూట్లయినా నాకడానికి సిద్ధపడేవాళ్లు, బర్రెకు గడ్డి పెట్టి దున్నపోతుకు పాలు పితికే రకానికి చెందిన వాళ్లు ప్రణవ్ ను విమర్శించే ముందు మీ స్థాయి ఏంటో తెలుసుకుని మాట్లాడాలని హుజురాబాద్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ మిడిదొడ్డి రాజు అన్నారు. సొంత ఊరిలోనే దళిత



బంధు ఇప్పిస్తానని 10000/- రూపాయల నుండి 150000/- రూపాయల వరకు దళిత బంధు లబ్ధిదారుల వద్ద వసూలు చేసి అందులో సగం మందికి పైగా మొండి చేయి చూపెట్టి వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇవ్వడానికి కూడా ముందుకు రాకుండా మొహం చాటేస్తూ దళిత బంధు లబ్ధిదారులను ముప్పు తిప్పలు పెడుతున్న నాయకులు కూడా ప్రణవ్ ను విమర్శించడం సిగ్గు చేటని ఆయన మండిపడ్డారు . బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ కాంగ్రెస్ నాయకుల మోచేతి నీళ్లు తాగే నాయకులు ప్రణవ్ ను అనుచిత మాటలు మాట్లాడడం పై ఆత్మ విమర్శ చేసుకోవాలని, కౌశిక్ రెడ్డి మెప్పు పొందడం కోసం ప్రణవన్న పై వ్యాఖ్యలు చేసే బిఆర్ఎస్ నాయకులు ప్రణవన్న ఇంటి చుట్టూ, ప్రణవన్న ముఖ్య అనుచరుల చుట్టూ ఎందుకు ప్రదక్షిణలు చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. హుజరాబాద్ నియోజకవర్గం లో ప్రణవన్న కు ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు మతి భ్రమించినట్లు మాట్లాడుతున్నారని హుజురాబాద్ నియోజకవర్గం లో ఏ గ్రామంలో అడిగినా పాడి కౌశిక్ రెడ్డి పాడే ఎక్కుతాను అంటే ఓట్లు వేశామే తప్ప పాడి కౌశిక్ రెడ్డి మొహం చూసి కాదని ప్రజలు అంటున్నారనేది బిఆర్ఎస్ నాయకులు గ్రహించుకోవాలని, మరొకసారి ప్రణవన్న పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహిస్తూ ఊరుకోమని రాజు హెచ్చరించారు.

# కరీంనగర్ వెండి కళాకృతుల గురించి ప్రధాని మోదీ ప్రస్తావించడం సంతోషకరం

**కరీంనగర్ ఫిలిగ్రీ వర్క్, వెండి కళాకృతులను ప్రపంచానికి పరిచయం చేసిన ప్రధాని మోదీ**
**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**కరీంనగర్, నవంబర్ 30(నినాదం) :** కరీంనగర్ వెండి సాంప్రదాయ కళాకృతుల (పిలిగ్రి వర్క్) ను ప్రధాని మోదీ ఎంతగానో ప్రోత్సహించారని , ప్రపంచానికి కరీంనగర్ వెండి కళాకృతులను మోడీ పరిచయం చేశారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం రోజున ప్రసారమైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 128 వ మన్ కీ బాత్ కార్యక్రమంలో కరీంనగర్ వెండి సాంప్రదాయ కళాకృతుల గురించి ప్రధాని మోదీ ప్రస్తావించిన సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. జి 20 సమావేశాల సందర్భంగా కరీంనగర్ లో తయారైన సాంప్రదాయ కళాకృతులను ప్రధాని మోదీ వివిధ దేశాలకు చెందిన ప్రధాన మంత్రులకు బహుకరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదే విషయంపై ఆదివారం రోజున ప్రసారమైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 128 వ మన్ కీ బాత్ ప్రోగ్రాం సందర్భంగా పీఎం మోడీ కరీంనగర్ ప్రస్తావన తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. కరీంనగర్ లో తయారైన సాంప్రదాయ కళాకృతులు, సిల్వర్ తో తయారైన బుద్ధుడు ప్రతిమను జపాన్ ప్రధాని కి, పూల ఆకృతితో ఉన్న సిల్వర్ మిర్రర్ ను ఇటలీ ప్రధానికి బహుకరించిన విషయాన్ని ప్రధాని మోదీ మన్ కీ బాత్ సందర్భంగా ప్రస్తావించడం హర్షనీయమన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి హుస్నాబాద్‌ని సస్యశ్యామలం చేస్తాం..!

**హుస్నాబాద్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా..!**

**ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి.**

**వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనకు చెందిన ముఖ్యమంత్రి**

**హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**





**హుస్నాబాద్ నవంబర్ 30 (నినాదం) :** హుస్నాబాద్ ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్ది ఉత్తర తెలంగాణ కోనసీమ చేస్తామని మంత్రి ప్రభాకర్ హామీ ఇచ్చారు డిసెంబర్ మూడో తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో పర్యటిస్తుండడంతో సిద్దిపేట కలెక్టర్ హైమావతి తో కలిసి సీఎం సభకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు సభకు జన సమీకరణ బాగా జరుగుతుండడంతో పాటు వచ్చేవారికి తాగునీటి సౌకర్యాలు పార్కింగ్ ప్రదేశాలు భద్రత తదితర వాటిపై అధికారులకు మంత్రి పొన్నం దిశా నిర్దేశం చేశారు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు హుస్నాబాద్ లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతారని ఆయన తెలిపారు దారి నుండి హుస్నాబాద్ వరకు ఫోర్ లైన్ కు అక్కని పేట నుండి హుస్నాబాద్ రోడ్డుకు కొరకు, రెసిడెన్షియల్ స్కూల్ కి గిరిజన గ్రామాలకు లింక్ రోడ్లకు శంకుస్థాపన చేయనున్నారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి ఆర్డీవో రామ్మూర్తి హుస్నాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇతర ముఖ్య నేతలు అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో భద్రత ఏర్పట్లపై జిల్లా ఎస్పీ ప్రత్యేక సమావేశం

**జిల్లా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఐపీఎస్**



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 30.(నినాదం):** ఆదివారం ఉదయం జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో భద్రతా చర్యలను సమీక్షిస్తూ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఆధ్వర్యంలో, జిల్లాలోని పోలీస్ అధికారులతో ప్రత్యేక సమా వేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా, ఎన్ని కలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా, పారద ర్శకంగా సాగేందుకు చేపట్టవలసిన చర్యలపై ఎస్పీ దిశానిర్దేశం చేశారు. పోలింగ్ స్టేషన్ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు, చెక్‌పోస్టుల కార్యకలాపాల పర్యవేక్షణ, సున్నితమైన ప్రాంతాల గుర్తింపు, రూట్ మొబైల్ వాహనాల మానిటరింగ్ వంటి అంశాలపై వివరంగా చర్చించారు. ప్రజలు భయాందోళనలేమీ లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోడానికి అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయని ఎస్పీ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఏవైనా అనుమానాస్పద కదలికలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలు గమనించిన వెంటనే ప్రజలు పోలీసులకు తెలియజేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, జిల్లాలో ఉన్న అందరూ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో అ 'పూర్వ' సమ్మేళనం

**సిల్వర్ జూబ్లీతో ఒక్కటైన విద్యార్థులు**



**జమ్మికుంట, నవంబర్30 (నినాదం) :** ఇల్లందకుంట మండలం సిరిసేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999 - 2000 సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆది వారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25సంవత్సరాల క్రితం తమకు విద్యా బుద్ధులు చెప్పిన నాటి గురువులను కు విద్యార్థులు స్వాగతం పలికారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధునయ్య, ఉపాధ్యాయులు చంద్రహారి, సమ్మయ్య, సంపత్,భాస్కర్ లు హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ ఒకరి నొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరువేసుకుంటూ తాము చదువుకున్న పాఠశాల కబుర్లు, తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు, కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు చెప్పుకుంటూ, సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు..పూర్వ విద్యార్థులు గురువులను శాలువాలతో, మెమొంటోస్ తో ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ 25సంవత్సరాల క్రితం పాఠశాల లో బోధించిన తమని గుర్తుపెట్టుకుని ఆప్యాయంగా ఆహ్వానించడం గొప్ప విషయమని అన్నారు. తమ వద్ద క్రమశిక్షణ తో కూడిన విద్యను అభ్యసించిన విద్యార్థులు ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు ఇతర బిజినెస్ రంగాలలో స్థిరపడి ఇతరుల కు సహాయం చేసే గొప్ప స్థాయిలో నిలబడి నందుకు ఆనందంగా ఉందని వారిని అభినం దిస్తూ ఆశీర్వదించారు... ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు కోడం రాజు, నెరేళ్ళ చిరంజీవి, పుట్ట రాజు,రేణుకుంట్ల దేవదాసు,మురహరి రాజు,దేవేందర్ రెడ్డి,కమలాకర్, ప్రవీణ్, పావని,విజయ, ఇంద్ర, స్వప్న,తిరుమల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో ప్రజలు ఘర్షణలకు పోవద్దు

**హుస్నాబాద్ ఏసీపీ సదానందం.. గోవర్ధనగిరిలో పోలీసులు గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం**



**హుస్నాబాద్ అక్కన్నపేట నవంబర్ 30 (నినాదం) :** అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో పోలీసులు గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పదదతిలో ప్రశాంత వాతావర ణంలో జరగాలన్నారు . రాజకీయాల కోసం వ్యక్తిగత ద్వేషాలను పెంచుకోవద్దని, గ్రామం లో అందరూ సోదరభావంతో మెలగాలని హితవు పలికారు. ఎన్నికల వేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగిం చేలా ఎవరైనా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని, చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు. గ్రామంలో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు పోలీసు లకు సహకరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో హుస్నాబాద్ సిఐ కె.శ్రీని వాస్, అక్కన్నపేట ఎస్సై ప్రశాంత్, హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి, కోహెడ ఎస్సై అభిలాష్, పోలీస్ సిబ్బంది. గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 30(నినాదం):** కలెక్టరేట్లో సోమవారం నాడు (01.12.2925) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ ఎన్నికలు మాడల్ కోడ్ అమలులో ఉన్నందున అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

**రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థికి అభినందన**

**వనపర్తి ప్రతినిధి, నవంబర్30 (నినాదం) :** విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాళిదాసు, గైడ్ టీచర్ బి.శ్రీనివాసులు కోరారు. వనపర్తి జిల్లా స్థాయి 2025-26 బాల వైజ్ఞానిక ప్రదర్శన వనపర్తి మండలం చిట్యాల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో నిర్వహించారు. జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో ఖిల్లా ఘణపురం జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల విద్యార్థి అజయ్ ఎమర్జింగ్ టెక్నాలజీ సీనియర్ విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినిఆదివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాళిదాసు, గైడ్ టీచర్ బి.శ్రీనివాసులు అభినందించారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొంది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం సంతోషకరమని చెప్పారు. ఇదే పట్టుదలతో రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించాలని విద్యార్థికి సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, వైజ్ఞానిక ప్రదర్శనల్లో పాల్గొని తమ మేధోశక్తిని నిరూపించుకోవాలని కోరారు. అంచలంచలుగా ఎదుగుతూ తమ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థి అజయ్ కు డిఇఓ అబ్దుల్ ఘని బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఆ విద్యార్థిని అభినందించారు



NINADAM CINEMA

# సినీ ప్రియులకు గుడ్ న్యూస్..

**'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా స్ట్రీమింగ్**

**తేదీపై అధికారిక ప్రకటన విడుదల**



సినీ ప్రేక్షకుల్లో ఇప్పటికే మంచి హైప్ క్రియేట్ చేసిన 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా థియేటర్లలో విడుదలైనప్పటి నుంచి వరుసగా చర్చల్లో నిలుస్తోంది. రష్మిక మందన్న తన కెరీర్‌లో ఇప్పటివరకు చేసిన పాత్రలన్నింటి కంటే భిన్నంగా కనిపించడం ఈ మూవీకి పెద్ద ఆకర్షణగా మారింది. కథలో ఆమె భావోద్వేగాలు, ప్రేమ, బాధ, కోపం అన్నీ కలగలిపి ప్రేక్షకులను బాగా కనెక్ట్ అయ్యేలా చేశాయి. ముఖ్యంగా లేడీ ఆడియన్స్ ఈ సినిమాతో బాగా ఎమోషనల్ అయ్యారు. సోషల్ మీడియాలో కూడా ఈ సినిమాకు సంబంధించిన సన్నివేశాలు పెద్ద ఎత్తున వైరల్ అవుతూనే ఉన్నాయి. దర్శకుడు రాహుల్ రవీంద్రన్ ఈ చిత్రాన్ని చాలా రియలిస్టిక్‌గా తీర్చిదిద్దారని ప్రేక్షకులు అభిప్రాయపడ్డారు. నిజ జీవిత సంబంధాల లోతులను, వాటి లోని ఒత్తిళ్లను, ఆత్మీయతను ప్రేక్షకుల ముందు బలంగా రుచి చూపించారు. సినిమా అంతా రష్మిక పాత్ర చుట్టూ తిరిగినా, ఇతర పాత్రలు కూడా కథకు ముఖ్యమైన మలుపులను ఇచ్చాయి. దీక్షిత్ శెట్టి నటన ప్రశంసలు అందుకుంది. అను ఇమ్మాన్యుయేల్ పాత్ర కూడా కథలో కీలకమైన ట్విస్ట్‌ను తీసుకొచ్చింది. ఈ సినిమా విడుదలైన తర్వాత ప్రశంసలే కాదు విమర్శలు కూడా వచ్చాయి. కొందరు కథలో కొన్ని సన్నివేశాలు అతిశయోక్తిగా ఉన్నాయని అన్నారు. మరికొందరు అయితే మహిళల భావోద్వేగాలను అవసరానికి మించి ఉపయోగించారని వ్యాఖ్యానించారు. అయితే మరోవైపు మంచి సంఖ్యలో ప్రేక్షకులు ఈ సినిమాను హృదయానికి హత్తుకునేలా ఉందని అభిప్రాయపడ్డారు. థియేటర్‌లో మంచి సక్సెస్ అందుకున్న ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో విడుదలకు సిద్ధమవడం అభిమానుల్లో మరింత ఆసక్తి పెంచింది. తాజాగా, ఈ విషయాన్ని ప్రముఖ సంస్థ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించింది. ఈ సినిమాకు సంబంధించిన ఓటీటీ హక్కులను ప్రముఖ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకోగా డిసెంబర్ 5 నుంచి తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ బాషల్లో స్ట్రీమింగ్ కాబోతుంది. దీంతో ఇతర రాష్ట్రాల ప్రేక్షకులు కూడా ఈ సినిమాను చూడగల అవకాశాన్ని పొందుతున్నారు. ఓటీటీలో విడుదలయ్యాక ఈ సినిమా మరోసారి పెద్ద చర్చలకు దారి తీసే అవకాశం ఉంది. ఎప్పుడూ వ్యత్యాసమైన పాత్రలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేసే రష్మికకు ఇది మరో మైలురాయిగా నిలిచింది. మరి డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లో ఈ సినిమా ఎంత సక్సెస్ అవుతుందో చూడాలి.



# ఆ రోజులను నా జీవితంలో మర్చిపోలేను..

**షాకింగ్ విషయాలు బయటపెట్టిన రకుల్**

సినిమా షూటింగ్‌ల్లో ప్రమాదాలు జరగడం కొత్త విషయం కాదు. చిన్న యాక్షన్ సీన్ల నుంచి భారీ స్టంట్‌ల వరకూ, నటీనటులు ఎన్నో రకాల రిస్కులు తీసుకోవాల్సి వస్తుంది. అయితే ఇటీవల ఇలాంటి ప్రమాదాలు మరింత ఎక్కువయ్యాయని ఫిల్మ్ ఇండస్ట్రీలో ఆందోళన వ్యక్తం అవుతోంది. నిజంగా ప్రాణాలకు ముప్పు వాటిల్లే సంఘటనలు చోటు చేసుకుంటుండటంతో, భద్రతపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పలువురు చెబుతున్నారు.ఇక ఇటీవల 'కాంతార: చాప్టర్ 1' షూటింగ్ సమయంలో జరిగిన ఘోర ప్రమాదం దీనికి ఉదాహరణగా నిలిచింది. షూటింగ్ ప్రక్రియలో పాల్గొన్న ఒక వ్యక్తి దురదృష్టకరంగా ప్రాణాలు కోల్పోవడంతో ఆ సినిమా యూనిట్ తీవ్రంగా షాక్‌కు గురైంది. వెంటనే షూట్‌ని వాయిదా వేసి, భద్రతా చర్యలపై పునర్విమర్శ చేపట్టడం జరిగింది. ఈ సంఘటన సినీ పరిశ్రమలో సేఫ్టీ స్టాండర్డ్స్‌పై చర్చలను మరింత వేడెక్కించింది. ఇలాంటి సమయంలోనే మరో సంఘటన చోటుచేసుకుంది. రకుల్ ప్రీత్ సింగ్ షూటింగ్‌లో పాల్గొన్నప్పుడు ఆమె తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని తాజా ఇంటర్వ్యూలో వెల్లడించింది. వైద్యులు ఆమెకు ఆరు నెలలు పూర్తిగా విశ్రాంతి అవసరమని చెప్పినా, సినిమా యూనిట్‌ను దృష్టిలో పెట్టుకుని వెంటనే షూటింగ్‌కి హాజరైనట్లు ఆమె చెప్పింది. తన ఆరోగ్యాన్ని పక్కన పెట్టి టీమ్ కోసం రిస్క్ తీసుకున్న విషయాన్ని వెల్లడిస్తూ రకుల్ భావోద్వేగానికి గురైంది. "దేదే ప్యార్ దే-2' షూట్ మధ్యలో నాకు ప్రమాదం జరిగి తీవ్రంగా గాయపడ్డాను. నడుము, కండరాలు దాదాపు దెబ్బతినగా నడవడమే కష్టంగా మారింది నా పరిస్థితి. కొన్ని సందర్భాల్లో కాళ్లకు కరెంట్ షాక్ వచ్చినట్లు కూడా నొప్పి వచ్చింది. అలాంటి పరిస్థితుల్లో కూడా నేను షూటింగ్‌కు హాజరయ్యాను. యాక్షన్ సీన్లు, గ్యాన్స్ అన్నీ చేశాను. అన్ని పెయిన్ కిల్లర్స్ వాడుతూ, చికిత్స తీసుకుంటూనే షూట్ పూర్తి చేశా. ఏ క్షణంలో ఏమవుతుందో అని ఎమ్ఆర్ఐ రిపోర్ట్‌ను సెట్‌కి తీసుకెళ్లేదాన్ని. ఏదైనా అత్యవసరం అయితే డాక్టర్లకు చూపించొచ్చు అని. ఒక్కసారి షాట్ ఒకే అయితే నేలపై పడిపోయేదాన్ని గాయమైన సమయంలో డాక్టర్లు ఆరు నెలల రెస్ట్ తీసుకోమని చెప్పినా రెండు నెలల్లోనే షూట్‌కి వెళ్లాను. ఆ రోజులను నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేను. ప్రస్తుతానికి పూర్తిగా కోలుకున్నాను" అని చెప్పింది. ఇక ఈ విషయం తెలుసుకున్న అభిమానులు కొందరు షాక్ అవుతుండగా.. మరికొందరు గ్రేట్ అని ప్రశంసలు కురిపిస్తున్నారు. కాగా ఇటీవల అజయ్ దేవ్‌గణ్, రకుల్ కాంబోలో వచ్చిన 'దేదే ప్యాదే-2' బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. రకుల్ కష్టానికి ప్రతిఫలితం దక్కినట్లు అయింది.

# క్రికెటర్ శ్రేయస్ అయ్యర్‌తో మృణాల్ డేటింగ్ ఇట్స్ అఫిషియల్



బ్యూటిఫుల్ మృణాల్ ఠాకూర్ వరుస అవకాశాలతో దూసుకుపోతుంది. తెలుగు, తమిళ్, హిందీ ఇండస్ట్రీల్లో స్టార్ హీరోల సరసన నటిస్తూ మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ అందుకుంది. కెరీర్ పరంగా సూపర్ డూపర్ సక్సెస్ రేట్ కలిగి ఉంది. కానీ పర్సనల్ విషయానికి వచ్చే సరికి మాత్రం డేటింగ్ రూమర్స్ వస్తూనే ఉన్నాయి. ఇన్నాళ్లు హీరో ధనుష్‌తో ప్రేమాయణం నడుపుతుందని న్యూస్ స్ప్రెడ్ అయింది. త్వరలోనే అఫిషియల్ అనౌన్స్‌మెంట్ ఇవ్వనున్నారని వార్తలు కూడా వచ్చాయి. కానీ సడెన్‌గా ఈ రూమర్స్‌కి ఫుల్‌స్టాప్ పడేలా మరో ట్విస్ట్ ఎంటర్ అయింది. క్రికెటర్ శ్రేయస్ అయ్యర్‌తో మృణాల్ డేటింగ్ చేస్తున్నట్లు ప్రజెంట్ న్యూస్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశముందని తెలుస్తోంది. దీనిపై స్పందిస్తున్న నెటిజన్లు.. రేపు మరొకరితో డేటింగ్ చేస్తుందనే పుకార్లు రావడంలో అతిశయోక్తి లేదంటున్నారు నెటిజన్లు.

# వాడు చాలా వరస్ట్ ఫెలో..

**బయటకు వస్తే నా చేతిలో ఉంటదంటూ రవితేజ సీరియస్..**



గత కొన్నేళ్లుగా ఫ్లాప్స్ ఎదుర్కొంటున్న మాస్ మహారాజా వరుస సినిమాలు చేస్తున్నారు. అయినప్పటికీ ఫలితం దగ్గడం లేదు. ఇటీవల ఆయన 'మాస్ జాతర' మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ చిత్రం భారీ అంచనాల మధ్య వచ్చి డిజాస్టర్‌గా నిలిచింది. అయినప్పటికీ వెనక్కి తగ్గకుండా.. రవితేజ మరో ప్రాజెక్ట్‌ను లైన్‌లో పెట్టారు. ఈ సినిమా కిషోర్ తిరుమల దర్శకత్వంలో రాబోతుంది. ఇది రవితేజ కెరీర్‌లో 76వ ప్రాజెక్ట్‌గా రాబోతుండగా.. దీనికి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఇందులో ఆషిక రంగనాథ్ డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని 2026సంక్రాంతి కానుకగా.. విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే..తాజాగా, రవితేజ సీరియస్ అవుతూ మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. అసలు అందులో ఏముందంటే.. 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' మూవీ మేకర్స్ ప్రమోషన్స్ స్టార్ట్ చేసి ఈ సినిమా నుంచి వరుస అప్డేట్స్ షేర్ చేస్తున్నారు. ఈ చిత్రం నుంచి 'బెల్లా బెల్లా' అనే ఫస్ట్ సాంగ్ ని డిసెంబర్ 1న రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అంతేకాకుండా ప్రోమోను కూడా విడుదల చేశారు. 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' మూవీలో రామ సత్యనారాయణ అనే పాత్రలో రవితేజ కనిపించనున్న సంగతి తెలిసిందే. అతనిలో ఉన్న మరో కోణాన్ని ఎల్విస్ పాత్ర ద్వారా పరిచయం చేసే విధంగా ఉన్న ఓ వీడియో షేర్ చేసి ఆసక్తి పెంచారు.

# నేను హీరోయిన్ కావడానికి కారణం ఆయనే..

**కృతి శెట్టి ఆసక్తికర కామెంట్స్**

హీరోయిన్ అవ్వాలంటే చాలా కష్టపడాల్సి ఉంటుంది. అందరికీ ఒకేలాంటి అవకాశం రాదు. కొంతమంది ఎన్నో ఆడిషన్లు ఇచ్చినప్పటికీ సెలెక్ట్ అయ్యే అదృష్టం ఉండదు. కానీ కొందరికి మాత్రమే అనుకోని విధంగా అదృష్టం కలిసివస్తుంది. ఊహించని విధంగా హీరోయిన్‌గా చాన్స్ దక్కించుకుని ఇండస్ట్రీలో రాణిస్తుంటారు. ఇక టాలీవుడ్ యంగ్ బ్యూటీ కృతి శెటికి కూడా అలాగే హీరోయిన్‌గా చాన్స్ వచ్చిందట. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కృతి ఈ విషయాన్ని తెలిపింది. "నేను మొదట ఒక యాడ్ కోసం అడిషన్ ఇవ్వడానికి వెళ్లాను. అడిషన్ పూర్తయ్యాక నన్ను తీసుకెళ్లడానికి మా నాన్న వస్తా అన్నాడు. కానీ, ఆయన రావడం కాస్త ఆలస్యం అయ్యింది. దాంతో నేను పక్కనే ఉన్న స్టూడియోకి వెళ్లాను. అక్కడ ఓ సినిమా కోసం ఆడిషన్స్ జరుగుతున్నాయి. ఈ విషయం నాకు తెలియదు ఏం జరుగుతుందో చూడటానికి వెళ్లాను. కానీ అక్కడ ఉన్న వాళ్ళు నన్ను చూసి నా దగ్గరకు వచ్చి మీకు సినిమాల్లో నటించే ఇంట్రెస్ట్ ఉందా అని అడిగారు. వారికి ఎం చెప్పాలో తెలియక మా అమ్మ నంబర్ ఇచ్చి వచ్చాను. కొన్ని రోజుల తరువాత వాళ్ళు అమ్మకి కాల్ చేయడం.. సినిమాలో ఓకే అవడం చకా చకా జరిగిపోయాయి. అలా బుచ్చిబాబు గారు చేసిన ఉప్పెన సినిమాలో హీరోయిన్‌గా సెలెక్ట్ అయ్యాను. అది అనుకోకుండా చేసిన మూవీ. కానీ చాలా స్పెషల్" అని చెప్పుకొచ్చింది. కాగా.. వైష్ణవ్ తేజ్, కృతి శెట్టి జంటగా నటించిన ఈ సినిమా బాక్సాఫీసు వద్ద బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. అంతేకాకుండా ప్రేక్షకులను కూడా ఆకట్టుకుని అందరి దృష్టిని ఆకర్షించింది. ఇక మొదటి ప్రాజెక్ట్‌తో హిట్ అందుకున్న కృతికి ఆ తర్వాత పెద్దగా కలిసి రాలేదు. ఆమె చేసిన సినిమాలన్ని ఫ్లాప్‌గా నిలిచాయి. దీంతో తమిళ ఇండస్ట్రీకి చెక్కేసిన ఈ భామ అక్కడ వరుస ప్రాజెక్ట్స్‌లో అవకాశం దక్కించుకుంటుంది. ప్రస్తుతం వా వాతియార్, లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ వంటి చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రానుంది.



ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787